www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

శుక్రవారం | 14-3-2025 | పేజీలు: 18+6 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 328 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం, తిథి: పౌర్ణమి మ. 12.25 తదుపరి పాడ్యమి, నక్షత్రం: ఉత్తర పూర్తి, వర్జ్యం: మ.2.17-4.03, అమృతఘడియలు: రా.12.55-2.41, దుర్ముహూర్తం: ఉ.8.50-9.37, మ.12.48-1.35, రాహుకాలం: ఉ. 10.30-12.00 సూర్యోదయం: 6.27, సూర్యాస్తమయం: 6.21 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

బిజినెస్

విజయవాడ ● శుక్రవారం 14 మార్చి 2025



హల్దీరామ్స్‌లో టెమాసెక్‌కు 10% వాటా

- రూ.8,500 కోట్లకు కొనుగోలు
- దేశీయ ప్యాక్డ్ ఫుడ్ రంగంలో ఇప్పటివరకిదే అతిపెద్ద డీల్

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద ప్యాక్ స్నాక్ అండ్ స్వీట్స్ కంపెనీ, రెస్టారెంట్ల ఆపరేటర్ హల్దీరామ్ స్నాక్స్ ఫుడ్‌లో 10 శాతం వాటాను సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడి సంస్థ టెమాసెక్ కొనుగోలు చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించి ఇరువర్గాల మధ్య విధిగా కట్టుబడి ఉండే ఒప్పందం ఈ నెల 11న (మంగళవారం) కుదిరినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో భాగంగా హల్దీరామ్ స్నాక్ ఫుడ్ మార్కెట్ విలువను 1,000 కోట్ల డాలర్లు (దాదాపు రూ.85,000 కోట్లు)గా లెక్కగట్టినట్లు సమాచారం. అంటే, సంస్థలో 10 శాతం వాటా కోసం టెమాసెక్ 100 కోట్ల డాలర్లు (రూ.8,500 కోట్లు) చెల్లించనుంది. దేశీయ ప్యాక్డ్ ఫుడ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకిదే అతిపెద్ద వాటా కొనుగోలు ఒప్పందం. అంతేకాదు, హల్దీరామ్ ప్రమోటర్లైన అగర్వాల్ కుటుంబం ప్రస్తుతం సంస్థలో 100 శాతం వాటా కలిగి ఉంది. అగర్వాల్ కుటుంబం వాటా విక్రయించడం ఇదే తొలిసారి. వ్యాపార విస్తరణకు నిధులు సమీకరించేందుకు సంస్థలో వాటా విక్రయించాలని అగర్వాల్ ఫ్యామిలీ గత కొన్ని నెలలుగా బ్లాక్‌స్టోన్, ఆల్ఫావేవ్, బెయిన్ క్యాపిటల్ సహా పలు ఇన్వెస్టర్లతో సంప్రదింపులు సాగించింది. గతంలో మెజారిటీ వాటా విక్రయం కోసం ప్రయత్నించినప్పటికీ మైనారిటీ వాటా ఉపసంహరణతో సరిపెట్టుకుంది.

మరో 5 శాతం వాటా విక్రయం!?

అగర్వాల్ కుటుంబం కంపెనీలో మరో 5 శాతం వాటాను విక్రయించే యోచనలో ఉన్నదని, ఇందుకోసం ఇతర ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం బ్లాక్‌స్టోన్‌తో పాటు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. అంతేకాదు, నిధుల సమీకరణ కోసం హల్దీరామ్ వచ్చే ఏడాది ఐపీఓకు సైతం వచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

1937లో ప్రారంభం: హల్దీరామ్స్ 1937లో రాజస్థాన్‌లోని బికనేర్‌లో కేవలం మిఠాయిలు, చిరుతిళ్ల విక్రయ కొట్టుగా ప్రారంభమైంది. గంగ బిషన్ అగర్వాల్ దీన్ని ప్రారంభించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి సంస్థగా అవతరించింది. హల్దీరామ్స్ ఉత్పత్తులను ప్రస్తుతం భారత్‌లోనే కాదు, 80కి పైగా దేశాల్లో విక్రయిస్తున్నారు. 2023-24లో కంపెనీ రూ.12,500 కోట్లకు పైగా ఆదాయం నమోదు చేసింది.

2028 నాటికి భారత్ @3

ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే చాన్స్ ● మోర్గాన్ స్టాన్లీ

న్యూఢిల్లీ: భారత్ 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, అప్పటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 5.7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.495 లక్షల కోట్లు) చేరుతుందని అంతర్జాతీయ ఆర్థిక సర్వీసుల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. 2023లో 3.5 లక్షల కోట్ల డాలర్లున్న భారత ఆర్థిక వ్యవస్థ 2026 నాటికి 4.7 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని, ఫలితంగా అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని పేర్కొంది.

అత్యంత ఆకర్షణీయ వినియోగ మార్కెట్‌గా మారడం, ప్రపంచ ఉత్పాదకతలో తన వాటా పెంచుకోవడం, విధానపరమైన మద్దతుతో సాధించిన స్థూల ఆర్థిక స్థిరత్వం, మెరుగైన మౌలిక వసతులు ఇందుకు కారణమని తాజా నివేదికలో తేల్చి చెప్పింది. 1990లో 12వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 2000 నాటికి 13వ స్థానానికి దిగజారింది. ఆ తర్వాత తిరిగి పుంజుకుని 2020 నాటికి 9వ స్థానానికి, 2023 నాటికి ఐదో స్థానానికి చేరింది. ప్రపంచ జీడీపీలో భారత్ వాటా ప్రస్తుతం 3.5 శాతం ఉండగా 2029 నాటికి 4.5 శాతానికి చేరుతుందని తెలిపింది.



మరో పావు శాతం రెపో కోత ఖాయం

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) క్రమంగా ద్రవ్య విధానంపై పట్టు సడలిస్తోందని పేర్కొంటూ ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినందు వల్ల ఏప్రిల్ సమీక్షలో రెపో రేటును మరో 0.25% తగ్గించవచ్చని పేర్కొంది. ఫిబ్రవరి సమీక్షలో ఆర్‌బీఐ రెపోరేటును ఒక పావు శాతం తగ్గించిన సంగతి తెలిసిందే.

వృద్ధి గమనంలో మూడు ధోరణులు

భారత వృద్ధి గమనాన్ని మూడు ధోరణులుగా మోర్గాన్ స్టాన్లీ వర్గీకరించింది. ఒకటి బేర్, రెండోది బేస్, మూడోది బుల్ దశ. బేర్ దశలో అయితే ప్రస్తుతం 3.65 లక్షల కోట్ల డాలర్లున్న ఆర్థిక వ్యవస్థ 2035 నాటికి 6.6 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుంది. అదే బేస్ దశలో అయితే 8.8 లక్షల కోట్ల డాలర్లకు, బుల్ దశలో అయితే 10.3 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చని జోస్యం చెప్పింది. 2025లో 2,514 డాలర్లున్న తలసరి జీడీపీ సైతం బేర్ దశలో 4,247 డాలర్లకు, బేస్ దశలో 5,683 డాలర్లకు, బుల్ దశలో 6,706 డాలర్లకు చేరవచ్చని అంచనా వేసింది.

ఈ ఏడాది వృద్ధి 6.3%

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.3%, వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5% వృద్ధి సాధించవచ్చని అంచనా వేసింది. గత కొద్ది వారాల్లో ప్రధాన ఆర్థిక సూచీల కదలికలు మిశ్రమంగా ఉన్నప్పటికీ రెండు నెలల క్రితం పరిస్థితి కన్నా చాలా మెరుగ్గా ఉన్నట్లు పేర్కొంది. రాబోయే కాలంలో రికవరీ విస్తృత స్థాయిలో ఉంటుందని, బడ్జెట్లో ప్రకటించిన ఐటీ కోతలు పట్టణ డిమాండ్‌ను పెంచుతాయని పేర్కొంది. ప్రస్తుతం ప్రభుత్వ, గృహ రంగాల్లోని పెట్టుబడులు వృద్ధికి ఊతం ఇస్తున్నాయంటూ కార్పొరేట్ పెట్టుబడులు కూడా క్రమంగా పుంజుకుంటున్నట్టు తెలిపింది.

ట్రంప్ సుంకాలతో ఫార్మాలో అనిశ్చితి

అరబిందో ఫార్మా సీఎఫ్ఓ సంతానం సుబ్రమణియన్

హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలతో భారత ఫార్మా కంపెనీలూ బెదిరిపోతున్నాయి. ఈ హెచ్చరికలతో ఫార్మా రంగంలో ప్రస్తుతం ఔనన్నా కాదన్నా అనిశ్చితి నెలకొందని అరబిందో ఫార్మా సీఎఫ్ఓ సంతానం సుబ్రమణియన్ 'ఈటీ నౌ' బిజినెస్ న్యూస్ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే అమెరికాతో పాటు ఇతర దేశాల మార్కెట్లపైనా దృష్టి పెడుతున్నందున ఈ ప్రభావం తమ కంపెనీపై పెద్దగా ఉండకపోవచ్చన్నారు. తమ ఎగుమతుల్లోని టాప్ 10 ఔషధాల్లో అమెరికా వాటా 20 శాతానికి మించిలేదన్నారు. కాబట్టి ట్రంప్ సర్కార్ సుంకాలు పెంచినా ఆ ప్రభావం తమపై పెద్దగా ఉండక పోవచ్చన్నారు.

వృద్ధి ఒక్కటే లక్ష్యం కాదు: వృద్ధి ఒక్కటే తమ కంపెనీ లక్ష్యం కాదని సంతానం స్పష్టం చేశారు. వృద్ధితో పాటు సుస్థిర లాభాలు, టర్నోవర్‌పైనా ప్రత్యేక దృష్టి పెడుతున్నట్టు తెలిపారు. వ్యాపార విస్తరణ కోసం ఇంజెక్టబుల్స్, పెప్టైడ్స్, బయోసిమిలర్స్‌పైనా దృష్టి పెట్టినట్టు చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) రెండో త్రైమాసికంలోగా బయోసిమిలర్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభమవుతుందని సంతానం చెప్పారు.

జెనరేటివ్ ఏఐతో బ్యాంకింగ్‌కు మేలే

న్యూఢిల్లీ: జెనరేటివ్ ఏఐ (జెన్ ఏఐ) భారత బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాలను కూడా షేక్ చేస్తోంది. దీని వినియోగంతో 2030 నాటికి ఫైనాన్షియల్ రంగం ఉత్పాదకత 34 నుంచి 38 శాతం, బ్యాంకింగ్ రంగం ఉత్పాదక 46 శాతం మేర పెరగనుంది. ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ ఈవై గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో ఈ విషయం తెలిపింది. ఖర్చులు తగ్గించుకుని, ఉత్పాదకత పెంచుకునేందుకు అనేక ఆర్థిక సేవల కంపెనీలు ప్రస్తుతం పెద్దఎత్తున జెన్ ఏఐ బాట పడుతున్నాయి. దీంతో ఆ కంపెనీల కస్టమర్ ఎంగేజ్‌మెంట్, నిర్వహణా సామర్థ్యం, నష్ట భయం (రిస్క్) మదింపు సామర్థ్యాలు గణనీయంగా పెరిగాయి. ఆర్థిక సేవలు, రిటైల్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, టెక్నాలజీ, ఆటోమోటివ్, పరిశ్రమలు, ఇంధన రంగాలకు చెందిన 125 మంది కీలక అధికారులను సంప్రదించి ఈవై ఈ నివేదిక రూపొందించింది.

రికార్డు గరిష్ఠానికి బంగారం

రూ.89,450కి పెరిగిన 10 గ్రాముల ధర

న్యూఢిల్లీ: దేశీయంగా పసిడి ధర గత రికార్డు గరిష్ఠ స్థాయికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.600 పెరుగుదలతో రూ.89,450కి చేరుకుంది. గత నెల 20న మేలిమి బంగారం ఇదే ధర పలికింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం విషయానికొస్తే, రూ.600 పెరిగి రూ.89,050కి ఎగబాకింది. ఇక కిలో వెండి మరో రూ.1,000 మేర ప్రియమై దాదాపు ఐదు నెలల నాటి గరిష్ఠ స్థాయి రూ.1,01,200కు చేరింది.

జానకి పులపర్తికి ఫోర్బ్స్ అండర్ 40 లీడర్స్ పురస్కారం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఏఐ ఆధారిత డ్రోన్ ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా ఉన్న అకిన్ అనలిటిక్స్ వ్యవస్థాపకురాలు, సీఈఓ జానకి పులపర్తి 2025 సంవత్సరానికి ఫోర్బ్స్ 40 అండర్ 40 లీడర్స్ పురస్కారానికి ఎంపికయ్యారు. టెక్నాలజీ పట్ల ఆసక్తి గల బాలిక స్థాయి నుంచి డీప్ టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఆమె ఎదిగిన తీరుకు ఈ పురస్కారం ఒక గుర్తింపుగా భావించవచ్చు. 2022లో అకిన్ టెక్నాలజీస్‌ను ప్రారంభించిన ఆమె.. సైనికులను క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేసే 125 గ్రాముల బరువుండే నానో రెకాన్ డ్రోన్‌ను అందించారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నమో డ్రోన్ దీదీ కార్యక్రమానికి ఉత్తేజితురాలై గ్రామీణ రైతులకు సహాయపడేందుకు ఏఐ ఆధారిత డ్రోన్ స్ప్రేయింగ్ వ్యవస్థను అందించారు.

సెన్సెక్స్ ఐదో రోజూ డౌన్

200 పాయింట్లు నష్టపోయిన సూచీ

ముంబై: స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగాయి. రియల్టీ, ఐటీ, ఆటో రంగ షేర్లలో అమ్మకాలు ఇందుకు కారణమయ్యాయి. గురువారం ట్రేడింగ్ ముగిసేసరికి, సెన్సెక్స్ మరో 200.85 పాయింట్లు కోల్పోయి 73,828.91 వద్దకు జారుకుంది. సూచీ నష్టపోవడం వరుసగా ఇది ఐదో రోజు. నిఫ్టీ విషయానికొస్తే, 73.30 పాయింట్లు క్షీణించి 22,397.20 వద్ద క్లోజైంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 8 రాణించగా.. 22 నష్టపోయాయి. జొమాటో షేరు 1.97 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్ 1.95 శాతం వరకు తగ్గాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అర శాతానికి పైగా పెరిగాయి.

ఎల్‌జీ రూ.15,000 కోట్ల ఐపీఓకు సెబీ ఆమోదం: దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీకి భారత అనుబంధ విభాగమైన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనకు సెబీ ఆమోదం తెలిపింది. ఐపీఓ ద్వారా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాలో 15 శాతం వాటాకు సమానమైన 10.18 కోట్ల షేర్లను మాతృసంస్థ విక్రయించనుంది. తద్వారా రూ.15,000 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది.

యూపీఎస్ఐ పరిధి పెంపు ● సెబీ

క్యాపిటల్ మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీ.. షేర్ల ధరలను ప్రభావితం చేయగలిగే అప్రకటిత సమాచారం (యూపీఎస్ఐ) పరిధిని మరింత విస్తరించింది. ఇందుకు సంబంధించి ఈ నెల 11న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. ఏదైనా ప్రతిపాదిత నిధుల సమీకరణ కార్యకలాపాలు, ఈఎస్‌జీ రేటింగ్ మినహా ఇతర క్రెడిట్ రేటింగ్ సవరణ, యాజమాన్యం లేదా కంపెనీ నియంత్రణను ప్రభావితం చేసే ఒప్పందాలు, కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియలో పరిష్కార ప్రణాళికకు ఆమోదం, వన్‌టైం బ్యాంక్ సెటిల్‌మెంట్, రుణాల పునర్‌వ్యవస్థీకరణ, బ్యాంక్‌లు లేదా ఆర్థిక సంస్థల నుంచి రుణాల సేకరణ సమాచారం కూడా యూపీఎస్ఐ పరిధిలోకి వస్తాయి. కాబట్టి, కంపెనీలు ఈ సమాచారాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెంటనే వెల్లడించాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు జూన్ 10 నుంచి అమలులోకి వస్తాయని సెబీ స్పష్టం చేసింది.

నేడు మార్కెట్లకు సెలవు

హోలీ పండగ సందర్భంగా శుక్రవారం స్టాక్ ఎక్స్ఛేంజీలు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు సెలవు. సోమవారం మార్కెట్లు యథావిధిగా పనిచేస్తాయి.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

14వ తేదీ			
హైదరాబాద్	385	విజయవాడ	420
వరంగల్	387	గోదావరి	390
చిత్తూరు	443	విశాఖపట్నం	400
		డజను గుడ్లు రూ.	60

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్


హైదరాబాద్	78	విజయవాడ	85
వరంగల్	78	గుంటూరు	85
కరీంనగర్	78	ఒంగోలు	85
మహబూబ్‌నగర్	78	చిత్తూరు	84
కర్నూలు	78	నెల్లూరు	89
విశాఖపట్నం	79	అనంతపురం	89
గోదావరి	85		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	88,580 ▲	81,200 ▲	1,10,000 ▲
విజయవాడ	89,500 ▲	84,500 ▲	1,01,000 ▲
విశాఖపట్నం	87,080 ▲	79,820 ▲	99,150 ▼
రాజమండ్రి	88,580 ▲	81,200 ▲	1,00,700 ▲
ప్రొద్దుటూరు	88,250 ▲	81,720 ▲	99,200 ▲
ముంబై	86,843 ▲	79,548 ▲	98,322 ▲

స్పోర్ట్స్

లక్ష్య సేన్ సంచలనం



క్వార్టర్స్‌కు గాయత్రి జోడీ

అలవోకగా క్వార్టర్స్‌కు
- వైదొలిగిన సాత్విక్ జంట
- ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్

బర్మింగ్‌హామ్: డిఫెండింగ్ చాంపియన్ జొనాథన్ క్రిస్టీకి షాకిచ్చిన భారత ఏస్ షట్లర్ లక్ష్య సేన్, గాయత్రి జోడీ ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ క్వార్టర్స్‌కు దూసుకెళ్లగా.. ఏడో సీడ్ సాత్విక్ సాయిరాజ్ జంట నిష్క్రమించింది. గురువారం జరిగిన రెండో రౌండ్‌లో లక్ష్యసేన్ 21-13, 21-10తో వరల్డ్ నెం:2 జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)పై వరుస గేముల్లో సునాయాసంగా నెగ్గాడు. క్వార్టర్స్‌లో లి షి ఫెంగ్ (చైనా)తో సేన్ తలపడనున్నాడు. తొలి గేమ్ ఆరంభం నుంచే సేన్ ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించాడు. 4-0తో ముందంజ వేసిన భారత షట్లర్ చివరి వరకు అదే జోరుతో గేమ్‌ను దక్కించుకొన్నాడు. ఇక, రెండో గేమ్ ఆరంభంలో నువ్వానేనా అన్నట్టుగా సాగినా.. ఒక్కసారిగా పుంజుకొన్న సేన్ పదునైన స్మాష్‌లతో మ్యాచ్‌ను ముగించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోడ్ 16-21, 13-21తో అకానె యమగూచి (జపాన్) చేతిలో ఓడింది. డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో చైనా జంట జి హో నన్-జంగ్ వి హన్‌తో మ్యాచ్‌లో 16-21, 2-2తో వెనుకంజలో ఉన్న సమయంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి ద్వయం వైదొలిగింది. చిరాగ్ షెట్టికి వెన్నునొప్పి తిరగబెట్టడంతో మధ్యలోనే భారత జంట రిటైరైంది. ట్రీసా జాలీ-గాయత్రి జోడీ 15-21, 21-18, 21-18తో కొరియాకు చెందిన కిమ్ హై జియాంగ్-కాంగ్ హియంగ్‌పై గెలిచింది. మిక్స్‌డ్‌లో రోహన్ కపూర్-రుత్విక శివాని ద్వయం 10-21, 12-21తో చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జి-చి య జిన్ చేతిలో పరాజయం పాలైంది.

'హార్దిక్ గొప్ప ఆల్‌రౌండరేమీ కాదు'



న్యూఢిల్లీ: ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా భారత జట్టు విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇటీవలి చాంపియన్స్ ట్రోఫీలోనూ బ్యాట్, బంతితో సత్తా చాటాడు. పాకిస్థాన్ మాజీ స్పీడ్‌స్టర్ షోయబ్ అక్తర్..హార్దిక్ నైపుణ్యాలను మెచ్చుకొంటూనే..అతడు మాల్కం మార్షల్, వకార్ యూనిస్ స్థాయి బౌలర్ కాదని అభిప్రాయపడ్డాడు. కాగా..హార్దిక్ కన్నా తమ ఆటగాడు అబ్దుల్ రజాక్ మెరుగైన ఆల్‌రౌండర్ అని మాజీ కెప్టెన్ మహ్మద్ హఫీజ్ అన్నాడు.

మతం మారనందుకే.. కెరీర్ నాశనం!

- పాక్ మాజీ క్రికెటర్ కనేరియా



న్యూయార్క్: పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో తాను ఎదుర్కొన్న వివక్ష గురించి ఆదేశ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా (44) సంచలన విషయాలు బయటపెట్టాడు. మతం మారనందుకే తన కెరీర్‌ను నాశనం చేశారని ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న కనేరియా వాపోయాడు. మైనారిటీగా పాక్‌లో ఎన్నో కష్టాలు, అవమానాలను ఎదుర్కొన్నానని చెప్పాడు. షాహిద్ అఫ్రీది కెప్టెన్‌గా ఉన్నప్పుడు తనను మతం మారమని తీవ్రంగా ఒత్తిడి చేసేవాడని తెలిపాడు. అయితే ఇంజమామ్ ఒక్కడే తనకు మద్దతుగా నిలిచాడన్నాడు. అఫ్రీది, షోయబ్ అక్తర్ ఎవరూ తనతో కలిసి తినేవారు కూడా కాదన్నాడు. పాక్ తరఫున డానిష్ 61 టెస్టులు, 18 వన్డేలు ఆడాడు.

క్వార్టర్స్‌లో హైదరాబాద్

బీసీసీఐ మహిళల వన్డే ట్రోఫీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న బీసీసీఐ మహిళల అండర్-23 వన్డేట్రోఫీలో హైదరాబాద్ క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో హిమాచల్‌ప్రదేశ్‌పై హైదరాబాద్ 108 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 8 వికెట్లకు 205 రన్స్ చేసింది. కెప్టెన్ మమత అర్ధ శతకం (76)తో రాణించింది. ఛేదనలో స్పిన్నర్ ధ్రుతి కేసరి (4/23) చెలరేగింది. హిమాచల్‌ప్రదేశ్ 32.4 ఓవర్లలో 97 పరుగులకు ఆలౌటైంది. ఈనెల 21న గువాహటిలో క్వార్టర్స్ జరగనుంది.

పారా అథ్లెట్ రవికి కాంస్యం




హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీలో ఆంధ్రప్రదేశ్‌కు మూడో పతకం లభించింది. న్యూఢిల్లీలో జరుగుతున్న ఈ పోటీల్లో గురువారం ముగిసిన ఎఫ్ 40 విభాగం షాట్‌పుట్ పోటీల్లో అనకాపల్లి క్రీడాకారుడు ఆర్.రవి కాంస్యం సాధించాడు. డెనిస్ గ్నెజిడ్లోవ్ (రష్యా) స్వర్ణం, ఐయాల్ సివెట్సవ్ (అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ) రజతం నెగ్గారు.

నేటి నుంచి వైజాగ్ ఐపీఎల్ టిక్కెట్ల విక్రయం



విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి స్పోర్ట్స్): సాగరతీరంలో ఐపీఎల్ సందడి మొదలైంది. ఈ ఐపీఎల్‌లో విశాఖపట్నం రెండు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుండడం తెలిసిందే. ఈనెల 24 రాత్రి 7.30 గంటలకు విశాఖలో జరగనున్న ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ)-లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మ్యాచ్ టిక్కెట్లను శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి జొమాటో డిస్ట్రిక్ యాప్‌లో విక్రయించనున్నారు. ఈ సీజన్‌లో ఢిల్లీ తమ తొలి మ్యాచ్‌ను విశాఖలోనే ఆడనుంది. ఈనెల 30వ తేదీన ఢిల్లీ క్యాపిటల్స్-సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరగనున్న రెండో మ్యాచ్ టిక్కెట్లను ఎప్పటి నుంచి విక్రయించనున్నారో డీసీ నుంచి అధికారిక ప్రకటన రాలేదు.

భారత్.. ఒకేరోజు మూడు ఫార్మాట్లలో ఆడగలదు



సిడ్నీ: భారత క్రికెట్‌లో అద్భుత ఆటగాళ్లకు కొదవ లేదని ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ కొనియాడాడు. 'ఒకే రోజు ఆసీస్‌తో టెస్టును, ఇంగ్లండ్‌తో వన్డేను, దక్షిణాఫ్రికాతో టీ20 ఆడి పోటీనివ్వగల సత్తా భారత జట్టుకు ఉంది. ప్రపంచంలో మరే జట్టుకూ ఈ అవకాశంలేదు ఐపీఎల్ ద్వారా వారికి నైపుణ్యం కలిగిన క్రికెటర్లు లభిస్తున్నారు. అందుకే చాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలవడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. కానీ దుబాయ్‌లో వారికి లబ్ధి చేకూరిందని చెప్పలేం. ఎందుకంటే భారత్ మినహా ఇతర దేశాల ఆటగాళ్ల ప్రపంచంలోని అన్ని వేదికల్లో జరిగే లీగ్‌ల్లో ఆడతారు. కానీ భారత ప్లేయర్లు కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కనిపిస్తారు' అని స్టార్క్ తేల్చాడు.

ఢిల్లీ.. కాచుకో

- ఫైనల్లో ముంబై ఇండియన్స్
- సివర్, మాథ్యూస్ హాఫ్ సెంచరీలు
- ఎలిమినేటర్‌లో గుజరాత్ చిత్తు
- మహిళల ప్రీమియర్ లీగ్



నాట్ సివర్ (77)

హేలీ మాథ్యూస్ (77 పరుగులు, 3 వికెట్లు)

ముంబై: అదిరే ఆటతో ముంబై ఇండియన్స్ మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్లో ప్రవేశించింది. గురువారం గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన ఎలిమినేటర్‌లో విజృంభించిన హర్మన్ సేన 47 పరుగుల తేడాతో ఘనవిజయం అందుకుంది. దీంతో శనివారం జరిగే ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 4 వికెట్లకు 213 పరుగుల భారీ స్కోరు సాధించింది. నాట్ సివర్ బ్రంట్ (41 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77), హేలీ మాథ్యూస్ (50 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77), కెప్టెన్ హర్మన్ (12 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 36) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. గిబ్సన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 19.2 ఓవర్లలో 166 పరుగులకు కుప్పకూలింది. గిబ్సన్ (34), లిచ్‌ఫీల్డ్ (31), భారతి (30) మాత్రమే రాణించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ మాథ్యూస్‌కు మూడు, అమెలియాకు రెండు వికెట్లు దక్కాయి.

నిలకడలేమితో..: భారీ ఛేదనలో గుజరాత్ పూర్తిగా తేలిపోయింది. ముంబై బౌలర్ల జోరుకు ఓపెనర్ బెత్ మూనీ (6), హర్లీన్ (8), కెప్టెన్ గార్డ్‌నర్ (8) తొలి ఆరు ఓవర్లలోనే పెవిలియన్‌కు చేరడం ప్రభావం చూపింది. అయితే మరో ఓపెనర్ గిబ్సన్‌తో పాటు మిడిలార్డర్‌లో భారతి ఫుల్మలి, లిచ్‌ఫీల్డ్ వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. కానీ సరైన సమయంలో వీరిని పెవిలియన్‌కు చేర్చడంలో ముంబై సఫలమైంది. 15వ ఓవర్‌లో సిమ్రన్ 4,4,6.. తర్వాతి ఓవర్‌లో ఫుల్మలి 4,4తో గుజరాత్ 8 బంతుల్లోనే 27 పరుగులు సాధించి కాస్త ఉత్కంఠ పెంచింది. కానీ ఫుల్మలిని మాథ్యూస్ అవుట్ చేయడంతో ఇక జెయింట్స్ కోలుకోలేదు.

బాదుడే బాదుడు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగింది. ఆరంభంలో ఓపెనర్ మాథ్యూస్-నాట్ సివర్ జోడీ.. చివర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఫినిషింగ్‌కు స్కోరు అవలీలగా 200 దాటేసింది. ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా ఈత్రయం క్రీజులో కదం తొక్కడంతో జెయింట్స్ బౌలర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. దీనికితోడు ప్రత్యర్థి ఫీల్డింగ్ వైఫల్యం కూడా ముంబైకి జత కలిసింది. ఓపెనర్ యాస్తిక (15) ఐదో ఓవర్‌లో వెనుదిరిగింది. ఇక ఐదు పరుగుల దగ్గర జీవనదానం లభించిన మాథ్యూస్ 8వ ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో బ్యాట్‌కు పనిజెప్పింది. 36 బంతుల్లోనే తను ఫిఫ్టీ పూర్తి చేయగా, సివర్ రెండు వరుస సిక్సర్లతో 29 బంతుల్లోనే ఈ ఫీట్ అందుకుంది. అలాగే 57 పరుగుల వద్ద మాథ్యూస్ రెండో క్యాచ్‌ను కూడా వదిలేశారు. ఈ చాన్స్‌తో తను 16వ ఓవర్‌లో వరుసగా 6,6,4తో 19 రన్స్ రాబట్టింది. తర్వాతి ఓవర్‌లోనే మాథ్యూస్‌ను కశ్వీ అవుట్ చేయగా, అప్పటికే రెండో వికెట్‌కు 71 బంతుల్లోనే 133 పరుగుల భాగస్వామ్యం జత చేరడం విశేషం. మరో ఎండ్‌లో హర్మన్ వచ్చీ రాగానే విరుచుకుపడింది. తనూజ ఓవర్‌లో 6,4,4,6తో ఏకంగా 22 రన్స్ సాధించింది. సివర్ 19వ ఓవర్‌లో వెనుదిరగ్గా, ఆఖరి ఓవర్‌లో హర్మన్ మరో రెండు సిక్సర్లతో 15 రన్స్ అందించి రనౌటైంది.

ముంబై ఇండియన్స్: 20 ఓవర్లలో 213/4. (సివర్ 77, హేలీ మాథ్యూస్ 77, హర్మన్‌ప్రీత్ 36; గిబ్సన్ 2/40)
గుజరాత్ జెయింట్స్: 19.2 ఓవర్లలో 166 ఆలౌట్ (గిబ్సన్ 34, లిచ్‌ఫీల్డ్ 31, భారతి 30; మాథ్యూస్ 3/31, అమెలియా 2/28)

1 డబ్ల్యూపీఎల్ ప్లేఆఫ్స్‌లో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా ముంబై ఇండియన్స్. ఓవరాల్‌గా లీగ్‌లో ఇది మూడో అత్యధిక స్కోరు.

ఒకే సీజన్‌లో ఎక్కువ హాఫ్ సెంచరీలు (5) చేసిన ప్లేయర్‌గా సివర్ బ్రంట్

కొకైన్ కేసులో మెక్‌గిల్ దోషి



సిడ్నీ: నిషేధిత కొకైన్ సరఫరా వ్యవహారంలో ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ స్టువర్ట్ మెక్‌గిల్‌ను న్యూసౌత్‌వేల్స్ డిస్ట్రిక్ట్ కోర్టు దోషిగా తేల్చింది. 54 ఏళ్ల మెక్‌గిల్‌కు కొకైన్ సేవించే అలవాటు ఉంది. దాదాపు రూ.2 కోట్ల విలువైన కొకైన్ మార్పిడిలో మెక్‌గిల్ మధ్యవర్తిగా వ్యవహరించినట్టు ఆరోపణలున్నాయి. మరోవైపు వాటిని మాజీ స్పిన్నర్ ఖండించినప్పటికీ ప్రాసిక్యూషన్ తోసిపుచ్చింది. 2021నాటి ఈ కేసులో మెక్‌గిల్‌కు శిక్షను మేలో ఖరారు చేయనున్నారు.

540 కోట్ల మంది వీక్షించారు

జియో హాట్‌స్టార్ రికార్డు

న్యూఢిల్లీ: చాంపియన్స్ ట్రోఫీ వీక్షణలో డిజిటల్ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఓవరాల్‌గా టోర్నీని 540 కోట్ల మంది తిలకించినట్టు పేర్కొంది. అలాగే భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను ఏకంగా 124.2 కోట్ల మంది తిలకించారని జియోస్టార్ సీఈవో పేర్కొన్నారు.

బ్రూక్‌పై రెండేళ్ల నిషేధం



న్యూఢిల్లీ: ఈ సీజన్ ఐపీఎల్ నుంచి చివరి నిమిషంలో వైదొలగిన ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌పై బీసీసీఐ కఠిన చర్యలు చేపట్టింది. అతడు రెండేళ్లపాటు ఐపీఎల్ ఆడకుండా నిషేధం విధించింది. ఈ మేరకు తన నిర్ణయాన్ని బీసీసీఐ గురువారం ప్రకటించింది. అంతేకాదు..బ్రూక్‌పై చర్యల విషయాన్ని ఆ క్రికెటర్‌తోపాటు, ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డుకు కూడా తెలియజేసింది. గత ఏడాది నవంబరులో జరిగిన వేలంలో రూ. 6.25 కోట్ల ధరకు హ్యారీని ఢిల్లీ క్యాపిటల్ కొనుగోలు చేసిన విషయం విదితమే.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయవాడ సిటీ

శుక్రవారం | 14-3-2025

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



గుంజీలు తీస్తున్న హెచ్‌ఎం రమణ

హెడ్మాస్టర్ 'స్వీయ శిక్ష'!

పిల్లలు సరిగా చదవడంలేదని ఆవేదన

గుంజీలు తీసి, సాష్టాంగ నమస్కారం

వారిలో పశ్చాత్తాపం కలగాలని ప్రయత్నం

పిల్లల చదువులపై శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకూ సందేశం

14

తమిళనాడు బడ్జెట్‌లో

₹మాయం

తమిళ 'రూ'ను చేర్చిన స్టాలిన్ ప్రభుత్వం

తారస్థాయికి చేరిన హిందీ వ్యతిరేక చర్యలు

ఓ తమిళుడి సృష్టి అది.. ఎలా తొలగిస్తారు?

స్టాలిన్ అవివేకానికి ఇది నిదర్శనం: అన్నామలై

రూపీ రూపశిల్పి 'తమిళ ఐఐటీ' ప్రొఫెసర్

తమిళనాడు బడ్జెట్ 2024 లోగో

మార్పు చేసిన ప్రస్తుత లోగో

చెన్నై, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): త్రిభాషా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వం హిందీకి వ్యతిరేకంగా మరో చర్య తీసుకుంది. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్ లోగోలో 'రూపే' చిహ్నాన్ని తొలగించింది. దాని స్థానంలో తమిళంలో 'రూ' (రూబాయ్) అనే అక్షరానికి చోటు కల్పించింది. దీంతో హిందీ భాష విషయంలో కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న వివాదం మరింత

మిగతా 12వ పేజీలో...



అప్పుడే 40 డిగ్రీలు 7

దాటింది!

ఎండలతో మండిన ఉత్తర కోస్తా

16 వరకు వడగాడ్పుల హెచ్చరిక

స్పేడెక్స్ అన్‌డాకింగ్

విజయవంతం

కక్ష్యలో చేజర్, టార్గెట్‌లను వేరు చేసిన ఇస్రో 16

చంద్రయాన్-4, గగన్‌యాన్‌లకు లైన్ క్లియర్



తాడేపల్లి కళ్లు!

ఎప్పటికప్పుడు చేరుతున్న మద్యం లెక్కలు

బేవరేజెస్‌లో నేటికీ సజ్జల పెట్టిన కంపెనీ సర్వీస్ ప్రొవైడర్‌గా కొనసాగుతున్న విశిష్ట



విశిష్ట కంపెనీ... ఇది బేవరేజెస్ కార్పొరేషన్‌కు సర్వీస్ ప్రొవైడర్! మద్యం కొనుగోళ్లు, సరఫరాకు సంబంధించిన లెక్కలన్నీ ఈ సంస్థే చూస్తుంది. అసలు విషయం ఏమిటంటే... విశిష్టకు సజ్జల 'అస్మదీయ' కంపెనీగా పేరు. ఈ కంపెనీ మాయలపై అనేక ఆరోపణలున్నాయి.

రాష్ట్రంలో గతేడాది అక్టోబరు 15 వ తేదీతో ప్రభుత్వ మద్యం దుకాణాలు మూతపడ్డాయి. షాపుల్లో మిగిలిన సుమారు రూ.50 కోట్ల విలువైన మద్యం ఆ రోజు రాత్రి డిపోలకు చేరింది. ఎక్కడి నుంచి, ఎంత మద్యం వచ్చిందనే లెక్క ఇప్పటికీ తేలలేదు. విశిష్ట మాయల్లో ఇదీ ఒకటని చెబుతారు! విచిత్రం ఏమిటంటే.. ఇప్పటికీ అదే సంస్థ బేవరేజెస్‌లోనే పాగా వేసింది.

అక్కడి నుంచే వైసీపీ నేతలకు సమాచారం

డిస్టిలరీ నుంచి డిపోల దాకా అంతా తాడేపల్లికి

మిగులు మద్యం లెక్కల్లోనూ 'విశిష్ట' మాయ

ఏరికోరి తెచ్చి పెట్టిన 'సలహాదారు సజ్జల'

కంపెనీలు, కమీషన్ల లెక్కల్లో ఇదే కీలకం

తాజా సమాచారం తెలుసుకుంటూ జాగ్రత్తలు

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం మారిపోయింది.. కాబట్టి వ్యవస్థ మొత్తం కూటమి ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తోందని అనుకుంటే పొరపాటే! ఎక్సైజ్ శాఖకు సంబంధించిన సమాచారం అంతా ఇప్పటికీ తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతోంది. అది కూడా అడపాదడపా కాదు. చీమ చిటుక్కుమన్నా తాడేపల్లి ప్యాలెస్‌కు, గత ప్రభుత్వంలో సలహాదారుగా పని చేసిన సజ్జల రామకృష్ణారెడ్డికి తెలిసిపోతోంది. మద్యంలో ఆనాడు భారీగా అక్రమాలకు పాల్పడ్డ వైసీపీ పెద్దలకు ఇది మంచి అవకాశంగా మారింది. సజ్జల తెచ్చిపెట్టిన విశిష్ట అనే కంపెనీ ఎక్సైజ్‌లో సర్వీసు ప్రొవైడర్‌గా ఇప్పటికీ కొనసాగుతుండటమే ఇందుకు కారణం. బేవరేజెస్ కార్పొరేషన్ ప్రతిరోజూ ఇచ్చే ఆర్డర్లు, డిస్టిలరీల నుంచి మద్యం డిపోలకు చేరుతున్న మద్యం లెక్కలు, అక్కడి నుంచి ఏ షాపులు, ఏ బార్లకు వెళ్తోంది... మద్యం కంపెనీలకు ప్రభుత్వం చేస్తున్న చెల్లింపుల వివరాలు... సర్వం తాడేపల్లి ప్యాలెస్‌కు ఈ సంస్థ ద్వారా

మిగతా 6వ పేజీలో...

ఏయూ మాజీ వీసీ అక్రమాలపై

విజిలెన్స్

60 రోజుల్లో విచారణ పూర్తిచేస్తాం

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

వర్సిటీకి మళ్లీ పూర్వవైభవం తెస్తాం

శాసనసభలో మంత్రి లోకేశ్ ప్రకటన

వర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేసిన ప్రసాదరెడ్డి: ఎమ్మెల్యేల ధ్వజం 15

అన్ని వర్సిటీల ప్రక్షాళనకూ వినతి



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడలో సిద్ధమైన జనసేన ఆవిర్భావ సభ వేదిక

నేడే జనసేన 'జయకేతనం'

పిఠాపురం చిత్రాడలో 12వ ఆవిర్భావ దినోత్సవ సభ

24 ఎకరాల సువిశాల ప్రాంతంలో ఏర్పాట్లు

250 మంది కూర్చునేలా భారీ వేదిక నిర్మాణం

సభా ప్రాంగణం, జాతీయ రహదారి వెంబడి డ్రోన్లతో నిఘా.. తొమ్మిది చోట్ల పార్కింగ్

మధ్యాహ్నం, రాత్రికి కూడా భోజన ఏర్పాట్లు

మధ్యాహ్నం 3.45కి హెలికాప్టర్లో పవన్ రాక

కాకినాడ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ 12వ ఆవిర్భావ రాష్ట్ర సభకు కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ సిద్ధమైంది. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు 'జయకేతనం' మొదలవుతుంది. టీడీపీ కూటమిలో భాగంగా అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో.. జనసేన నాయకత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ పర్యవేక్షణలో.. తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది వస్తారన్న అంచనాతో.. కనీవినీ ఎరుగని రీతిలో భారీగా ఏర్పాట్లు చేసింది. చిత్రాడలో 24 ఎకరాల సువిశాల ప్రాంగణంలో లక్షల మందికి

మిగతా 14వ పేజీలో...

1.21 లక్షల కోట్ల పెట్టుబడులకు ఓకే

నాలుగో ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదముద్ర

పది సంస్థల పెట్టుబడుల ద్వారా 80,104 మందికి ఉద్యోగాలు

ఇప్పటివరకు ఆమోదం పొందిన ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్ష

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్ఎంఈ పార్కు

నెల రోజుల్లో రతన్‌టాటా ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

సంస్థలకు వేగంగా అనుమతివ్వాలి.. అధికారులకు సీఎం ఆదేశం

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రూ.1,21,659 కోట్ల పెట్టుబడులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన నాలుగవ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోద ముద్ర వేసింది. ఈ పెట్టుబడుల ద్వారా 80,104 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. పరిశ్రమలు, విద్యుత్తు, పర్యాటకం వంటి రంగాల్లో మొత్తం పది సంస్థలు ఈ పెట్టుబడులు పెట్టనున్నాయి. రాష్ట్రానికి కొత్తగా వస్తున్న

మిగతా 5వ పేజీలో...



మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో ఎంఓయూ చేసుకుంటున్న ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు. చిత్రంలో విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ గణేష్‌కుమార్, ఈడీ దినేశ్‌కుమార్, మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు దినేశ్ కనకమేడల, సందీప్ బంద్వేద్కర్ తదితరులు

2 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ శిక్షణ

5

ఏఐ నైపుణ్యాలు పెంచేందుకు సహకారం

మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఒప్పందం

అమెరికాకు.. ఇప్పుడొద్దులే!

మన విద్యార్థుల్లో తగ్గిన మోజు.. పలు కారణాలు

అమెరికాలో ఆర్థిక అనిశ్చితి

వీసా ఫీజుల్లో పెరుగుదల

కఠినంగా మారిన వడపోత

ట్రంప్ అస్థిర నిర్ణయాలు

ఇతర దేశాల్లో పెరిగిన చాన్స్‌లు

గతేడాదితో పోలిస్తే 38% తగ్గిన హెచ్1బీ దరఖాస్తులు



హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ చేసిన చాలా మంది విద్యార్థుల కల.. అమెరికా. ఎంఎస్ పేరిట విమానం ఎక్కేయడం.. ఎంఎస్ పూర్తి చేసేలోగా ఏదో ఒక కంపెనీలో ఉద్యోగం సంపాదించడం... వీలైతే అక్కడే స్థిర నివాసం ఏర్పర్చుకోవడం. అయితే, ఈ కల చెదిరిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. రెండోసారి అగ్రరాజ్యం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దూకుడుగా తీసుకుంటున్న నిర్ణయాలు దీనికి కారణమవుతున్నాయి. అమెరికాలో ఉద్యోగం కోసం తీసుకునే హెచ్1బీ వీసా కోసం వచ్చిన దరఖాస్తులు ఈసారి భారీగా పడిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకూ

మిగతా 16వ పేజీలో...



సునీతా విలియమ్స్ రాక

మరింత ఆలస్యం

సాంకేతిక సమస్యలతో నాసా-స్పేస్ ఎక్స్ క్రూ10 ప్రయోగం వాయిదా 12

నేటి ఉదయం మరోసారి ప్రయోగానికి ఏర్పాట్లు

"ముప్పై ఏళ్ల క్రితం విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టినప్పుడు నన్ను ప్రపంచ బ్యాంకు జీతగాడని అన్నారు. రాష్ట్రం కోసం ఆ మాటలు పడ్డాను. రాష్ట్ర విభజన తర్వాత కరెంటు కోతల్లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాను. 2018 నాటికి మిగులు విద్యుత్‌లోకి తీసుకొచ్చాను. అయితే గత వైసీపీ ప్రభుత్వం తన మూర్ఖపు నిర్ణయాలతో రాష్ట్రాన్ని లోటు పరిస్థితికి తీసుకొచ్చింది. వివిధ చార్జీల పేరిట రూ.లక్ష కోట్ల భారం వేసింది. కమీషన్ల కోసం ఎక్కువ ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి.. ఆ భారమంతా మోపి ప్రజలను బాదేసింది. రాబోయే నాలుగేళ్లలో ఒక్క పైసా కూడా చార్జీలు పెంచం."

\- సీఎం చంద్రబాబు



వెలుగు బాట

గత ఐదేళ్లూ కమీషన్ల కోసమే విద్యుత్ కొనుగోళ్లు

ఆ భారం ప్రజలపై వేసి భారీగా బాదుడు

వివిధ చార్జీల పేరిట 32 వేల కోట్ల వడ్డింపు

ప్రాజెక్టుల జాప్యం, అనాలోచిత నిర్ణయాలు..

తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టాం

యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం

ఇంధన రంగంలోకి రానున్న 10 లక్షల కోట్లు

వచ్చే నాలుగేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ రంగానికి గత ఐదేళ్లలో చీకట్లు ముసిరాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాము తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టామని, ప్రతి ఇంటి నుంచీ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకు ఆదాయ వనరుగా మార్చనున్నామని తెలిపారు. గురువారం శాసనసభలో విద్యుత్ రంగంపై జరిగిన లఘు చర్చలో చంద్రబాబు ప్రసంగించారు. "గత వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఒక వ్యక్తి(జగన్) మూర్ఖపు చర్యల వల్ల రాష్ట్ర విద్యుత్ రంగంపై

మిగతా 15వ పేజీలో...

బీసీలకు సోలార్ సబ్సిడీ రూ.80 వేలు

ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానళ్లు 15

ఇతరులకు సబ్సిడీ 60 వేలు: సీఎం చంద్రబాబు





11

కాల్పుల విరమణకు

పుతిన్ అంగీకారం

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం

ముఖ్య పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

టీడీపీ నేతలపై 'ఓబులాపురం' 6

కేసు కొట్టివేత

విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు తీర్పు

న్యాయస్థానం ప్రాంగణంలో తెలంగాణ, ఏపీ నేతల ముచ్చట్లు

రేపటి నుంచి ఒంటిపూట బడులు 14

ఐదుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏకగ్రీవం 15



14

రంగన్నపై విషప్రయోగం?

స్లో పాయిజన్ ఇచ్చినట్టు అనుమానం

దర్యాప్తులో వేగం పెంచిన సిట్

ఇకపై ఎంబైపీసీ..!

ఎంపీసీ, బైపీసీ రెండూ కలిపి చదవాలనుకునే విద్యార్థులకు అవకాశం

ఏప్రిల్ 1 నుంచే ఇంటర్ తరగతులు

గణితం, బోటనీ, జువాలజీ సబ్జెక్టులు విలీనం

పరీక్షల్లో 10% ఒక్క మార్కు ప్రశ్నలు 14

ఇంటర్ బోర్డు సమావేశంలో నిర్ణయాలు



జీజీహెచ్‌లో స్మార్ట్ ఫోన్‌తో గుండె పరీక్ష చేస్తున్న సిద్ధార్థ్

ఏడు సెకన్లలోనే గుండె గుట్టు..!

7

ఏఐ బేస్డ్ యాప్‌తో మాస్ కార్డియాక్ స్క్రీనింగ్ పరీక్ష

గుంటూరు జీజీహెచ్‌లో ప్రయోగాత్మకంగా నిర్వహణ

యాప్‌ను రూపొందించిన 14 ఏళ్ల బాలుడు సిద్ధార్థ్

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

శాంతికి అవకాశం!

అణుఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేది లేదు, డోనాల్డ్ ట్రంప్ చేతనైనది చేసుకోవచ్చు అని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కుండబద్దలు కొట్టేశారు. చర్చలకు రమ్మని ట్రంప్ కబురుపంపిన లేఖను తాను చూడలేదని అంటూనే, ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా ఖొమేనీ కూడా మొన్నీమధ్య వ్యతిరేకంగానే మాట్లాడారు. అమెరికాతో ముచ్చట్లుపెట్టినంత మాత్రాన నెత్తిమీద ఉన్న ఆంక్షలు తొలగిపోవని, ఫలితం ఉండదని తెలిసికూడా చర్చలకు పోవడం ఎందుకని ఇరాన్ పెద్దాయన వ్యాఖ్యానించారు. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధిచేస్తోందనో, అవసరమైన యురేనియంను శుద్ధిచేసి పోగేస్తున్నదనో అంత అనుమానం ఉన్నప్పుడు కాస్తంత మర్యాదగానే చర్చలకు రమ్మనవచ్చు. కానీ, అమెరికా అధ్యక్షుడికి అది తెలియదు కనుక, ఇరాన్‌కు కబురు పంపానని అంటూనే, సైనికచర్య హెచ్చరిక కూడా చేర్చారు. యుద్ధమా, ఒప్పందమా ఏది కావాలో తేల్చుకోవాలన్నారు. దారికి రాకపోతే దాడులు తప్పవన్న అర్థంలో మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడికి పరిష్కారాలకంటే, పెత్తనం మీదే ప్రేమ ఎక్కువంటూ ఇరాన్ పాలకులు ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నారు. అదిలించి బెదిరించి మమ్మల్ని దారికి తేలేరన్నదే ఇరువురి వ్యాఖ్యల సారాంశం తప్ప, చర్చలను ఇరాన్ తిరస్కరిస్తున్నట్టు కాదని విశ్లేషకుల వ్యాఖ్యానం. ట్రంప్ గదమాయించగానే దాసోహపడినట్టుగా కనిపించకుండా, ఈ ఆత్మగౌరవప్రదర్శనల అనంతరం ఇరాన్ దారికి వస్తుందని ఓ అంచనా.

అమెరికా అధ్యక్షుడు రాసిన లేఖను పట్టుకొని టెహ్రాన్ వచ్చిన ఎమిరేట్స్ దౌత్యప్రతినిధి ఇరాన్ విదేశాంగమంత్రికి దానిని అందచేశారట. ఇరాన్ క్షిపణి కార్యక్రమంమీద ఆంక్షలు విధించడంతో పాటు, పశ్చిమాసియాలో తమ ప్రభావాన్ని తగ్గించడానికే ట్రంప్ ఈ చర్చలను ప్రతిపాదించారని, అది తమకు అంగీకారం కాదని ఖమేనీ అంటున్నారు. ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ దౌత్యప్రతినిధులు చర్చలకు సిద్ధమేనని అంటూనే, అది అణ్వాయుధీకరణకు సంబంధించిన అనుమానాల పరిష్కారానికే పరిమితం కావాలని అన్నారు. నెలరోజుల క్రితం ఇరాన్ మీద విరుచుకుపడిన ట్రంప్ ఇంతలోనే మాట్లాడుకుందాం రండి అని పిలవడం ఆశ్చర్యంతోపాటు అనుమానాలు కూడా పెంచడం సహజం. పైగా, తనను చంపడానికి ఇరాన్ ప్రయత్నిస్తున్నట్టుగానూ, అందువల్ల, తనకు ఏం జరిగినా వెంటనే ఇరాన్‌ను దుంపనాశనం చేయమని తాను ఇప్పటికే అధికారులను ఆదేశించినట్టుగానూ ఆయన అప్పట్లో ఆడిపోసుకున్నారు. తన ప్రాణాలకే ఎసరుపెడుతున్న ఇరాన్‌కు ఇంతలోనే ఆయన చర్చల అవకాశం ఎందుకు ఇచ్చారో మరి. విఫలమైతే ఏంచేయాలన్న వ్యూహం కూడా ఇప్పటికే సిద్ధంగా ఉండివుంటుంది.

బరాక్ ఒబామా హయాంలో ఎంతో కష్టపడిసాధించిన అణుఒప్పందాన్ని తన తొలివిడత పాలనలో ట్రంప్ ఏకపక్షంగా కాలరాసిన సంగతి తెలిసిందే. భద్రతామండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలు, జర్మనీ, యూరోపియన్ యూనియన్ ఒకవైపు, ఇరాన్‌మరోవైపు ఈ ఒప్పందం మీద సంతకాలు చేశాయి. మిగతా ప్రపంచమంతా యుద్ధభయం తగ్గినందుకు సంతోషించిన సందర్భం అది. ప్రపంచానికి కాస్తంత ప్రశాంతతను ప్రసాదించిన ఆ 2015నాటి ఒప్పందాన్ని మూడేళ్ళలోనే ట్రంప్ మట్టిపాల్జేశారు. అది అమెరికా పక్షాన కాక, ఇరాన్‌కు మేలుచేసే విధంగా ఉన్నదని వాదించారు. ఆ తరువాత ఇరాన్ మరిన్ని తీవ్రమైన ఆంక్షలు ఎదుర్కొంది, అష్టకష్టాలూ పడింది. జో బైడెన్ వచ్చి ఒప్పందాన్ని పునరుద్ధరిస్తారనుకుంటే అదీ జరగలేదు. దశాబ్దాలుగా ఇరాన్ ఏవో కారణాలతో ఆంక్షలను అనుభవిస్తూనే ఉంది. చమురు ఉండీ ఎగుమతిచేయలేక, అమెరికా బ్యాంకుల్లో బంగారం, నగదు స్తంభించిపోయినందునా బాధలు పడుతోంది.

గాజా యుద్ధంలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ అండతో వేర్వేరు శక్తులు పోరాడిన విషయం తెలిసిందే. నేలమట్టమైన గాజాను రిసార్టుగా మార్చే ఆలోచన చేస్తున్న ట్రంప్ ఇప్పటికే అక్కడ యుద్ధం ఆగేట్టు చేశారు, జనాన్ని ఖాళీచేయించే ప్రయత్నంలోనూ ఉన్నారు. ఇరాన్‌ను దారికి తెచ్చుకోవడం ఇప్పుడు అత్యవశ్యకం. గత ఒప్పందంలో కీలకపాత్ర పోషించిన అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కొత్త ఒప్పందానికి కూడా అనుకూలమే. ఇరాన్‌కు అన్యాయం జరగకుండా, భవిష్యత్తు భయాలు లేకుండా ఒప్పందం కుదరడానికి పుతిన్–ట్రంప్ స్నేహం ఉపకరిస్తే మరీ మంచిది. ఇరాన్ అణుబాంబు తయారీకి అడుగుదూరంలోనే ఉందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నెలక్రితం లెక్కగట్టిన నేపథ్యంలో, కొత్త కుట్రలకు పాల్పడకుండా, మరింత అవిశ్వాసానికి తావులేకుండా ట్రంప్ నిజాయితీగా వ్యవహరిస్తే ప్రపంచానికి మంచిది.

బీడ్: శాసిస్తున్న నేర భారతం!

‘దిల్‌వాలోంకే దిల్‌కా కరార్ లూట్నే... మై ఆయీ హూ యూపీ, బిహార్ లూట్నే.’ 1999 నాటి ‘షూల్’ సినిమా గుర్తుందా? ప్రజలు పాడుకున్న ఆ సినిమా పాటలోని చరణాలవి. హిందీ భాషా ప్రాంతాల హృదయ భూమిలో నేరమయ రాజకీయాలకు రూపకంగా ఆ చరణాలు భాసిల్లాయి.సువిశాల గంగా నదీ మైదాన ప్రాంతాలలోని అనేక ప్రదేశాలలో నేరగాళ్ల–రాజకీయ వేత్తల సంబంధాలు వ్యవస్థీకృతమైన ఆ కాలంలో నేర పూరిత రాజకీయాలను ఆ చరణాలతో హేళన పూర్వకంగా ప్రస్తావించేవారు.



నేరమయ రాజకీయాలకు వ్యతిరేకంగా జాగృతమవ్వాల్సిన అవసరం ఎంతగా ఉన్నదో మహారాష్ట్రలో ఒక సర్పంచ్ హత్య ఉదంతం మనకు మరోసారి గుర్తు చేసింది. పెట్టుబడులను ఆకర్షించేందుకు మహానగరాలలో ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్స్ నిర్వహిస్తున్న మన ప్రభుత్వాలు తొలుత ప్రతి జిల్లా కేంద్రంలో శాంతి భద్రతల సమావేశాలు నిర్వహించాలి. రాజకీయ ప్రభావ ప్రాబల్యాలు ఎంతగా ఉన్నవారైనా సరే చట్టాలను ఉల్లంఘిస్తే సహించే ప్రసక్తే లేదన్న స్పష్టమైన సందేశాన్ని పంపాలి.

గంగా వాహినిలా నేరమయ రాజకీయాలు ప్రవహిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు అవి యూపీ, బిహార్ లకే పరిమితమయి లేవు. మహారాష్ట్ర బీడ్ జిల్లాలోని ఒక పల్లెలో గ్రామ సర్పంచ్‌ను ఇనప రాడ్‌లతో కొట్టి , చిత్ర హింసలకు గురి చేసి, చివరకు చంపివేసే ముందు నిందితుడు ఆ అభాగ్యుడిపై మూత్ర విసర్జన చేసిన వైనాన్ని సైతం కళ్లకు కట్టించిన వీడియో ఒకటి గత వారంలో వైరల్ అయింది. ఆ భయానక హత్యా అమానుషత్వం ఎలాగో ఒక కెమెరాలో రికార్డు అయింది. జరుగుతున్న దుర్మార్గాన్ని గడ్డపుగించి చూస్తున్న గ్రామస్తులకు తనకు ఎంత పలుకుబడి ఉన్నదో చెప్పేందుకు ఆ దురాగతానికి పాల్పడినవారు సాహసించారని అనిపిస్తుంది! మహారాష్ట్రను దిగ్భ్రాంతిపరిచిన ఆ నేరంలో ప్రధాన నిందితుడు రాష్ట్ర మంత్రి ధనంజయ్ ముండేకు కీలక సహాయకుడు ! ఇందుకు ఆశ్చర్య పోవలిసిందేమీ లేదు. గత డిసెంబర్‌లో ఆ ఘోర హత్య జరిగింది. దాని తాలూకు వీడియోలు గత వారం మాత్రమే వెలుగులోకి వచ్చాయి. ప్రజలు దిగ్భ్రాంతి చెందారు.నిరసించారు. మంత్రి అంతిమంగా రాజీనామా చేయక తప్పలేదు.

పదవికి రాజీనామాతో, చేసిన పాపం సమసిపోతుందా? బీడ్ లోనేకాదు, దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో రాజకీయాలు ఒక నేరపూరిత కార్యకలాపంగా పరిణమించాయన్న వాస్తవాన్ని మంత్రి రాజీనామా దాచి పెట్టలేదు. ఈ కేసులో నిందితుడు బలవంతపు వసూళ్లకు పాల్పడే నేరస్తుడు. బీడ్ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టిన ముంబైకు చెందిన పవన విద్యుదుత్పాదన కంపెనీ యజమాని నుంచి పెద్ద మొత్తాన్ని రాబట్టుకునేందుకు ప్రయత్నించాడు. అయితే అతని ప్రయత్నానికి ధైర్యవంతుడైన బీడ్ గ్రామ సర్పంచ్ అడ్డు పడ్డాడు. దీంతో తమకు ఎలాంటి అడ్డు లేకుండా ఆ సర్పంచ్‌ను హతమార్చారు. ఒక మంత్రి అండదండలు లేకుండా నిందితులు నిర్భయంగా అటువంటి దుర్మార్గానికి పాల్పడగలరా? మంత్రి వారిని నియంత్రిస్తున్నాడా లేక ఆ ముఠా స్వంత్రంగా వ్యవహరించిందా?

ఘటన పూర్వాపరాలు చూద్దాం. బీడ్ జిల్లా మహారాష్ట్రలోనే కాదు,దేశంలోనే బాగా వెనుక బడిన ప్రాంతాలలో ఒకటి. తరచు కరువు కాటకాలతో సతమతమవుతుండే మరఠ్వాడా ప్రాంతంలో భాగమైన బీడ్, సంపద్వంతమైన దక్షిణ మహారాష్ట్రలోని చెరుకు తోటలు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన కూలీలలో 70శాతం మందిని సమకూర్చుతోంది. కోతలు, నూర్పిళ్ల తరుణంలో బీడ్ ప్రాంతానికి చెందిన వ్యవసాయకూలీ కుటుంబాలు వలసపోతుంటాయి.ఆదాయ అవకాశాలు అస్తు బిస్తుగా ఉండడంతో అప్పులు–పేదరికం విష వలయంలో బీడ్ ప్రజలు నిత్యం నలిగిపోతుంటారు. ఆ బాధాకర పరిస్థితి నుంచి విముక్తమవడం వారికి సాధ్యం కావడం లేదు. దీంతో నిరుద్యోగ యువతకు నేర కార్యకలాపాలు డబ్బు ఆర్జనకు ఒక ప్రత్యామ్నాయమైపోయాయి. గత కొద్ది సంవత్సరాలుగా బీడ్ జిల్లాలో అటువంటి రాజకీయ హత్యలు ఎన్నో జరిగాయని ఔరంగాబాద్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఒకరు నాకు చెప్పారు.

గత మూడుదశాబ్దాలుగా బీడ్ రాజకీయాలు ముండే కుటుంబం నియంత్రణలో ఉన్నాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నుంచి ప్రభవించిన బీజేపీ నాయకుడు గోపీనాథ్ ముండే బీడ్‌ను తమ కుటుంబానికి కంచుకోటగా చేశారు. రాజకీయంగా శక్తిమంతులు అయిన మరాఠాలతో నేరుగా పోటీ పడుతున్న ఓబీసీ సమూహమైన వంజారీ కులానికి చెందిన భూమిపుత్రుడు గోపీనాథ్‌ముండే. మహారాష్ట్రలో బీజేపీ అగ్రనాయకుడు స్వర్గీయ ప్రమోద్ మహాజన్ ఆయన బావమరిది. బీజేపీ ఓబీసీ ముఖంగా ప్రభవించిన గోపీనాథ్ 1995లో బీజేపీ–శివసేన సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2014లో నరేంద్ర మోదీ మొదటి ప్రభుత్వంలో కూడా ఆయన కేబినెట్ మంత్రిగా నియమితులయ్యారు. దురదృష్టవశాత్తు కేంద్ర మంత్రి అయిన కొద్ది వారాలకే ఒక కారు ప్రమాదంలో గోపీనాథ్ మరణించారు.



■ రాజ్‌దీప్ సర్దేశాయి

దీపశిఖ

ఆయన వారసత్వం కోసం సోదరుని కుమారుడు ధనంజయ్ ముండే, గోపీనాథ్ కుమార్తె పంకజ మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. 49ఏళ్ల ధనంజయ్ బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడుగా పని చేశారు. 2013లో బీజేపీ నుంచి వైదొలిగి ఎన్‌సిపిలో చేరారు. బీడ్ జిల్లాలోని పర్లి నియోజక వర్గంలో పంకజపై పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత పలు వివాదాలకు ధనంజయ్ కేంద్రమయ్యాడు. 2021లో ఒక యువతి ఆయనపై అత్యాచార ఆరోపణ చేసింది. అయితే ఫిర్యాదీదారు సోదరితో తనకు సంబంధాలు ఉన్నాయని, తమకు ఇద్దరు బిడ్డలు కూడా ఉన్నారని ధనంజయ్ ఆ ఆరోపణను కొట్టి వేస్తూ చెప్పాడు. ఆ అత్యాచార ఆరోపణ కోర్టు విచారణలో నిలవలేదు. 2023లో అజిత్ పవార్ వైపు మొగ్గిన ధనంజయ్ మహాయుతి ప్రభుత్వంలో మంత్రి అయ్యాడు. ఇప్పుడు బీడ్‌లో సంభవించిన సర్పంచ్ హత్య ఉదంతంకు సంబంధించిన ఆరోపణలతో ధనంజయ్‌ముండే రాజీనామా చేయడం అనివార్యమయింది. సర్పంచ్ హత్యలో ప్రధాన నిందితుడు వాల్మీక్ కరాడ్ ధనంజయ్ నియోజక వర్గం వ్యవహారాలను చూస్తుండే వ్యక్తి. ఇరువురూ పలు వ్యాపారాలలో భాగస్వాములు కూడా.

ధనంజయ్ ముండే వ్యవహారం, ఒక విధంగా మారుతున్న మహారాష్ట్ర రాజకీయాల తీరుతెన్నులకు ఒక మచ్చుతునక. ఒకప్పుడు సంస్కరణవాద అభినివేశంతో ప్రగతిశీలంగా వర్ధిల్లిన మహారాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు ఎలాగైనా సరే అధికారాన్ని కైవసం చేసుకోవడమే పరమ లక్ష్యంగా, ఎటువంటి మినహాయింపులకూ తావులేని నైతిక భ్రష్టత్వంతో నడుస్తున్నాయి. కుల తత్వ, అస్తిత్వవాద రాజకీయాల ముసుగులో నగదు, నేరాలు, అవినీతి కలసికట్టుగా ఒక విషపూరిత వాతావరణాన్ని సృష్టించాయి. సైద్ధాంతిక దివాలా కోరుతనంతో నిండిపోయిన ఈ రాజకీయ ఆవరణంలో అధికార లాలస, స్వీయాధిపత్యమే సమస్తమైపోయాయి. సంఘ్ పరివార్ శ్రేణుల నుంచి ప్రభవించిన గోపీనాథ్ ముండే చిత్త శుద్ధితో సంపూర్ణంగా భారతీయ జనతా పార్టీకి నిబద్ధమై ఉండేవారు. పార్టీ నిర్ణయాలను మనసా, వాచా కర్మణా ఔదలదాల్చే వారు. మహారాష్ట్రలోని విలక్షణ రాజకీయ పార్టీ వ్యవస్థను ధ్వంసం చేసిన చీలికల, ఫిరాయింపుల అవకాశవాద రాజకీయాల నుంచి గోపీనాథ్ మేనల్లుడు ధనంజయ్ అపారంగా లబ్ధి పొందారు. మరి ఈ మహాశయుని సన్నిహితులు, అనుయాయులు బహిరంగంగా క్రూర హత్యకు పాల్పడుతూ కూడా తాము చట్టం బారిన పడకుండా తప్పించుకోగలమని విర్రవీగడం పట్ల విస్మయం చెందాల్సిన అవసరమేముంది? పచ్చి స్వార్థం, నైతిక దుర్నీతి రాజకీయమయినప్పుడు ఆమోదయోగ్యం కాని ప్రవర్తనను, అవాంఛనీయమైన తీరు తెన్నులను ఆక్షేపించేదెవరు? ఆక్షేపించగలవారు ఎందరు?

ఈ కారణంగానే బీడ్ లో సంభవించిన ‘మహా–నేరం’ మహారాష్ట్రకే కాదు, యావద్భారతదేశానికి మరొక మేలుకొలుపు అయితీరాలి. నేరమయ రాజకీయాలతో మనం ఇప్పటికే ఎంతగా హతాశమవుతున్నాం! వాటికి వ్యతిరేకంగా జాగృతమవ్వాలిసిన అవసరం ఎంతగా ఉన్నదో బీడ్ బర్బరత్వం మనకు మరోసారి గుర్తు చేసింది. నేరపూరితమైన రాజకీయాలతో ఒక ‘మ్యాగ్నిటిక్ మహారాష్ట్ర’ను లేదా ఒక ‘వికసిత భారతం’ను ఎలా నిర్మించుకోగలం? అసాధ్యం. అసంభవం. కనుక వెన్వెంటనే మేల్కోవాలి. సాహసించాలి. అయితే మీడియాలో సమస్తంగా ఉన్న ప్రభుత్వ వందిమాగదులు ఢిల్లీ ప్రభువుల ‘ 5 ట్రిలియన్ ఎకానమీ’ నినాదానికి పరవశించి పోతున్నారు. ఆ ఆశంసాపూర్వక ఐశ్వర్య మెరుపుల మాటున ఉన్న దరిద్రాల మాలిన్యాన్ని కనీసంగా అయినా లోకం దృష్టికి తీసుకువెళ్లడానికి మీడియా మహాశయులు శ్రద్ధ చూపడం లేదు. బీడ్ ఒక ప్రదేశం మాత్రమే కాదు, మన వాస్తవ భారతావనికి అదొక ప్రతీక. కటిక పేదరికం, దిగ్భ్రాంతి గొలిపే నేరాలు, కర్కశ అధికార రాజకీయాలు, చేష్టలుడిగిపోయిన సదా పాలకుల పక్షాన ఉండే పోలీసు యంత్రాంగంతో కునారిల్లుతున్న వెనుకబడిన ప్రాంతం. స్థానిక నేరగాళ్ల ముఠాలు, వారి రాజకీయ బాస్‌లు తమ నిర్ణయాలతో పరిస్థితులను నిర్దేశించే ప్రదేశమది. మరింత స్పష్టంగా చెప్పాలంటే చట్టబద్ధ పాలన బీడుపట్టి పోయిన భూమి అది. ఇటువంటి చట్టబద్ధ పాలనారాహిత్య బీడు భూములు మన విశాల భారతంలో చాలా ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో నిపుణ కార్మికుల, వృత్తి ఉద్యోగుల నేరస్థ చర్యలు అధునాతనంగా ఉంటాయి. అయితే వర్షాభావంతో ఎడారి సీమగా మారిపోయిన బీడ్‌లో పెత్తందారులదే రాజ్యం. వారిమాటే తుది నిర్ణయం. కాదన్నందుకే ఒక గ్రామ సర్పంచ్ భారీ మూల్యం చెల్లించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు మహానగరాలలో ఇన్వెస్ట్‌మెంట్‌సమ్మిట్స్ నిర్వహిస్తున్న మన ప్రభుత్వాలు తొలుత ప్రతి జిల్లా కేంద్రంలో శాంతి భద్రతల సమావేశాలు నిర్వహించి తీరాలి. చట్టాలను ఉల్లంఘిస్తే ఏ మాత్రం సహించే ప్రసక్తే లేదన్న స్పష్టమైన సందేశాన్ని పంపాలి.

తాజాకలం: ముంబై మెరైన్ డ్రైవ్ లో ఉదయం నడకలో ఉండగా పరిచయస్తుడైన విశ్రాంత ఐఏఎస్ అధికారి ఒకరు ఎదురయ్యారు. బీడ్ లో సంభవించిన దుర్మార్గం పట్ల తానేమీ ఆశ్చర్య పోవడం లేదని అన్నారు. ఎందుకని? గతంలో రాజకీయ వేత్తలు నేరగాళ్లతో సంబంధాలు కలిగి ఉండేవారు. ఇప్పుడు నేరస్థులే రాజకీయాలలోచక్రం తిప్పుతూ అధికారం చెలాయిస్తున్నారని ఆయన సమాధానమిచ్చారు. నిజం కాదూ?

(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)

పేదల శ్రేయస్సుతోనే హరిత ధరిత్రి


పర్యావరణ విధ్వంస ప్రభావం మహిళలపైనే అధికంగా ఉంటుంది. ఆ కారణంగానే వారు ఒక మెరుగైన భవిష్యత్తును ఎలా నిర్మించుకోవాలనే విషయమై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో ముడిపడివున్న నా వృత్తి వ్యాసంగాలలో నేను నేర్చుకున్న మొదటి పాఠమిది. 1980వ దశకం తొలి సంవత్సరాలలో నేను కళాశాల విద్యను ముగించినప్పుడు పర్యావరణం అనేది ప్రజలు పెద్దగా పట్టించుకునే అంశంగా ఉండేది కాదు. నా స్నేహితులు ఎవరూ పర్యావరణ సంబంధిత వ్యవహారాలను వృత్తిగా స్వీకరించాలనే ఆలోచన చేయలేదు. అయితే అప్పటికే పర్యావరణ సమస్యలు ప్రపంచ వేదికలపై ప్రాధాన్యం వహిస్తున్నాయి. 1972లో స్టాక్‌హోంలో పర్యావరణ పరిరక్షణపై ప్రప్రథమ ప్రపంచ సదస్సు జరిగింది. అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి ఆ సదస్సులో పాల్గొన్న కొద్దిమంది ప్రభుత్వాధినేతలలో ఆనాటి మన ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఒకరు. 1970ల్లోనే హిమాలయ ప్రాంతాల్లో వేలాది మహిళలు వృక్షాలను ఆలింగనం చేసుకుని కలప వ్యాపారుల నుంచి వాటిని రక్షించిన వైనం గురించి వార్తలు వెలువడ్డాయి. చిప్కో ఉద్యమంగా సుప్రసిద్ధమైన హిమాలయ మహిళల సాహసాలు దేశ ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించాయి. పేదల, మహిళల శ్రేయస్సుకు, పర్యావరణ భద్రత ముఖ్యమన్న అవగాహనను ఆ ఉద్యమం కలిగించింది.



■ సునీతా నారాయణ్

మట్టివాసన

చెట్ల కూల్చివేతను అడ్డుకోవాలని మహిళలు ఎందుకు అంత పట్టుదల చూపుతున్నారో అర్థం చేసుకునేందుకు హిమాలయ ప్రాంతాలలో పర్యటనలతో నా పర్యావరణ పరిరక్షణ కృషి ఆరంభమయింది. ఆ పర్యటనల ఫలితంగా జీవనోపాధులు, పర్యావరణం మధ్య ఉన్న సంబంధాన్ని చూడడం ప్రారంభించాను. ఈ దేశంలోని లక్షలాది మహిళలకు పర్యావరణం– భూమి, నీరు, అడవులు– విలాస విషయాలు కాదు. అవి వారి మనుగడకు సంబంధించినవి. సహజ సంపదలు వారి జీవితాలలో నిర్ణయాత్మక పాత్ర వహిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధికి సహజ వనరులను పరిరక్షించి పెంపొందించడమే సరైన మార్గమని భావించాను. నిజానికి భారతదేశ సత్వర ఆర్థికాభివృద్ధికి సహజ వనరుల పునశ్శక్తిమంతం చేయడం చాలా ముఖ్యం. చిప్కో ఉద్యమంలో పాల్గొన్న మహిళలు చెట్లను ఆలింగనం చేసుకున్నది కలప వ్యాపారులు వాటిని నరికివేయకుండా అడ్డుకోవడం కోసం కాదు. ఆ వృక్షాలను నరికివేసే మొదటి హక్కు తమకు మాత్రమే ఉండాలని ఆ మహిళలు కోరుకున్నారు. చిప్కో ఉద్యమం పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కాదు. సహజ వనరుల నుంచి స్థానిక జీవనోపాధులను నిర్మించుకునేందుకు జరిగిన అభివృద్ధి ఉద్యమమది.



వాతావరణ మార్పు ఒక తిరుగులేని వాస్తవం. అది సంభవిస్తోంది. దాని పర్యవసానాలు పేదలను, సమస్యకు కారణం కానివారిని మరింతగా దారిద్ర్యంలోకి నెట్టి వేస్తున్నాయి. వారు సొంతంగా అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు వీలు కల్పించాలి. ఇందుకు పర్యావరణ పరమైన ఆస్తుల– వర్షపు నీరు సంరక్షణ నుంచి మెరుగైన ఆహార వ్యవస్థల దాకా– సృష్టించడం చాలా ముఖ్యం.

నా వృత్తి జీవితం తొలి సంవత్సరాలలో అనీల్ అగర్వాల్ (డౌన్ టు ఎర్త్ పత్రిక సంస్థాపక సంపాదకుడు)తో కలిసి పని చేశాను. ఆయన నాకు ఎన్నో విషయాలు నేర్పారు. హరిత భవిష్యత్తును నిర్మించుకునేందుకు గ్రామస్తులు కలిసికట్టుగా కృషి చేసిన పల్లెలకు వెళ్లాము. ఉత్తమ పద్ధతులలో అడవుల, జలవనరుల నిర్వహణ స్థానిక జన సముదాయాలకు ఎంతగా మేలు చేస్తుందో నేను ప్రత్యక్షంగా చూశాను. అనీల్, నేనూ చెట్ల పరిరక్షణే కాకుండా ప్రజాస్వామిక పద్ధతులను మరింతగా ప్రగాఢం చేసే మార్గాలపై దృష్టి పెట్టాము. తద్వారా ఉమ్మడి సహజ వనరుల (మన దేశంలోఅడవులు చాలావరకు ప్రభుత్వ విభాగాల యాజమాన్యంలో ఉండగా వాటిని ఉపయోగించుకునేది పేదలు, ముఖ్యంగా మహిళలు)కు పునరుజ్జీవనం కల్పించేందుకు ప్రయత్నించాము.

ఈ ప్రారంభం వాతావరణ మార్పు సవాళ్లను అర్థం చేసుకునేందుకు కూడా నాకు సహాయపడింది. అదే కాలంలో ఒక ప్రతిష్ఠాత్మక అమెరికా పరిశోధనా సంస్థ విడుదల చేసిన పర్యావరణ సంబంధిత సమాచారం ప్రభావంతో పేదప్రజలే ఎక్కువగా భూతాపం పెరుగుదలకు కారకులు అవుతున్నారనే అభిప్రాయానికి ఆ నాటి మన పర్యావరణ మంత్రి వచ్చారు. పశుపోషణ, వరిపైరుసాగు మొదలైన కార్యకలాపాలతో వారు భూతాపాన్ని పెంచుతున్నారని ఆయన భావించారు. పర్యావరణ మంత్రి వైఖరికి ఒక కొండ ప్రాంత రాష్ట్ర ముఖ్యమంత్రి కలవరపడ్డారు ప్రజలు పశువులను పెంచుకోవడాన్ని నిరోధించాలని కేంద్రం పంపిన ఒక సర్క్యులర్ విషయమై ఆయన మాతో చర్చించారు. ఇదెలా సాధ్యమని ఆ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పేద ప్రజలు పోషించే పశువులు ప్రపంచ వాతావరణ వ్యవస్థ విచ్ఛిన్నానికి ఎక్కువగా కారణమవుతున్నాయా అని మేమూ నివ్వెరపోయాము. పర్యావరణ విధ్వంసానికి ఎక్కువగా నష్ట పోతున్నది పేద ప్రజలే అని మాకు మా కృషిలో తెలిసివచ్చింది. అయితే ఇప్పుడు వాతావరణ మార్పునకు పూర్తిగా వారే బాధ్యులని ఘనత వహించిన మన పాలకులు ఎలా భావిస్తున్నారు?

ఈ ప్రశ్నతో మేము మా వాతావరణ పరిశోధనా ప్రస్థానాన్ని ప్రారంభించాం. ఒక స్థానిక అటవీ నిర్వహణకు, ప్రపంచ వాతావరణ నిర్వహణకు మధ్య పెద్ద తేడా లేదన్న వాస్తవాన్ని చాలా త్వరగానే గ్రహించాము. స్థానిక అడవి, ప్రపంచ వాతావరణం రెండూ ఉమ్మడి ఆస్తులే. అన్నిటి కంటే ముఖ్యంగా అవసరమైనది ఒక ఆస్తి హక్కుల చట్రం (సహజ వనరులను ఎలా స్వంతం చేసుకోవాలి, ఎలా ఉపయోగించాలో నిర్వచించే చట్టపరమైన, సామాజిక వ్యవస్థ. ఇందులో వ్యక్తులకు ఆస్తిని కలిగి ఉండటానికి, ఉపయోగించడానికి, బదిలీ చేయడానికి హక్కులు ఉంటాయి). ఇది సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. పేద ప్రజలు కారణమవుతున్న ఉద్గారాలు (జీవనోపాధి వరి సేద్యం, పశు పోషణ నుంచి), సంపన్నుల విలాస జీవితం మూలంగా సంభవిస్తున్న ఉద్గారాలు (కారుల వినియోగం నుంచి) మధ్య తేడాను పరిగణనలోకి తీసుకోవలిసిన అవసరమున్నది. వాతావరణ మార్పు మానవాళి మనుగడకు ముప్పుగా పరిణమించిందన్న సత్యాన్ని ఇప్పుడు అందరూ గుర్తించారు. వాతావరణ మార్పు ఒక తిరుగులేని వాస్తవం. అది సంభవిస్తోంది. దాని పర్యవసానాలు పేదలను– సమస్యకు కారణం కానివారు– మరింతగా దారిద్ర్యంలోకి నెట్టి వేస్తున్నాయి. అభివృద్ధి అనేది సమానంగా ఉండాలంటే ప్రపంచవ్యాప్తంగా పేదలకు అభివృద్ధి హక్కును నిరాకరించ కూడదు. అభివృద్ధి ఫలాలలో వారికి వాటా కల్పించాలి. వారు సొంతంగా అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు వీలు కల్పించాలి. ఇందుకు పర్యావరణ పరమైన ఆస్తుల– వర్షపు నీరు సంరక్షణ నుంచి మెరుగైన ఆహార వ్యవస్థల దాకా – సృష్టించడం చాలా ముఖ్యం.

(సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్ జనరల్, ‘డౌన్ టు ఎర్త్’ సంపాదకురాలు)

శ్రుతిమించుతున్న ట్రంపరితనం!

ప్రస్తుత ప్రపంచ నియమాల పట్ల తనకు గౌరవం బొత్తిగా లేదని డొనాల్డ్ ట్రంప్ నిర్లజ్జగా చాటి చెపుతున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని చర్చలకు పిలిచి అవి ఫలించకపోడంతో ప్రపంచ మీడియా ముందే అతడిని గెంటివేసిన ట్రంప్ తన అమానవీయతకు హద్దు లేదని స్పష్టం చేశారు. ట్రంప్‌ను నిర్భయంగా నీళ్లు నమలకుండా ఎదుర్కొన్న జకదేకవీరుడనే ఖ్యాతి జెలెన్ స్కీని వరించింది. ఇంకొకవైపు ట్రంప్‌కు దాసోహం చెప్పి వచ్చినట్టుగా ప్రధాని మోదీని ఇండియాలోని కొన్ని వర్గాలు ఖండిస్తున్నాయి.

జో బైడెన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా పూర్తి అండదండలు ఇచ్చింది. అమెరికా, యూరప్‌లు జెలెన్ స్కీకి సైనిక ఆర్థిక సహాయాన్ని దండిగా అందించాయి. అది ఉక్రెయిన్ – రష్యా యుద్ధంగా కాకుండా రష్యా – అమెరికా కూటమి మధ్య సమరంగా సాగింది. ఇందులో ఉక్రెయిన్ అప్పుడప్పుడూ అక్కడక్కడా కొద్ది విజయాలు సాధించినప్పటికీ మొత్తం మీద రష్యాదే పైచేయి అయింది. ఆంక్షలు రష్యాను ఏమీ చేయలేకపోయాయి. దీనితో ట్రంప్ యుద్ధానికి తెరదించాలని నిర్ణయించాడు. 2022 ఫిబ్రవరిలో మొదలైన ఉక్రెయిన్ యుద్ధం మూడేళ్లు దాటి కొనసాగుతూ వచ్చింది. యుద్ధం వల్ల ఆహారం, ఇంధనం తదితరాల ధరలు పెరిగిపోయి మానవాళి తీవ్ర అశాంతికి గురి అవుతున్నది. అందుచేత ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన యుద్ధవిరమణ ఘట్టాన్ని స్వహస్తాలతో ఆవిష్కరిస్తున్నాడనే ఖ్యాతి ట్రంప్ ఖాతాలో చేరుతున్నది. ఆయన ఉక్రెయిన్ యుద్ధం నుంచి అమెరికా సేనలను ఉపసంహరించారు. రష్యాపై ఆంక్షల ఉపసంహరణకు చర్యలు చేపట్టారు.

ఒకవైపు యుద్ధంలో ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగిస్తామంటూనే అమెరికా మద్దతు లేకపోతే అభాసుపాలు అవుతామని యూరపు దేశాలూ గ్రహించాయి. అవి సొంత రక్షణ బడ్జెట్లను పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. జెలెన్ స్కీతో కలిసి శాంతి ఒప్పందం ముసాయిదాను సిద్ధం చేసి అమెరికా ముందు ఉంచాలని భావిస్తున్నాయి. అయితే ఆ ప్రతిపాదనను ట్రంప్ గాని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గాని అంగీకరిస్తారా? జెలెన్ స్కీ తాము కోల్పోయిన భూభాగాలను తిరిగి తమకు అప్పగించాలని కోరుతాడు. అంతే కాదు, భవిష్యత్తులో ఉక్రెయిన్ భద్రతకు అమెరికా, యూరప్‌లు హామీ ఇవ్వాలని కూడా జెలెన్ స్కీ అర్థిస్తున్నాడు, నాటోలో సభ్యత్వమూ కావాలంటున్నాడు. అందుకు ట్రంప్ నిరాకరించాడు. అందుచేత అది అయ్యే పని కాదు. ఉక్రెయిన్‌కి సభ్యత్వం ఇచ్చి నాటో తన గుమ్మం వద్ద తిష్ట వేసుకోవడం నచ్చకనే పుతిన్ యుద్ధాన్ని మొదలుపెట్టాడు. తాము ఆక్రమించుకున్న 20శాతం ఉక్రెయిన్ భూభాగంలో అరంగుళమైనా ఇచ్చేది లేదని పుతిన్ తెగేసి చెపుతాడు. పుతిన్ తన మాట కాదనడనే ధీమాలో ట్రంప్ ఉన్నాడు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తాజాగా శాంతి చర్చల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నట్టు, భవిష్యత్తులో అమెరికా మద్దతు కోసం అవసరమైన ఒప్పందంపై సంతకం చేయదలచినట్టు తనకు లేఖ రాశాడని ట్రంప్ తాజాగా పార్లమెంటులో ప్రకటించాడు.

ఉక్రెయిన్ యుద్ధానికి తెర దించడానికి ట్రంప్ సిద్ధం చేసుకున్న శాంతి వ్యూహంలో రెండు భాగాలున్నాయి. ఉక్రెయిన్‌లోని అత్యంత అరుదైన ఖనిజాలను తవ్వి తీసుకుపోవడానికి జెలెన్ స్కీ సమ్మతి తీసుకుంటూ ఒప్పందాన్ని కుదుర్చుకోడం అందులో ఒకటి. తాను ఆక్రమించుకున్న ఉక్రెయిన్ భూభాగాల్లోని విలువైన ఖనిజాలను తవ్వి తీయడానికి కూడా అమెరికాను అనుమతిస్తానని పుతిన్ ప్రకటించాడు. ప్రపంచంలో అత్యంత అరుదైన ఖనిజాల్లో 5 శాతం మేరకు ఉక్రెయిన్‌లోనే ఉన్నాయి. ఎలక్ట్రిక్ కార్లు తదితర విద్యుత్ వాహనాల బ్యాటరీల్లో ఉపయోగించే గ్రాఫైట్ నిల్వలు 19 మిలియన్ టన్నుల వరకు ఉన్నాయి. ఇవి భారీగా ఉన్న అయిదు దేశాల్లో ఉక్రెయిన్ ఒకటి. విమానాలు, విద్యుత్ కేంద్రాల వంటి నిర్మాణాల్లో ఉపయోగించే టైటానియం; బ్యాటరీల తయారీలో కీలక ముడిసరకు లిథియం; అణు ఆయుధాలు, రియాక్టర్లలో ఉపయోగించే బెరిల్లియం, యురేనియం నిక్షేపాలు ఉక్రెయిన్‌లో ఉన్నాయి. అణ్వాయుధాలు, విండ్ టర్బైన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర ఆధునిక సాధనాల్లో ఉపయోగించే 17 అపురూప ఖనిజాల నిల్వలు అక్కడ ఉన్నాయి. ఈ ఖనిజాల సంపదలో 75 శాతంతో చైనా ప్రపంచాధిపత్యాన్ని వహించి ఉంది. దానిని దెబ్బతీయడం కోసం ఉక్రెయిన్‌పై ట్రంప్ కన్నేశాడు. వాస్తవానికి రష్యాను జయించడానికి ఉక్రెయిన్‌ను అడ్డం పెట్టుకుని అమెరికా, యూరప్‌లు జెలెన్ స్కీకి సైన్యాన్ని, ఆయుధాలను సరఫరా చేశాయి. వాటిని అప్పుగా ఇవ్వలేదు. కానీ ఇప్పుడు ట్రంప్ దాన్ని అప్పు ఖాతాగా రాసి ఉక్రెయిన్ ఖనిజాలను దోచుకోదలచుకున్నట్టు అర్థమవుతున్నది.



ట్రంప్ ఒకవైపు అమెరికాను అగ్రరాజ్యం అన్న బాధ్యత నుంచి తప్పించదలిచాడు. అదే సమయంలో తన సుంకాల బీభత్సానికి దేశ దేశాలు తలవంచేలా చేయదలిచాడు. కలిసి నడవడం కంటే, ప్రపంచ చుక్కానిగా ఉండడం కంటే, స్వప్రయోజనాలే ప్రధానంగా అడుగులు వేయాలని ట్రంప్ అమెరికా ఆశిస్తున్నది.

ట్రంప్ హయాంలో అమెరికా ప్రపంచ ప్రజాస్వామ్య గురువు పాత్ర నుంచి తప్పుకుంటున్నదా అన్నది నేటి కీలక ప్రశ్న. అంతర్జాతీయంగా కరడుగట్టిన సామ్రాజ్యవాదిగా, నియంతగా ఉన్నప్పటికీ దేశీయంగా ప్రజాస్వామ్య మర్యాదలు పాటిస్తూ వచ్చిన అమెరికా ఇప్పుడు దానిని కూడా వదులుకుంటున్నది. అక్రమ వలసల పేరుతో విదేశీయులను తరిమేయడం, కనీసావసర ఖర్చుల కోసం క్యాంపస్ బైట చిన్నాచితకా ఉద్యోగాలు చేసుకుంటూ వచ్చిన విదేశీ విద్యార్థులకు ఆ సౌకర్యాన్ని సైతం తొలగించడం ట్రంప్ అమెరికా దిగజారుడుతనాన్ని చాటుతున్నది. ట్రంప్‌ను ఎన్నుకున్న మెజారిటీ ఓటర్లు అమెరికా తన ధనాన్ని అంతర్జాతీయ కర్తవ్యాల కింద దుర్వినియోగం చేస్తున్నదనే ట్రంప్ ప్రచారాన్ని నమ్మి ఆయనకు ఓట్లు వేశారు. ట్రంప్ ఆధిపత్యం తాత్కాలికమే కావచ్చు, అమెరికన్ ఓటర్లలోని తిరోగమన ధోరణి ఒకంతట పోయేది కాదు.

1569				0.44	శిరసనంబేడు పాలిని (వెంకటేష్ రెడ్డి)	428	432	424	182	
1570				1.2	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	428	432	424	182	
1571	430	1.75	పట్టా	0.05	పొన్నాతి చలపతిరావు (రామయ్య)	429	431	424	432	
1572				0.115	బెజ్జూరు భాను కిరణాకర్ రెడ్డి (రాధా క్రిష్ణా రెడ్డి)	429	431	424	432	
1573				0.69	మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	429	431	424	432	
1574				0.7	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	429	431	424	432	
1575				0.195	ఇతరులు	429	431	424	432	
1576	431	5.05	పట్టా	5.05	పొన్నాతి చలపతిరావు (రామయ్య)	430	435	473	433	
1577					ఆవుల జయమ్మ (జయరామయ్య)	430	435	473	433	
1578					బెజ్జూరు భాను కిరణాకర్ రెడ్డి (రాధా క్రిష్ణా రెడ్డి)	430	435	473	433	
1579					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	430	435	473	433	
1580					ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	430	435	473	433	
1581					ఇతరులు	430	435	473	433	
1582	432	2.33	పట్టా	0.62	లింగారెడ్డి రామప్రసాద్	429	433	431	434-1	
1583				1.165	శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	429	433	431	434-1	
1584				0.545	బెజ్జూరు ప్రభాకర్ రెడ్డి (రాధా క్రిష్ణా రెడ్డి)	429	433	431	434-1	
1585	433	3.92	పట్టా	3.92	మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	432	435	431	434-1	
1586				1.61	పింక్ బ్రైట్ ఆక్వా ఫార్మ్ (మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ కుమార్)	481	513	512	480	
1587	441	6.75	పట్టా	1	ప్రళయకావేరి ఈశ్వరయ్య (తిరుపాలు)	481	513	512	480	
1588				1	ప్రళయకావేరి పార్వతయ్య (తిరుపాలు)	481	513	512	480	
1589				1	ప్రళయకావేరి ప్రసాద్ (తిరుపాలు)	481	513	512	480	
1590				0.14	మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	481	513	512	480	
1591				1	కాటంగారి సుజాత (వెంకటేశ్వర్లు)	481	513	512	480	
1592				1	యల్లంగారి రమణమ్మ (రాజారావు)	481	513	512	480	
1593	444	10.39	పట్టా	10.39	శిరసంబేడు వెంకటేష్ రెడ్డి (సిద్దా రెడ్డి)	445	440	517	480	
1594					వాయిల వెంకటేశ్వర్లు (పెదపోలయ్య)	445	440	517	480	
1595	445	4.10	పట్టా	1.11	వాయిల వెంకటరమణయ్య (వెంకటేశ్వర్లు)	447	444	516	446	
1596				1	పోతిరెడ్డి శారదమ్మ (సుబ్బారెడ్డి)	447	444	516	446	
1597				0.74	వాయిల వెంకటరమణయ్య (వెంకటేశ్వర్లు)	447	444	516	446	
1598				0.75	పోతిరెడ్డి శారదమ్మ (సుబ్బారెడ్డి)	447	444	516	446	
1599				0.18	వాయిల వెంకటరమణయ్య (వెంకటేశ్వర్లు)	447	444	516	446	
1600				0.32	వాయిల శివాజీ (వెంకటేశ్వర్లు)	447	444	516	446	
1601				0	ఇతరులు	447	444	516	446	
1602	446	4.46	పట్టా	1.11	ఆవుల మల్లికార్జున (తిరుపాలు)	448	445	447	514	
1603				1.12	యల్లంగారి శ్రీనివాసరావు (జాలయ్య)	448	445	447	514	
1604				2.23	వాయిల శివాజీ (వెంకటేశ్వర్లు)	448	445	447	514	
1605	448	2.95	పట్టా	2.95	యల్లంగారి శ్రీనివాసరావు (జాలయ్య)	449	447	515	513	
1606					గాదిరెడ్డి చిన్నరామలింగం (రామలింగయ్య)	449	447	515	513	
1607					ఇతరులు	449	447	515	513	
1608					ఆవుల మల్లికార్జున (తిరుపాలు)	449	447	515	513	
1609					ఇతరులు	449	447	515	513	
1610	449	4.73	పట్టా	1	వాయిల అంకయ్య (లక్ష్మయ్య)	512	448	515	513	
1611				1	వాయిల పోలిరెడ్డి (లేట్ పోలయ్య)	512	448	515	513	
1612				0.92	వావిళ్ళ లలితమ్మ (రమణయ్య)	512	448	515	513	
1613				1.81	యల్లంగారి శ్రీనివాసరావు (జాలయ్య)	512	448	515	513	
1614	465	5.53	చుక్కల భూమి	5.53	మద్రి చిన్నరామలింగం	464	466	492	460	
1615	466	7.10	చుక్కల భూమి	7.1	మంగలపూడి శేషారెడ్డి	465	467	491	459	
1616	467	5.63	చుక్కల భూమి	2.67	తిక్కవరపు క్రిష్ణారెడ్డి	459	468	490	399-1	
1617				2.96	తిక్కవరపు వర్ధనమ్మ (శివరామిరెడ్డి)	459	468	490	399-1	
1618	468	6.70	చుక్కల భూమి	1.68	చల్లా చిన్నకొండయ్య (పెద కొండయ్య)	467	456	489	458	
1619				3.35	చల్లా చిన్నకొండయ్య (పెద కొండయ్య)	467	456	489	458	
1620				1.67	చల్లా చిన్నకొండయ్య (పెద కొండయ్య)	467	456	489	458	
1621	469	8.59	చుక్కల భూమి	8.59	ఇతరులు	468	470	488	453	
1622	472	7.69	చుక్కల భూమి	7.69	మారంరెడ్డి శ్రీనిఖిత్ రెడ్డి (శ్రీధర్)	471	473	484	452	
1623	473	10.93	చుక్కల భూమి	5.465	మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	472	415	483	450	
1624				5.465	మారంరెడ్డి శ్రీనిఖిత్ రెడ్డి (శ్రీధర్)	472	415	483	450	
1625	474	2.88	చుక్కల భూమి	1.535	మద్రి మాధవరావు (సుబ్బులు)	473	416	482	415	
1626				0.41	పింక్ బ్రైట్ ఆక్వా ఫార్మ్ (మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ కుమార్)	473	416	482	415	
1627				0.935	మద్రి మిధిచక్రవర్తి (వెంకటేశ్వర్లు)	473	416	482	415	
1628	475	9.31	చుక్కల భూమి	3.67	గొతుగట్టు పోలయ్య (చంద్రయ్య)	422	476	478	431	
1629					పొన్నాతి ఆంజనేయులు (పాపయ్య)	422	476	478	431	
1630					ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	422	476	478	431	
1631					కేతి రెడ్డి శేషాద్రిరెడ్డి	422	476	478	431	
1632					ప్రభుత్వం (ప్రభుత్వం)	422	476	478	431	
1633					అనాదీనం (అనాదీనం)	422	476	478	431	
1634					రెబ్బూరు నరసింహం (సిమ్మిద్రాలు)	422	476	478	431	
1635					ప్రభుత్వం (ప్రభుత్వం)	422	476	478	431	
1636					ప్రభుత్వం (ప్రభుత్వం)	422	476	478	431	
1637					గొతుగట్టు రమణమ్మ	422	476	478	431	
1638	481	7.85	చుక్కల భూమి	7.85	శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1639					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1640					యల్లంగారి సృజన (ప్రసాద్)	482	441	511	417	
1641					వాయల నాగరాజా (సుబ్బులు)	482	441	511	417	
1642					వాయల రవి (సుబ్బులు)	482	441	511	417	
1643					ఆవుల నవీన్ (జయరామయ్య)	482	441	511	417	
1644					కొండూరు మంగమ్మ (అబీ)	482	441	511	417	
1645					ఆవుల హరి (జయరామయ్య)	482	441	511	417	
1646					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1647					కొండూరు మంగమ్మ (అబీ)	482	441	511	417	
1648					ఆవుల హరి (జయరామయ్య)	482	441	511	417	
1649					ఆవుల నవీన్ (జయరామయ్య)	482	441	511	417	
1650					కొండూరు ధనలక్ష్మి (నరసింహం)	482	441	511	417	
1651					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1652					ఆవుల సుజాత (ఏడుకొండలు)	482	441	511	417	
1653					కొండూరు ధనలక్ష్మి (నరసింహం)	482	441	511	417	
1654					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1655					బాస్సెమ్ గారి మంగమ్మ (రాములయ్య)	482	441	511	417	
1656					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1657					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1658					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1659					యల్లంగారి యానాది (వెంకటేశ్వర్లు)	482	441	511	417	
1660					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1661					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1662					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	482	441	511	417	
1663					యల్లంగారి యానాది (వెంకటేశ్వర్లు)	482	441	511	417	
1664	482	11.07	చుక్కల భూమి	0.79	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	483	481	508	474	
1665				0.465	మద్రి మాధవరావు (సుబ్బులు)	483	481	508	474	
1666				0.69	శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	483	481	508	474	
1667				1.065	మద్రి మిధిచక్రవర్తి (వెంకటేశ్వర్లు)	483	481	508	474	
1668				1.3	శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	483	481	508	474	
1669				6.76	మారంరెడ్డి శ్రీనిఖిత్ రెడ్డి (శ్రీధర్)	483	481	508	474	
1670	483	8.79	చుక్కల భూమి	8.79	మారంరెడ్డి శ్రీనిఖిత్ రెడ్డి (శ్రీధర్)	484	482	507	473	
1671	484	10.77	చుక్కల భూమి	10.77	సన్నిబోయిన జాలయ్య (కొండయ్య)	485	483	505	472	
1672					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	485	483	505	472	
1673					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	485	483	505	472	
1674					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1675					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1676					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1677					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1678					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1679					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1680					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1681					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1682					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1683					సన్నిబోయిన క్రిష్ణమాలకొండయ్య (పేరయ్య)	485	483	505	472	
1684					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1685					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1686					మారంరెడ్డి సాయిశ్రీజిత్ రెడ్డి (శ్రీధర్)	485	483	505	472	
1687					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	485	483	505	472	
1688					శ్రీ లాస్య ప్రియ టెక్నో పార్క్ (శ్రీధర్ మారంరెడ్డి)	485	483	505	472	
1689	485	10.63	చుక్కల భూమి	3.5	మద్రి ఈశ్వరయ్య (చెంచురామయ్య)	486	484	504	472	
1690				3.57	మద్రి రవణమ్మ (వెంకటస్వామి)	486	484	504	472	
1691				3.56	మద్రి వెంకట సుబ్బయ్య (సుబ్బయ్య)	486	484	504	472	
1692	486	11.73	చుక్కల భూమి	0.89	మద్రి చెంచురామయ్య (సుబ్బారావు)	487	485	504	470	
1693				0.89	మద్రి నాగేశ్వరరావు (సుబ్బారావు)	487	485	504	470	
1694				1.28	మద్రి రవణమ్మ (వెంకటస్వామి)	487	485	504	470	
1695				5.17	ఇతరులు	487	485	504	470	
1696				3.5	ఇతరులు	487	485	504	470	
1697	487	9.26	చుక్కల భూమి	0.02	పొన్నాతి సరోజనమ్మ (రామమ్మ)	488	486	503	469	
1698				1	పొన్నాతి సరోజనమ్మ (రామమ్మ)	488	486	503	469	
1699				0.31	పొన్నాతి సరోజనమ్మ (రామమ్మ)	488	486	503	469	
1700				4.93	పోతిరెడ్డి వసిల్ కుమార్ రెడ్డి (సుబ్బారెడ్డి)	488	486	503	469	
1701				1	మద్రి శేఖర్ (ఏడుకొండలరావు)	488	486	503	469	
1702				0.5	పొన్నాతి చలపతి రావు (రామయ్య)	488	486	503	469	
1703				1.5	మద్రి పార్వతి (ముంగర సాయి శివప్రసాద్)	488	486	503	469	
1704	488	10.29	చుక్కల భూమి	5.08	ఇతరులు	501	487	503	469	
1705				3.43	భాను కిరణాకర్ రెడ్డి (రాధా క్రిష్ణా రెడ్డి)	501	487	503	469	
1706				1.78	ఇతరులు	501	487	503	469	

(మిగతా 13వ పేజీలో)

తమిళనాడు బడ్జెట్‌లో ₹మాయం



(మొదటి పేజీ తరువాయి)

ముదిరింది. జాతీయ విద్యావిధానంలో భాగంగా త్రిభాష విధానాన్ని ప్రవేశపెడుతూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్టాలిన్ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. త్రిభాషల్లో హిందీని గుర్తించబోమని తేల్చిచెబుతోంది. తాజా నిర్ణయంపై గురువారం సీఎం స్టాలిన్ తన 'ఎక్స్' ఖాతాలో స్పందించారు. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనాలు అందేలా తమిళనాడు రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం కోసమే తాజా మార్పు చేసినట్టు ఆయన చెప్పారు. ద్రవిడియన్ నమూనా, టీఎన్‌బడ్జెట్ 2025 అనే హ్యాష్‌ట్యాగ్‌ను దానికి జోడించారు. రూపే లోగోను తాము తిరస్కరించలేదని, మాతృభాష తమిళానికి తగిన ప్రోత్సాహం మాత్రమే అందిస్తున్నామని అధికారిక డీఎంకే ప్రతినిధి ఎ.శరణవన్ వివరణ ఇచ్చారు. బడ్జెట్ లోగోలో హిందీని తొలగించిన విషయం సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అవుతోంది. ఈ చర్యను ఆ రాష్ట్ర బీజేపీ శాఖ అధ్యక్షుడు అన్నామలై తీవ్రంగా ఖండించారు. ఓ తమిళుడు.. అది కూడా డీఎంకే మాజీ ఎమ్మెల్యే కుమారుడైన ఉదయకుమార్ రూపొందించిన రూపే చిహ్నాన్ని తొలగించడం గర్హనీయమన్నారు. ఆ చిహ్నాన్ని బడ్జెట్ లోగో నుంచి తొలగించడం సీఎం స్టాలిన్ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. దేశం దృష్టిలో తమిళులను అపహాస్యం పాలు చేశారంటూ స్టాలిన్‌పై మండిపడ్డారు. బీజేపీ ఐటీ జాతీయ విభాగం అధ్యక్షుడు అమిత్ మాలవీయా కూడా స్టాలిన్ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. పిచ్చి చేష్టలు మానాలని, రాష్ట్ర హక్కులు పేరిట ప్రజలను రెచ్చగొట్టవద్దు అని స్టాలిన్‌కు ఏఐడీఎంకే ప్రతినిధి కోవై సత్యన్ సూచించారు.

అది ప్రభుత్వ ఇష్టం: రూపే రూపశిల్పి

రూపే చిహ్నం రూపశిల్పి ఉదయకుమార్ ధర్మలింగం ఐఐటీ గువాహటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. తాజా వివాదంపై స్పందించేందుకు ఆయన నిరాకరించారు. డీఎంకే నాయకుడు తన తండ్రి కావడానికీ, రూపే లోగో రూపకల్పనకూ ఎటువంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. అది కేవలం కాకతాళీయమని పేర్కొన్నారు. "రూపే ఆకృతిని మార్చి, దాని స్థానంలో సొంత ఏర్పాటు చేసుకోవాలని తమిళనాడు ప్రభుత్వం హఠాత్తుగా నిర్ణయం తీసుకుంది. అది పూర్తిగా ప్రభుత్వ ఇష్టం. దీనిపై నేను స్పందించడానికి ఏమీ లేదు." అని ఉదయకుమార్ తెలిపారు. వృద్ధుడైన తన తండ్రి ప్రస్తుతం గ్రామంలో సుఖంగా జీవిస్తున్నారని చెప్పారు. కాగా, ధర్మలింగం 1971 నుంచి డీఎంకేలో పనిచేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు.

ఉత్తరాదివారే అనాగరికులు

మంత్రి దురైమురుగన్

చెన్నై, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాదికి చెందినవారే అనాగరికులని, బహుభర్తృత్వం పాటిస్తారని, కంపుకొట్టే నాగరికత వారిదేనంటూ డీఎంకే ప్రధాన కార్యదర్శి, తమిళనాడు సీనియర్ మంత్రి దురైమురుగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడు ఎంపీలను అనాగరికులను విమర్శించడాన్ని ఖండిస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన సభలు జరిగాయి. ఈ నేపథ్యంలో వేలూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న దురైమురుగన్ మాట్లాడుతూ.. వివాదాస్పద వ్యాఖ్యలెన్నో చేశారు. "తమిళనాట ఒకరికి ఒకతే అనే రీతిలో ఏకపత్నీ విధానం ప్రాచీన కాలం నుంచే అమలులో ఉంది. ఉత్తరాదిలో అలా కాకుండా ఐదుగురు లేదా పదిమంది కలిసి ఓ యువతిని పెళ్లాడే విధానం ఉంది. ఒకరు పోయినా మరొకరు పెనిమిటిగా ఉంటారు. ఇలాంటి కంపుకొట్టే నాగరికత వారిది" అంటూ వ్యాఖ్యానించారు.

సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యం

న్యూఢిల్లీ, మార్చి 13: దాదాపు తొమ్మిది నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో ఉంటున్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమికి తిరిగి రావడం మరింత ఆలస్యం కానుంది. సునీతతోపాటు ఐఎస్ఎస్‌లో ఉన్న బచ్ విల్మోర్‌ను భూమికి తీసుకొచ్చేందుకు నాసా, స్పేస్‌ఎక్స్ గురువారం తలపెట్టిన క్రూ-10 మిషన్ సాంకేతిక సమస్యల వల్ల వాయిదా పడింది. ఈ ప్రయోగంలో భాగంగా నాసాకు చెందిన కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ రాకెట్ సాయంతో డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్‌ను ఐఎస్ఎస్‌కు పంపాలని అనుకున్నారు. ఈ స్పేస్ క్రాఫ్ట్‌లో బయలుదేరిన నలుగురు వ్యోగాములు సునీత, విల్మోర్ స్థానంలో ఐఎస్ఎస్‌లో బాధ్యతలు చేపడతారు. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం మార్చి 19న సునీత, విల్మోర్ అదే స్పేస్‌క్రాఫ్ట్‌లో భూమికి తిరుగుప్రయాణం కావాల్సి ఉంది. కానీ, సాంకేతిక సమస్యలు, డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ ప్రయాణించే మార్గంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులవల్ల గురువారం తలపెట్టిన ప్రయోగం ఆఖరి నిమిషంలో వాయిదా పడింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం నాలుగు గంటల 33 నిమిషాలకు క్రూ-10 ప్రయోగాన్ని మరోసారి చేపట్టాలని నాసా, స్పేస్‌ఎక్స్ నిర్ణయించాయి.

చంద్రబాబుతో సతీశ్‌రెడ్డి భేటీ

- రక్షణ రంగ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై ప్రజెంటేషన్
- పెట్టుబడిదారులకు స్వాగతం పలుకుతామన్న సీఎం

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి, ప్రధానంగా రక్షణ రంగ పరిశ్రమలు నెలకొల్పడా



నికి ఉన్న అవకాశాలు... వీటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో డీఆర్‌డీఓ మాజీ ఛైర్మన్ జీ సతీశ్‌రెడ్డి వివరించారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ప్రస్తుతం అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న ఆయన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేస్తున్నారు. గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి వచ్చి సతీశ్‌రెడ్డి, సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారు. 'ప్రస్తుతం 50 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు సహకారం అందిస్తాం. దానికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం కూడా కావాలి' అని సతీశ్‌రెడ్డి, సీఎంను కోరారు. ఆయన అభ్యర్థనపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. 'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు ముందుకు వచ్చినా స్వాగతిస్తాం. పారిశ్రామికవేత్తలకు సత్వర అనుమతులతో సహా అవసరమైన మౌలిక సదుపాయాలు, భూ కేటాయింపులు చేస్తాం' అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విజయవాడ, అమలాపురం ఎంపీలు కేశినేని శివనాథ్ (చిన్ని), గంటి హరీశ్ పాల్గొన్నారు. అంతకుముందు విజయవాడ ఎంపీ కార్యాలయంలో దాదాపు 50 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో సతీశ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పరిశ్రమలు నెలకొల్పడానికి ఉన్న అనుకూలతలపై చర్చించారు.

నాగంగారూ.. ఎలా ఉన్నారు?

- జనార్దన్ రెడ్డికి బాబు ఆప్యాయ పలకరింపు
- సీఎంతో తెలంగాణ సీనియర్ నేత భేటీ
- 'ఓబుళాపురం' కేసులో బెజవాడ కోర్టుకు నాగం

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన తెలంగాణ సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి.. సీఎం చంద్రబాబును కలిశారు. ఓబుళాపురం మైనింగ్ కేసు తుది తీర్పు ఉండటంతో గురువారం విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం వచ్చారు. అనంతరం అసెంబ్లీకి చేరుకుని చంద్రబాబుతో భేటీ అయ్యారు. చాలాకాలం తర్వాత తనను కలిసిన నాగంను చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. తన సీట్లో నుంచి లేచి ఆయన్ను ఆహ్వానించారు. 'నాగం గారూ ఎలా ఉన్నారు.. ఆరోగ్యం ఎలా ఉంది' అంటూ ఆప్యాయంగా పరామర్శించారు. తాము కలసి చాలా రోజులైందని గుర్తు చేస్తూ, పిల్లలు ఎలా ఉన్నారంటూ ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఓబులాపురం మైనింగ్ విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ వచ్చానని నాగం తెలిపారు. ఈ కేసులను సుదీర్ఘకాలం తర్వాత కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 20 నిమిషాల పాటు భేటీ అయిన ఇద్దరు నేతలు పాత ఘటనలను గుర్తు చేసుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని, పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవారని సీఎం గుర్తు చేసుకున్నారు. 4వ సారి బాబును సీఎం గా చూడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం అన్నారు.



సీఎం చంద్రబాబుతో నాగం జనార్దన్ రెడ్డి కరచాలనం

రాయితీతో ఉద్యాన రైతులకు ఆటోమేషన్ యూనిట్లు

- ఉద్యాన శాఖ డైరెక్టర్ వెల్లడి

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సూక్ష్మ సేద్యంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీతో పండ్ల తోటలకు ఆటోమేషన్ విధానాన్ని తీసుకురానున్నట్లు ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. గురువారం గుంటూరులోని ఉద్యానశాఖ డైరెక్టరేట్‌లో సూక్ష్మసేద్యంలో ఆటోమేషన్ విధానం కార్యాచరణపై తొలి సమావేశం నిర్వహించారు. డైరెక్టర్ మాట్లాడుతూ ఆటోమేషన్ యూనిట్ల ఏర్పాటుతో ఉద్యాన రైతులకు మేలైన ఫలితాలు వస్తాయన్నారు. పూర్తి రాయితీతో ఒక్కో యూనిట్‌ను రూ.40 వేలతో ఏర్పాటు చేస్తామని, అదనపు పరికరాల కోసం లబ్ధిదారులు డబ్బు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా తోటలకు ఎరువులు, సూక్ష్మపోషకాలు, నీటి తడులు వంటి ఇతర సేవలు ఆటోమేషన్ విధానంలో ఉంటాయని చెప్పారు. సౌరశక్తితో రైతుల పొలాల వద్దే వీటిని ఏర్పాటు చేస్తామని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర్లు వివరించారు.

త్వరలో బీజీ-2 రకం పత్తి: అగ్రి డైరెక్టర్

పత్తి ఎగుమతులకు అవకాశం, మంచి నాణ్యమైన పొడవు పింజ గల బీజీ-2 (బోల్ గార్డ్) పత్తి రకాన్ని త్వరలో రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు. పత్తి సాగులో సవాళ్లపై గురువారం విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ గులాబీ పురుగు వల్ల దిగుబడి తగ్గి, ధరల ఆటుపోట్లతో పత్తి సాగు విస్తీర్ణం తగ్గుతోందన్నారు. గత పదేళ్లలో సరాసరి దిగుబడి హెక్టారుకు 8 క్వింటాళ్ల నుంచి 4 క్వింటాళ్లకు పడిపోయిందని చెప్పారు.

(12వ పేజీ తరువాయి)

1707	493	8.66	చుక్కల భూమి	8.66	కుండా రామచంద్రారెడ్డి (తోటా రెడ్డి)	494	492	496	464	
1708	494	5.61	చుక్కల భూమి	1.87	పొన్నాతి శంకరయ్య (వీరయ్య)	494	493	495	463	
1709				1.87	పొన్నాతి చలపతిరావు (రామయ్య)	494	493	495	463	
1710				1.24	పొన్నాతి శేషయ్య	494	493	495	463	
1711				0.63	పొన్నాతి శేషయ్య	494	493	495	463	
1712	495	4.05	చుక్కల భూమి	4.05	పొన్నాతి శంకరయ్య (వీరయ్య)	494	498	బే ఆఫ్ బెంగాల్	496	
1713					పొన్నాతి చలపతిరావు (రామయ్య)	494	498	బే ఆఫ్ బెంగాల్	496	
1714					పొన్నాతి పెదవీరయ్య	494	498	బే ఆఫ్ బెంగాల్	496	
1715					పొన్నాతి శేషయ్య	494	498	బే ఆఫ్ బెంగాల్	496	
1716	496	3.05	చుక్కల భూమి	3.05	కతిరెడ్డి శేషారెడ్డి	494	497	495	493	
1717	497	5.59	చుక్కల భూమి	5.59	మారంరెడ్డి వెంకారెడ్డి (లేట్ సుబ్బారెడ్డి)	496	499	498	492	
1718	498	5.71	చుక్కల భూమి	5.71	చింతనబోయిన కోటయ్య (పోలయ్య)	495	502	బే ఆఫ్ బెంగాల్	497	
1719	499	6.37	చుక్కల భూమి	6.37	పొన్నాతి శేషయ్య (సుబ్బయ్య)	497	500	498	491	
1720	500	6.16	చుక్కల భూమి	3	పొన్నాతి శంకరయ్య (వీరయ్య)	499	501	502	490	
1721				3.01	పొన్నాతి చలపతిరావు (రామయ్య)	499	501	502	490	
1722				0.15	పెదూరు కొండయ్య	499	501	502	490	
1723	501	5.71	చుక్కల భూమి	5.71	కతిరెడ్డి శేషారెడ్డి	500	488	502	489	
1724	502	5.02	చుక్కల భూమి	1.36	గోళ్ళమూడి ఆదిరెడ్డి	498	503	బే ఆఫ్ బెంగాల్	500	
1725				1.66	గోళ్ళమూడి ఆదిరెడ్డి	498	503	బే ఆఫ్ బెంగాల్	500	
1726				2	గోళ్ళమూడి ఆదిరెడ్డి	498	503	బే ఆఫ్ బెంగాల్	500	
1727	503	5.55	చుక్కల భూమి	1.67	గోళ్ళమూడి గోపాల్ రెడ్డి	502	504	బే ఆఫ్ బెంగాల్	488	
1728				0.78	బెబూరు భాను కిరణ్‌కర్ రెడ్డి (రాధా కృష్ణా రెడ్డి)	502	504	బే ఆఫ్ బెంగాల్	488	
1729				0.78	బెబూరు భాను కిరణ్‌కర్ రెడ్డి (రాధా కృష్ణా రెడ్డి)	502	504	బే ఆఫ్ బెంగాల్	488	
1730				2.32	పొన్నాతి చలపతి రావు (రామయ్య)	502	504	బే ఆఫ్ బెంగాల్	488	
1731	504	3.57	చుక్కల భూమి	3.57	పొన్నాతి సరోజనమ్మ (రామయ్య)	503	505	బే ఆఫ్ బెంగాల్	486	
1732					పాతిరెడ్డి వినీల్ కుమార్ రెడ్డి (సుబ్బారెడ్డి)	503	505	బే ఆఫ్ బెంగాల్	486	
1733					పొన్నాతి చలపతి రావు (రామయ్య)	503	505	బే ఆఫ్ బెంగాల్	486	
1734					శిరసనంబేడు వెంకటేష్ రెడ్డి (సిద్ధారెడ్డి)	503	505	బే ఆఫ్ బెంగాల్	486	
1735	505	2.75	చుక్కల భూమి	2.75	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	504	506	బే ఆఫ్ బెంగాల్	484	
1736	506	3.70	చుక్కల భూమి	3.7	మారంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (శ్రీధర్)	505	509	బే ఆఫ్ బెంగాల్	507	
1737	507	7.09	చుక్కల భూమి	0.36	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	484	508	506	483	
1738				6.37	మారంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (శ్రీధర్)	484	508	506	483	
1739				0.36	బెబూరు సుధాకర్ రెడ్డి (రాధా కృష్ణా రెడ్డి)	484	508	506	483	
1740	508	11.06	చుక్కల భూమి	11.06	మారంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (శ్రీధర్)	507	510	509	482	
1741	509	6.15	చుక్కల భూమి	3.47	మద్రి శేషమ్మ (పోలమ్మ)	506	510	బే ఆఫ్ బెంగాల్	508	
1742					పాతిరెడ్డి వినీల్ కుమార్ రెడ్డి (సుబ్బారెడ్డి)	506	510	బే ఆఫ్ బెంగాల్	508	
1743					శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	506	510	బే ఆఫ్ బెంగాల్	508	
1744					బెబూరు సుధాకర్ రెడ్డి (రాధా కృష్ణా రెడ్డి)	506	510	బే ఆఫ్ బెంగాల్	508	
1745					ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	506	510	బే ఆఫ్ బెంగాల్	508	
1746	510	10.17	చుక్కల భూమి	1.56	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1747				1.8	కొండూరి వెంకటేశ్వర్లు (వెంకటేశ్వర్లు)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1748				0.2	యల్లంగారి యానాది (వెంకటేశ్వర్లు)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1749				0.33	యల్లంగారి సృజన (ప్రసాద్)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1750				0.34	వాయల నాగరాజు (సుబ్బులు)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1751				0.34	వాయల రవి (సుబ్బులు)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1752				1.51	మారంరెడ్డి వెంకటరామిరెడ్డి (సుబ్బారెడ్డి)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1753				1.59	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1754				1.2	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1755				1.3	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	508	449	బే ఆఫ్ బెంగాల్	511	
1756	511	8.06	చుక్కల భూమి	0.81	యల్లంగారి సృజన (ప్రసాద్)	508	512	510	481	
1757				0.81	వాయల నాగరాజు (సుబ్బులు)	508	512	510	481	
1758				0.81	వాయల రవి (సుబ్బులు)	508	512	510	481	
1759				1.2	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	508	512	510	481	
1760				0.86	జాస్తిమ్ గారి మంగమ్మ (రాములయ్య)	508	512	510	481	
1761				3.14	యల్లంగారి యానాది (వెంకటేశ్వర్లు)	508	512	510	481	
1762				0.13	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	508	512	510	481	
1763				0.3	జాస్తిమ్ గారి మంగమ్మ (రాములయ్య)	508	512	510	481	
1764	512	5.73	పట్టా	5.73	మారంరెడ్డి వెంకారెడ్డి (లేట్ సుబ్బారెడ్డి)	511	513	510	441	
1765	513	10.10	చుక్కల భూమి	10.1	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	441	514	449	478	
1766					పాతిరెడ్డి వినీల్ కుమార్ రెడ్డి (సుబ్బారెడ్డి)	441	514	449	478	
1767					వింకో వైట్ ఆక్వా ఫార్మ్ (మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ కుమార్)	441	514	449	478	
1768					గంగన్నగారి గోవిందమ్మ (రాము)	441	514	449	478	
1769					ప్రళయకావేరి యాదగిరి (యాదగిరి)	441	514	449	478	
1770					నాగన్నగారి అంకమ్మ (నరసింహ)	441	514	449	478	
1771	514	5.69	చుక్కల భూమి	0.14	ప్రళయకావేరి సోమయ్య	513	440	446	479	
1772				0.37	పొన్నాడి శివమ్మ (సుబ్బరాయుడు)	513	440	446	479	
1773				0.41	దాపల శివాజీ (స్వాములు)	513	440	446	479	
1774				0.41	దాపల వెంకట్రావు (స్వాములు)	513	440	446	479	
1775				0.04	కాటంగారి సుబ్బయ్య	513	440	446	479	
1776				0.32	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	513	440	446	479	
1777				0.33	పొన్నాడి శివమ్మ (సుబ్బరాయుడు)	513	440	446	479	
1778				0.39	దాపల శివాజీ (స్వాములు)	513	440	446	479	
1779				0.39	దాపల వెంకట్రావు (స్వాములు)	513	440	446	479	
1780				0.24	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	513	440	446	479	
1781				0.19	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	513	440	446	479	
1782				1	కుర్రా శ్రీను (వెంకటేశ్వర్లు)	513	440	446	479	
1783				0.04	యల్లంగారి సుబ్బయ్య	513	440	446	479	
1784				0.12	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	513	440	446	479	
1785				1.3	ప్రళయకావేరి బాబూరావు (శేషాద్రి)	513	440	446	479	
1786	515	1.16	చుక్కల భూమి	1.16	ఇసనక హరికృష్ణ (వెంకయ్య)	510	447	బే ఆఫ్ బెంగాల్	449	
1787	516	1.42	చుక్కల భూమి	0.18	శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	515	517	బే ఆఫ్ బెంగాల్	447	
1788				1.24	పాతిరెడ్డి శారదమ్మ (సుబ్బారెడ్డి)	515	517	బే ఆఫ్ బెంగాల్	447	
1789	517	5.65	చుక్కల భూమి	4.52	ప్రళయకావేరి ముత్యాలయ్య	516	518	బే ఆఫ్ బెంగాల్	444	
1790					ప్రళయకావేరి ముత్యాలయ్య	516	518	బే ఆఫ్ బెంగాల్	444	
1791					శ్రీ లాస్య ప్రియ ఆక్వా ఫార్మ్ (శ్రీధర్ మారంరెడ్డి)	516	518	బే ఆఫ్ బెంగాల్	444	
1792					పాతిరెడ్డి శారదమ్మ (సుబ్బారెడ్డి)	516	518	బే ఆఫ్ బెంగాల్	444	
1793					శిరసనంబేడు భూదేవమ్మ (సిద్ధారెడ్డి)	516	518	బే ఆఫ్ బెంగాల్	444	
TOTAL		1073.82		1062.74						

2018 భూసేకరణ, పునరావాసము, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "కావలి మండలము పొన్నాయపాలెం గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట"సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

సదరు పై తెలిపిన భూ సేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, ఇనుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకున్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగాయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

సం/- ఓ.ఆనంద్, కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

రాజధానికి జల రవాణా?

నిర్మాణ పనులకు సామగ్రి తరలింపుపై ప్రభుత్వం దృష్టి.. రోడ్డు మార్గం కంటే ఖర్చు తక్కువ

- 2017లోనే కృష్ణా నదిలో జల రవాణా మార్గం అభివృద్ధి పనులకు శ్రీకారం
- ముక్త్యాల నుంచి హరిశ్చంద్రాపురం వరకు జీఎన్‌టీ కేసులతో అంతరాయం
- ఇప్పుడు మళ్లీ కూటమి సర్కారు దృష్టి
- నదీ తీరంలో 3 కార్గో, 4 టూరిజం టెర్మినల్స్
- ఏర్పాటుకు ఐడబ్ల్యూఏఐ సుముఖత

(ఆంధ్రజ్యోతి-మంగళగిరి)

రాజధాని అమరావతి నిర్మాణ పనులకు అంతర్గత జల మార్గాలను కూడా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. నిర్మాణ పనుల్లో వినియోగించాల్సిన సిమెంటు, ఇసుక, ఇనుము, కంకర, ఫ్లైయాష్ వంటి పలు ముడి సరుకులను తక్కువ ఖర్చుతో రాజధాని ప్రాంతానికి తరలించడానికి జల రవాణా చాలా అనుకూలమైందని అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ) గతంలో కృష్ణా నదిలో చేపట్టిన అంతర్గత జల రవాణా-4 తాలూకు కార్యాచరణను వినియోగించుకోవాలని భావిస్తోంది. రోడ్డు రవాణా ఖర్చులతో పోల్చుకుంటే జల రవాణాకు అయ్యే ఖర్చు సగంలో సగం మాత్రమే ఉంటుంది. ఉదాహరణకు... టన్ను బరువున్న సరుకును కిలోమీటరు దూరం రోడ్డు మార్గంలో రవాణా చేసేందుకు రూ.2.50 ఖర్చు అయితే, రైలు ద్వారా రూ.1.36, జల రవాణాలో రూ.1.06 మాత్రమే ఖర్చు అవుతుంది. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా జల రవాణాకు ప్రాధాన్యం ఇచ్చి సాగర మాల పేరుతో దేశవ్యాప్తంగా జల రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణ పనులు మరికొద్ది రోజుల్లోనే ఊపందుకోనున్న నేపథ్యంలో నిర్మాణ సామగ్రి, ఇతరత్రా ముడి సరుకులను తేలికగా తరలించడంపై చర్చ మొదలైంది. అమరావతి రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన సిమెంటు, ఇటుక, కంకర వంటి మెటీరియల్ అంతా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సమీపంలోని ముక్త్యాల పరిసర ప్రాంతాల నుంచే తరలించాల్సి ఉంటుంది. ముక్త్యాల-అమరావతి మధ్య కృష్ణా నదీ మార్గాన్ని వినియోగించుకుని ముడి సరుకును జల రవాణా చేయడం.. రోడ్డు మార్గం కంటే అత్యుత్తమమైనదిగా భావిస్తున్నారు. నదీమార్గంలో తక్కువ దూరంతో పాటు రవాణా ఖర్చు గణనీయంగా తగ్గిపోతుందన్న భావన ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమౌతోంది. జల రవాణా కోసం కార్గో వెస్సెల్స్‌ను వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

జాతీయ జల రవాణా-4

వాస్తవానికి 2008 నవంబరులో కేంద్ర ప్రభుత్వం... ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాలకు వర్తింపజేస్తూ జాతీయ జల రవాణా-4ను ప్రకటించింది. అప్పట్లో భద్రాచలం నుంచి రాజమండ్రి వరకు గోదావరి నదిలో 171 కిలోమీటర్లు, రాజమండ్రి నుంచి విజయవాడ వరకు ఏలూరు కాలువలో 139 కి.మీ, కాకినాడ నుంచి రాజమండ్రి వరకు కాకినాడ కాలువలో 50 కి.మీ, విజయవాడ నుంచి పెదగంజాం వరకు కొమ్మమూరు కాలువలో 113 కి.మీ, పెదగంజాం నుంచి చెన్నై వరకు ఉత్తర బకింగ్‌హమ్ కాలువలో 316 కి.మీ, చెన్నై నుంచి మరక్కోణం వరకు దక్షిణ బకింగ్‌హమ్ కాలువలో 110 కి.మీ, నల్గొండ జిల్లా వజీరాబాద్ నుంచి విజయవాడ వరకు కృష్ణా నదిలో 157 కి.మీ. వంతున మొత్తం 1078 కిలోమీటర్ల మేర జల రవాణా మార్గాన్ని జాతీయ అంతర్గత జల రవాణా-4 కింద అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. 2016లో దీనిని సవరిస్తూ కృష్ణా నదిలో వజీరాబాద్ నుంచి కర్ణాటక రాష్ట్రం గలగలి వరకు మరో 628 కిలోమీటర్లు, భద్రాచలం నుంచి మహారాష్ట్రలోని నాసిక్ వరకు గోదావరి నదిలో 1184 కి.మీ. వరకు విస్తరించడం ద్వారా జాతీయ జల రవాణా-4 ప్రతిపాదనను మొత్తం 2890 కి.మీ.కు పెంచింది.



కృష్ణా నదీ తీరంలో కార్గో టెర్మినల్ (ఊహాచిత్రం)

2017లో పనులకు శ్రీకారం

జాతీయ జల రవాణా-4 ప్రాజెక్టు ఆచరణ విషయానికొస్తే.. 2016లో తొలిదశ కింద ముక్త్యాల నుంచి విజయవాడ వరకు కృష్ణా నదిలో 82 కిలోమీటర్ల వరకు జల రవాణా మార్గాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.96 కోట్లను మంజూరు చేశారు. ప్రధానంగా కార్గో ఓడలు లేదా క్రూయిజ్ షిప్‌లు ప్రయాణించేందుకు వీలుగా నదీ మార్గంలో సుమారు యాభై మీటర్ల నిడివిలో రెండేసి మీటర్ల లోతున పూడికతీత పనులను చేపట్టాలి. ఇందుకోసం మొదటగా ముక్త్యాల నుంచి గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం చామర్రు వరకు 29 కిలోమీటర్ల పొడవున డ్రెడ్జింగ్ చేసేందుకు రూ.33.85 కోట్ల వ్యయంతో, చామర్రు నుంచి గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం హరిశ్చంద్రాపురం వరకు 37 కి.మీ. పొడవున డ్రెడ్జింగ్ చేసేందుకు మరో రూ.35.91 కోట్ల వ్యయంతో 2016 ఏప్రిల్‌లో టెండర్లను ఆహ్వానించారు. ఈ టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు ఏడాదిన్నర పట్టింది. 2017 అక్టోబరు 3న ఈ పనులకు శ్రీకారం చుట్టారు. 2019 జూన్ నాటికి డ్రెడ్జింగ్ పనులు పూర్తి కావల్సివుంది. కానీ, నదీ అంతర్భాగంలో కొన్ని చోట్ల గట్టి రాయి తగలడం, కొందరు జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో కేసులు వేయడంతో పనులకు అంతరాయం కలిగింది. డ్రెడ్జింగ్ పనులు 70 శాతం వరకు పూర్తి చేయగలిగినా, ఆ తర్వాత ముందడుగు పడలేదు. జల రవాణాకు సంబంధించి డ్రెడ్జింగ్ తీసిన ప్రాంతాల్లో తరచుగా నిర్వహణ కూడా చేయాలి. ఐడబ్ల్యూఏఐ నిర్వహణను పట్టించుకోలేదు. ఇటీవల కృష్ణా నదికి 11.5 లక్షల క్యూసెక్కుల మేర భారీ వరద రావడంతో డ్రెడ్జింగ్ తాలూకు లీడ్స్ మళ్లీ ఇసుక మేటలతో నిండి ఉండవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. అమరావతి నిర్మాణ పనుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సమన్వయం చేసుకుని కార్గో వెస్సెల్స్ ముక్త్యాల-హరిశ్చంద్రాపురం మధ్య నడిచేలా నదీ జలమార్గాన్ని అభివృద్ధి చేస్తే రవాణా ఖర్చులు బాగా తగ్గుతాయి.

3 కార్గో టెర్మినల్స్

కృష్ణా నదిలో అంతర్గత జల రవాణా మార్గం సానుకూలమైతే మూడు కార్గో టెర్మినల్స్‌ను కూడా నదీ తీరప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఐడబ్ల్యూఏఐ నిర్ణయించింది. వీటిని ముక్త్యాల, ఇబ్రహీంపట్నం, హరిశ్చంద్రాపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ టెర్మినల్స్ సరుకు ఎగుమతులు, దిగుమతులకు ఉపకరిస్తాయి. టెర్మినల్స్ ఏర్పాటుకు ముక్త్యాల వద్ద 8.57 ఎకరాలు, ఇబ్రహీంపట్నం (ఫెర్రీ) వద్ద 3.63 ఎకరాలు, హరిశ్చంద్రాపురం వద్ద 3.80 ఎకరాలు అవసరమవుతాయని ఐడబ్ల్యూఏఐ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది. ఈ భూసేకరణకు అయ్యే ఖర్చును కూడా ఐడబ్ల్యూఏఐ సంబంధిత అధికారుల వద్ద డిపాజిట్ చేసింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వీటిని భూసేకరణ చేసి ఐడబ్ల్యూఏఐకి స్వాధీనం చేసింది. త్వరలోనే ఈ మూడు ప్రాంతాల్లో కార్గో టెర్మినల్స్ నిర్మాణ పనులను ఐడబ్ల్యూఏఐ చేపట్టబోతుంది.



జల రవాణా చేస్తున్న కార్గో ఓడ

టూరిజం టెర్మినల్స్

రాజధాని అమరావతి నిర్మాణ పనుల నేపథ్యంలో కృష్ణా నదిలో జల రవాణా మార్గాలను అభివృద్ధి చేసేందుకు ఐడబ్ల్యూఏఐ కూడా సంసిద్ధంగానే ఉంది. పర్యాటకంగా కూడా జల రవాణాను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే సలహా ఇవ్వడంతో ఓ టూరిజం సర్క్యూట్‌ను కూడా ఇందులో చేర్చాలని ఐడబ్ల్యూఏఐ నిర్ణయించింది. విజయవాడలోని దుర్గాఘాట్, భవానీ ఐలాండ్, వేదాద్రి, అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయం వద్ద టూరిజం టెర్మినల్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఐడబ్ల్యూఏఐ సంసిద్ధత వ్యక్తం చేసింది.

యూట్యూబ్ చూసి స్మగ్లింగ్

- బంగారం తీసుకురావడం ఇదే మొదటిసారి
- విదేశీ నంబర్ల నుంచి ఫోన్లు వచ్చాయి
- వారిచ్చిన ఆదేశాల మేరకు నడుచుకున్నాను
- రెస్ట్ రూమ్‌లో గోల్డ్ బిస్కెట్లను శరీరానికి అతికించాను
- డీఆర్ఐకి ఇచ్చిన వాంగ్మూలంలో నటి రన్యా రావు
- స్మగ్లింగ్ కేసులో రంగంలోకి ఈడీ..



పలుచోట్ల సోదాలు

న్యూఢిల్లీ/బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కన్నడ నటి రన్యా రావు బంగారం స్మగ్లింగ్ కేసు ప్రకంపనలు కన్నడ నాట కొనసాగుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ విచారణ చేపట్టగా తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది. మరోపక్క రన్యా రావును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) విచారించి వాంగ్మూలం నమోదు చేసింది. గతంలో తానెప్పుడు బంగారం స్మగ్లింగ్ చేయలేదని, ఇదే మొదటిసారి అని డీఆర్ఐ విచారణలో రన్యా రావు వెల్లడించారు. బంగారాన్ని స్మగ్లింగ్ ఎలా చేశారో వివరించారు. యూట్యూబ్‌లో వీడియోలు చూసి స్మగ్లింగ్ చేయడం నేర్చుకున్నానని చెప్పారు. "గతంలో నేనెప్పుడు దుబాయ్‌లో బంగారం కొనలేదు. తీసుకురాలేదు. స్మగ్లింగ్ చేయడం ఇదే మొదటిసారి. ఎయిర్‌పోర్టు రెస్ట్ రూమ్‌లోకి వెళ్లి బంగారం బిస్కెట్‌లను శరీరానికి అతికించుకున్నాను. జీన్స్ ప్యాంట్‌లో, షూస్‌లో కూడా దాచిపెట్టాను. ఇదంతా యూట్యూబ్ వీడియోలు చూసి నేర్చుకున్నాను. రెండు వారాలుగా విదేశాల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేస్తున్నారు. అలాగే మార్చి 1వ తేదీన విదేశీ నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. దుబాయ్ ఎయిర్‌పోర్టులోని మూడో టెర్మినల్‌లోని గేట్-ఎ వద్దకు వెళ్లాలని ఆ ఫోన్ చేసిన వాళ్లు సూచించారు. అక్కడ బంగారాన్ని తీసుకుని బెంగళూరులో అందజేయాలన్నారు. ఆ ఫోన్ చేసిన వాళ్లు ఎవరో నాకు తెలియదు. కానీ ఫోన్ చేసిన వ్యక్తి ఆఫ్రికన్-అమెరికన్ యాసలో మాట్లాడాడు. దుబాయ్ ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి నాకు బంగారం బిస్కెట్లు ఇచ్చి వెంటనే వెళ్లిపోయాడు. బెంగళూరు ఎయిర్‌పోర్టు టోల్‌గేట్ దాటిన తర్వాత వచ్చే సర్వీస్ రోడ్డులోకి వెళ్లి అక్కడ సిగ్నల్ వద్ద ఉండే ఆటోలో ఆ బంగారాన్ని పెట్టాలని నాకు ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆటో నంబర్ మాత్రం నాకు ఇవ్వలేదు. గతంలో నేను రియల్ ఎస్టేట్, ఫొటోగ్రఫీ పనిపైనే విదేశాలకు వెళ్లి వచ్చాను" అని వాంగ్మూలంలో రన్యా రావు వెల్లడించారు.

పీఎంఎల్ఏ చట్టం ప్రకారం కేసు

బంగారం స్మగ్లింగ్ కేసుకు సంబంధించి బెంగళూరులోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటకలో పలు చోట్ల గురువారం ఈడీ సోదాలు చేసింది. నటి రన్యారావు, ఓ స్టార్ హోటల్ యజమాని మనవడు, ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న తరుణ్‌రాజ్, ఆర్‌టీ నగర్‌లో జ్యోతిష్య కేంద్రం నిర్వహిస్తున్న ఓ స్వామీజీ, పలువురు పోలీసు అధికారులు, ఎయిర్‌పోర్టులో పనిచేసే పలువురు ఉద్యోగుల నివాసాలపై ఈడీ అధికారులు దాడులు చేశారు. ఈ స్మగ్లింగ్ వ్యవహారంలో సీబీఐ ఎఫ్ఐఆర్‌ను పరిగణనలోకి తీసుకుని మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఈడీ తెలిపింది. డీఆర్ఐ అదనపు డైరెక్టర్ అభిషేక్ చంద్ర గుప్త ఫిర్యాదు మేరకు గతంలో సీబీఐ కేసు నమోదు చేసి విచారణ చేస్తోంది.

సీఐడీ విచారణ ఉపసంహరణ

కేసును రాష్ట్ర ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించి, ఆ వెంటనే ఉపసంహరించుకుంది. ఈ విషయమై హోంమంత్రి పరమేశ్వర మీడియాతో మాట్లాడుతూ, సీఐడీ విచారణ రద్దు వెనుక ఎటువంటి ఒత్తిడి లేదన్నారు. రన్యారావు పెంపుడు తండ్రి రామచంద్రరావు డీజీపీ స్థాయి అధికారి కావడంతో ప్రొటోకాల్ నిబంధనల ఉల్లంఘనలపై విచారణకు సీనియర్ ఐఏఎస్ అధికారి గౌరవ్‌గుప్తాను సీఎం సిద్దరామయ్య నియమించారని అన్నారు. ఒకే కేసులో వేర్వేరు విచారణలు అవసరంలేదని భావించి, సీఐడీ విచారణను రద్దు చేశామని అన్నారు.

బంగారం ఎక్కడికి వెళ్లింది : కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

రన్యారావు దుబాయి నుంచి తీసుకువచ్చిన కేజీల కొద్దీ బంగారం ఎక్కడికి వెళ్లిందని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి ప్రశ్నించారు. హుబ్బళిలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండువారాల వ్యవధిలో నాలుగుసార్లు రన్యా రావు దుబాయికి వెళ్లి వచ్చారంటే.. బంగారాన్ని ఎంత భారీగా తీసుకువచ్చారో ఆలోచించవచ్చన్నారు. ఈ వివాదంలో ప్రభుత్వం ఎవరినో రక్షించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. అక్రమంగా తీసుకువచ్చిన బంగారం దేశద్రోహులకు లేదా నక్సల్స్‌కు చేరుతోందేమోనంటూ అనుమానం వ్యక్తం చేశారు.

హెడ్మాస్టర్ 'స్వీయ శిక్ష'!

పిల్లలు సరిగా చదవడంలేదని ఆవేదన

- గుంజీలు తీసి, సాష్టాంగ నమస్కారం
- పశ్చాత్తాపం కలగాలని ప్రయత్నం
- పిల్లల చదువులపై శ్రద్ధచూపాలని తల్లిదండ్రులకూ సందేశం




విద్యార్థుల ముందు గుంజీలు తీస్తున్న హెచ్‌ఎం రమణ

బొబ్బిలి/ రూరల్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆ స్కూల్లో విద్యార్థులు సక్రమంగా చదవడంలేదు! రోజురోజుకూ విద్యాప్రమాణాలు కొరవడుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే వారి భవిష్యత్తు ఏమైపోతుందోనని ఆ పాఠశాల హెచ్‌ఎం 'చింత'న! పోనీ ఒక దెబ్బ వేసి బుద్ధి చెబుతామంటే అస్సలు కుదరదు! అందుకే.. ఆ ప్రధానోపాధ్యాయుడు తనను తాను శిక్షించుకున్నారు. విద్యార్థుల ముందు గుంజిళ్లు తీశారు. తల్లిదండ్రులకు సాష్టాంగ నమస్కారం చేశారు. 'మేం బడిలో చదివిస్తాం. మీరూ మీ పిల్లలపై శ్రద్ధ చూపండి' అని విన్నవించుకున్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటన ఇది. మంగళవారం తరగతుల ప్రారంభానికి ముందు, ప్రార్థనా సమయంలో ప్రధానోపాధ్యాయుడు చింతా రమణ విద్యార్థుల పరిస్థితిపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 'మీలో మార్పురావాలన్న సదాశయంతో నాకుగా నేనే శిక్ష విధించుకుంటాను. ఇప్పటికైనా మారండి' అంటూ గుంజీలు తీశారు. దీంతో ఒక్కసారిగా విద్యార్థులు ఖిన్నులయ్యారు. 'వద్దు సార్.. వద్దు సార్' అని పిల్లలు వారించినా ఆయన ఆగలేదు. ఆ తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులకూ ఒక సందేశాన్ని వినిపించారు. 'డియర్ పేరెంట్స్.. మీ పిల్లలను విద్య కోసం కొట్టలేం, తిట్టలేం. మీరు వారిని కంట్రోల్‌లో ఉంచడం లేదు. ఫలితంగా వారికి చదువు లేదు, క్రమశిక్షణ లేదు. రైటింగ్, రీడింగ్ స్కిల్స్ కూడా కరువయ్యాయి. నాతో పాటు మా ఉపాధ్యాయ బృందమంతా ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం పొద్దుపోయేదాకా ఎంతో కష్టపడుతున్నాం. అయినా ఎలాంటి పురోగతీ లేదు. ప్రభుత్వ పరంగా విద్యాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. విద్యార్థుల్లో క్రమశిక్షణ కొరవడి, విద్యాబుద్ధులు పెరగపోవడంతో మేమంతాచేతకాని వారిలా నిలబడాల్సి వస్తోంది. మీ పిల్లలందరినీ చదువు కోసమే పంపించాలనుకుంటే స్కూలుకు పంపించండి. లేకుంటే ఇంకెందుకు స్కూలుకు పంపడం దండగ' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి లోకేశ్ ఆరా.. హెచ్‌ఎంకు ప్రశంసలు

ఈ నెల 11న జరిగిన ఈ ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరలై విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి వెళ్లింది. ఆయన హెచ్‌ఎంను ప్రశంసిస్తూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. 'హెచ్‌ఎం గారూ.. పిల్లలను దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయక్రమశిక్షణచర్య ఆలోచన బాగుంది. అభినందనలు. అందరం కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం. పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలువేద్దాం' అని పేర్కొన్నారు. హెచ్‌ఎం రమణను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కెకె రంగారావు (బేబీనాయన) అభినందించారు.

పశ్చాత్తాపం కలగాలనే!

'చాలా రోజుల నుంచి మా ఉపాధ్యాయ బృందమంతా కలిసి విద్యార్థులను అనేక రకాలుగా మోటివేట్ చేస్తున్నాం. అయినా ఫలితం కనిపించడం లేదు. ఏం చేయాలో తోచలేదు. పూర్వకాలంలో ఉండే కనీసం బెత్తం దెబ్బలుండేవి. ఇప్పుడు అలా విద్యార్థులను దండించినా, మందలించినా నేరమవుతోంది. చూస్తుండగానే వారు పాడైపోతున్నారేమోనని ప్రతి క్షణం బాధపడుతున్నాం. విద్యార్థుల మనసు కరిగి, కొందరిలోనైనా పరివర్తన రాకపోతుందా? అని భావించి వారి ముందు గుంజీలు తీసి, సాష్టాంగ నమస్కారం చేశాను. విద్యార్థుల్లో పశ్చాత్తాపంతో కూడిన పట్టుదల, కృషి పెరగాలని నేను అలా చేయాల్సి వచ్చింది' అని హెచ్‌ఎం చింతా రమణ మీడియాతో అన్నారు.

ఇకపై ఎంబైపీసీ..!

- ఎంపీసీ, బైపీసీ రెండూ కలిపి చదవాలనుకునే విద్యార్థులకు అవకాశం
- ఏప్రిల్ 1 నుంచే ఇంటర్ తరగతులు
- ఫిబ్రవరి చివర్లో పబ్లిక్ పరీక్షలు
- గణితం, బోటనీ, జువాలజీ సబ్జెక్టులు విలీనం
- ఇంటర్ బోర్డు సమావేశంలో నిర్ణయాలు



ఇంటర్ బోర్డు సభ్యులతో సమావేశమైన మంత్రి లోకేశ్, పాల్గొన్న ఉన్నతాధికారులు భరత్ గుప్తా, కృతికా శుక్లా తదితరులు

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ విద్యలో ప్రభుత్వం కీలక సంస్కరణలు ప్రవేశపెడుతోంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇవి అమల్లోకి రాబోతున్నాయి. ఇదే అంశంపై గురువారం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లిలో ఇంటర్ బోర్డు సమావేశం జరిగింది. ఇందులో తీసుకున్న నిర్ణయాల ప్రకారం.. 2025-26 ఇంటర్ విద్యా సంవత్సరం రానున్న ఏప్రిల్ 1 నుంచే ప్రారంభం కానుంది. సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1న ప్రారంభమౌతుంది. ఇకపై ఏప్రిల్ 1న విద్యాసంవత్సరం ప్రారంభించి, అదే నెలలో 23 నుంచి వేసవి సెలవులు ఇస్తారు. అనంతరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం కొనసాగుతుంది. అలాగే ఏప్రిల్ 7 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు చేపడతారు. అలాగే పబ్లిక్ పరీక్షలు ఇకపై మార్చిలో కాకుండా ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించనున్నారు. అలాగే ఎంపీసీ, బైపీసీ కలిపి చదవాలనుకునే వారి కోసం 'ఎంబైపీసీ'ని ప్రవేశపెడుతున్నారు. 1973 నుంచి 2003 వరకు మొత్తం ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజేషన్ చేస్తారు. వీటిని డిజీ లాకర్, వాట్సా‌ప్‌లో డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఇంటర్‌లో ఆరుకు బదులుగా ఐదు సబ్జెక్టుల విధానం తీసుకొస్తున్నారు. ఇందులో రెండో సబ్జెక్టు ఎంపిక సబ్జెక్టుగా ఉంటుంది. ప్రస్తుతం ఇంటర్‌లో గణితం ఏ, బీ పేరుతో రెండు వేర్వేరు సబ్జెక్టులుగా ఉండగా, దానిని ఒక్కటిగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. బోటనీ, జువాలజీని కలిపి బయాలజీగా మారుస్తున్నారు. ఇకపై ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నారు. ఈఏపీసెట్, జేఈఈ, నీట్‌పై విద్యార్థులకు మెటీరియల్ ఇవ్వడంతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. ఇక నుంచి పరీక్షల్లో 10 శాతం ఒక మార్కు ప్రశ్నలు ఉంటాయి. బోర్డు సమావేశంలో ఉన్నతాధికారులు కోన శశిధర్, భరత్ గుప్తా, కృతికా శుక్లా, వి.విజయరామరాజు, కె.మధుమూర్తి, బి.శ్రీనివాసరావు, గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఒంటిపూట బడులు

ఒంటిపూట బడులను శనివారం నుంచి ప్రారంభించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఎండలు పెరుగుతున్నందున ఈ ఏడాది ఒకట్రెండు రోజులు ముందు నుంచే ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు ఉంటాయి. టెన్త్ పరీక్షలున్న పాఠశాలల్లో మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు తరగతులు ఉంటాయి. ఏప్రిల్ 23 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ఇస్తారు.



కాశినాయన ఆశ్రమం షెడ్ల పునర్నిర్మాణ పనులు

కాశినాయన క్షేత్రంలో నిర్మాణ పనులకు శ్రీకారం

- హామీ నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

కడప, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వైఎస్సార్ కడప జిల్లా కాశినాయన మండలంలోని అవధూత కాశినాయన జ్యోతి క్షేత్రంలో కూల్చేసిన నిర్మాణాలను తిరిగి చేపడతామని మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ మేరకు అక్కడ అన్నదాన సత్రం నిర్మాణానికి గురువారం మార్కింగ్ చేశారు. కాశినాయన జ్యోతి క్షేత్రంలో అటవీ శాఖ అనుమతులు లేవంటూ అక్కడ కట్టిన నిర్మాణాలను ఇటీవల అధికారులు కూల్చేశారు. కూల్చివేతలపై ప్రభుత్వం తరఫున లోకేశ్ క్షమాపణ చెప్పారు. ఇప్పుడు సత్రం నిర్మాణానికి మార్కింగ్ వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆశ్రమాన్ని పరిరక్షించండి

- కేంద్ర మంత్రికి పురందేశ్వరి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): జ్యోతి క్షేత్రంలోని కాశినాయన ఆశ్రమాన్ని పరిరక్షించాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల మంత్రి భూపేంద్రయాదవ్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తదితరులతో ఢిల్లీ వెళ్లిన ఆమె గురువారం కేంద్రమంత్రితో భేటీ అయ్యారు.

నేడే 'జయకేతనం'

(మొదటి పేజీ తరువాయి)

వసతులు సరిపోయేలా జాగ్రత్తలు తీసుకున్నారు. 250 మంది ఆసీనులయ్యేంత భారీ వేదిక నిర్మిస్తున్నారు. తొక్కిసలాట వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ఏలూరు రేంజ్ డీఐజీ పర్యవేక్షణలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. 1,700 మంది పోలీసులను మోహరించారు. లక్షల మంది తరలివచ్చే మార్గంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంటుంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ అమరావతి నుంచి హెలికాప్టర్లో మధ్యాహ్నం 3.45 గంటలకు నేరుగా చిత్రాడ చేరుకుంటారు. ఇందుకోసం వేదికకు సమీపంలోనే హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం ప్రజలకు ఈ సభ ద్వారా పవన్ కృతజ్ఞతలు తెలియజేస్తారు. అందుకే 'థాంక్యూ' పిఠాపురం నినాదంతో సభను నిర్వహిస్తున్నారు. తొలిసారిగా ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పవన్ ఆయన ఎలాంటి సంబరాలూ చేసుకోలేదు. విజయోత్సవ ర్యాలీ కూడా జరుపలేదు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపించిన తర్వాతే వేడుకలు జరిపితేనే అర్థం ఉంటుందని అప్పట్లో చెప్పారు. ఈ 9 నెలల్లో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, ముున్ముందు చేపట్టనున్న పనుల ప్రణాళికను సభ ద్వారా వివరించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క సీటులో కూడా వైసీపీని గెలవనివ్వనని ఆయన అప్పట్లో శపథం చేశారు. అది ఫలితాల్లో ప్రస్ఫుటించడంతో ఉమ్మడి జిల్లా ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తారు.

మూడు ద్వారాల గుండా వేదిక వద్దకు..

పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి 'జయకేతనం' సభగా పవన్ నామకరణం చేశారు. చిత్రాడ శివారులో సభ జరిగే 24 ఎకరాల విస్తీర్ణంలో.. 14 ఎకరాల్లో 2 లక్షల మంది కూర్చునేందుకు వీలుగా ఏడు గ్యాలరీలు ఏర్పాటు చేశారు.



చిత్రాడలో సిద్ధమైన జనసేన ఆవిర్భావ సభ వేదిక

వేదికను చేరుకునేందుకు మూడు ప్రవేశ ద్వారాలు ఉంటాయి. వేదికపై పవన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు సహా 250 మంది ఆసీనులవుతారు. సభను నేరుగా చూసే అవకాశం లేని వారి కోసం ప్రాంగణంలో 20కిపైగా ఎల్‌ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేశారు. ప్రాంగణం వెలుపల జాతీయ రహదారిపై నిలిచి ఉండే వారి కోసం కూడా ప్రత్యేకంగా స్ర్కీన్లు ఏర్పాటు చేస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల దూరం వరకు ఆడియో వినబడేలా ప్రత్యేక సౌండ్ సిస్టమ్ అమర్చారు. వాహనాల పార్కింగ్ కోసం 9 ప్రాంతాలను ఖరారుచేశారు. కాకినాడ వైపు ఐదు, పిఠాపురం వైపు నాలుగు గుర్తించారు. 216వ నంబరు జాతీయ రహదారిపై కాకినాడ-కత్తిపూడి మధ్య.. ఆవిర్భావ సభకు వచ్చే వాహనాలు తప్ప మిగిలిన వాటి రాకపోకలను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లించారు.

ఇప్పటికే వేల మంది రాక

భారీ స్థాయిలో జరుగనున్న జనసేన ఆవిర్భావ సభకు జనసేన నేతలు, అభిమానులు పిఠాపురం చేరుకుంటున్నారు. వివిధ మార్గాల్లో ఇప్పటికే వేల మంది చేరుకున్నారు. వీరికి తగు వసతులను పార్టీ నాయకత్వం చేసింది. ఇప్పటికే ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు వచ్చేశారు. సభ ప్రాంగణంలో నిరంతరాయంగా తాగునీరు, మజ్జిగ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, పుచ్చకాయ ముక్కలు, బిస్కెట్లు అందించనున్నారు. 20కిపైగా అంబులెన్సులను అందుబాటులో ఉంచారు.

పోసానికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోండి

- బాపట్ల పోలీసులకు హైకోర్టు ఆదేశం



అమరావతి/బాపట్ల, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వైసీపీనేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై నమోదు చేసిన కేసు విషయంలో బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం నడుచుకోవాలని బాపట్ల పట్టణ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుత కేసులో పీటీ వారెంట్ అమలుకానందున పిటిషనర్‌కు నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. వ్యాజ్యాన్ని పరిష్కరించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని అసభ్యపదజాలంతో దూషించడమే కాకుండా, టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చేలా మాట్లాడిన పోసానిపై చర్యలు తీసుకోవాలని బాపట్లకు చెందిన వేమవరపు విజయ్‌కుమార్ గతేడాది నవంబరు 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా బాపట్ల పట్టణ పోలీసులు పోసానిపై కేసు నమోదు చేశారు. పోసాని న్యాయవాది అభ్యర్థన మేరకు పిటిషన్‌ను న్యాయమూర్తి గురువారం లంచ్‌మోషన్‌గా విచారణకు స్వీకరించారు. కాగా, బాపట్ల టౌన్ పోలీసులు గురువారం తెనాలి కోర్టులో పీటీ వారెంట్ తీసుకున్నారు. అది పట్టుకుని గుంటూరుకు వెళ్లారు. అయితే ఇదే కేసులో అరెస్ట్ నుంచి హైకోర్టు పోసానికి రక్షణ కల్పించడంతో వారు వెనుదిరిగారు.

వర్రా బెయిల్ పిటిషన్ సోమవారానికి వాయిదా

జగ్గయ్యపేట, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్, మాజీ సీఎం జగన్ సతీమణి భారతీ పీఏ వర్రా రవీంద్రనాథ్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా పడింది. ఆయనపై చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో బెయిలు పిటిషన్‌పై జగ్గయ్యపేట కోర్టులో గురువారం విచారణ జరిగింది. రవీంద్రనాథ్‌రెడ్డి తరఫున న్యాయవాది సత్యశ్రీనివాసరావు వాదించగా... పోలీసుల తరఫున పీపీ ప్రగతి తన వాదనను వినిపించారు. రెండు పక్షాల వాదోపవాదాలు విన్న న్యాయాధికారి శోభారాణి పిటిషన్‌పై సోమవారం ఆదేశాలు ఇస్తామంటూ వాయిదా వేశారు.

లోకేశ్‌పై వైసీపీ నేత ప్రైవేటు కేసు

- అసభ్యకరమైన పోస్టులు పెట్టారంటూ ఫిర్యాదు

అనంతపురం/అనంతపురం క్రైం, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మంత్రి లోకేశ్‌పై అనంతపురం జిల్లా వైసీపీ నేత చవ్వా రాజశేఖర్‌రెడ్డి గురువారం ప్రైవేటు కేసు వేశారు. మాజీ సీఎం జగన్, మాజీ మంత్రులు ఆర్కే రోజా, విడదల రజని గురించి సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టారని అనంతపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు దాఖలు చేశారు. మంత్రి నారా లోకేశ్‌తోపాటు శ్రీరెడ్డిపైనా ఆయన ఫిర్యాదు చేశారు. 'ఎస్పీకి సైతం రిజిస్టర్ పోస్టులో ఫిర్యాదు చేశా. స్పందన లేదు. అందుకే కోర్టును ఆశ్రయించా' అని రాజశేఖర్‌రెడ్డి మీడియాకు తెలిపారు. దీనిపై టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు ఆదెన్న మాట్లాడుతూ, వైసీపీ నేతలు కోర్టుల విలువైన సమయాన్ని వృథా చేయడం తగదని అన్నారు.

హయగ్రీవ భూమి.. చట్టప్రకారమే స్వాధీనం

- షరతులు ఉల్లంఘించినందునే భూకేటాయింపు రద్దు
- పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తాం
- హైకోర్టుకు ఏజీ దమ్మాలపాటి నివేదన
- ఆ ప్రొసీడింగ్స్‌ను సస్పెండ్ చేయండి
- హయగ్రీవ తరపు సీనియర్ న్యాయవాది వినతి
- 4 వారాలపాటు యథాతథ స్థితికి కోర్టు ఆదేశం
- 2 వారాల్లో కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి స్పష్టీకరణ

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): విశాఖలో హయగ్రీవ ఫామ్స్ అండ్ డెవలపర్స్‌కు చెందిన భూమి స్వాధీనం విషయంలో పూర్తిగా చట్టనిబంధనల ప్రకారమే వ్యవహరించామని అడ్వకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించామన్న వాదనలో వాస్తవం లేదన్నారు. ధర్మాసనం ఆదేశాల మేరకు పిటిషనర్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చి.. అధికారులు వివరణ తీసుకున్నారని హైకోర్టుకు తెలిపారు. వృద్ధాశ్రమం, అనాథాశ్రమం నిర్మిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీపై భూమి తీసుకున్నారని తెలిపారు. భూకేటాయింపు సందర్భంగా ప్రభుత్వం విధించిన షరతులు హయగ్రీవ సంస్థ ఉల్లంఘించిందని.. ఈ నేపథ్యంలోనే భూకేటాయింపు రద్దు చేస్తూ ఈ నెల 10న రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మెమో ఇచ్చారని.. దానికనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారని పేర్కొన్నారు. భూకేటాయింపును రద్దు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మెమోను పిటిషనర్ సవాల్ చేయలేదన్నారు. ఈ నెల 11న పంచనామా నిర్వహించి భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారని కూడా తెలిపారు. అయితే పంచనామా కాపీని స్వీకరించేందుకు పిటిషనర్ నిరాకరించారన్నారు. ప్రస్తుతం భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉందని, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని తెలిపారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. స్వాధీనం చేసుకున్న భూమి విషయంలో నాలుగువారాల పాటు యథాతథస్థితి పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పిటిషనర్‌ను ఆదేశించింది. ఇరుపక్షాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్లు పేర్కొంది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి.చంద్ర ధనశేఖర్ గురువారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. విశాఖ ఎండాడ పరిధిలోని సర్వే నెం.92/3లో తమ సంస్థకు కేటాయించిన 12.51 ఎకరాలను రద్దు చేసి వాటిని స్వాధీనం చేసుకునేందుకు ఈ నెల 10న జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ హయగ్రీవ ఫామ్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ గద్దె బ్రహ్మాజీ హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ నిర్ణయం ఆస్తుల బదలాయింపు చట్టం, హైకోర్టు తీర్పునకు విరుద్ధమని పేర్కొన్నారు. కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరారు. అలాగే హయగ్రీవకు చెందిన భూమితో పాటు అందులో తనకు చెందిన 385 చదరపు గజాల ప్లాట్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్లు పేర్కొంటూ కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఆ ప్లాట్ ఓనర్ ఐనంపూడి నాగేశ్వరరావు మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలు గురువారం విచారణకు రాగా హయగ్రీవ తరఫున సీనియర్ న్యాయవాది బి.ఆదినారాయణరావు వాదనలు వినిపించారు. సేల్ డీడ్‌ను రద్దు చేసే అధికార పరిధి జిల్లా కలెక్టర్‌కు లేదన్నారు. భూముల విషయంలో తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆదేశించిందన్నారు. కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా భూకేటాయింపును రద్దు చేస్తూ కలెక్టర్ ప్రొసీడింగ్స్ ఇచ్చారని, ఇది కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనన్నారు. పంచనామా నిర్వహించకుండానే పోలీసులను ప్రయోగించి భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్లాట్ ఓనర్లకు ఎలాంటి నోటీసులూ ఇవ్వకుండా అధికారులు ఏకపక్షంగా భూమిని స్వాధీనం చేసుకున్నారని న్యాయవాది జవ్వాజి శరత్‌చంద్ర అన్నారు.

హయగ్రీవ ప్రాజెక్టు యజమాని జగదీశ్వరుడు తరఫున న్యాయవాది చక్రవర్తి వాదనలు వినిపించారు. వ్యాజ్యాలు దాఖలు చేసేందుకు పిటిషనర్లకు ఎలాంటి అర్హతా లేదన్నారు. రాజకీయ పలుకుబడితో జగదీశ్వరుడి నుంచి లాక్కున్నారని తెలిపారు. 'హయగ్రీవ ఫామ్స్ అండ్ డెవలపర్స్' ఏర్పాటుకు ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ కట్టలేదన్నారు.

కృష్ణారెడ్డిది తప్పుడు కేసు



- ఆయన్ను సునీత, ఆమె భర్త, రామ్‌సింగ్ బెదిరించారనడంలో నిజం లేదు
- పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ స్పష్టీకరణ
- కోర్టుకు తుది చార్జిషీటు సమర్పణ

పులివెందుల, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పాలంటూ ఆయన కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ అధికారి రామ్‌సింగ్ తనను బెదిరిస్తున్నారంటూ వివేకా పీఏ ఎం.వెంకటకృష్ణారెడ్డి దాఖలుచేసిన ప్రైవేటు కంప్లయింటులో నిజం లేదని పోలీసులు తేల్చారు. ఆయన వేసింది తప్పుడు కేసు అని పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం కోర్టుకు తుది చార్జిషీటు సమర్పించారు. సునీత, రాజశేఖర్‌రెడ్డి, రామ్‌సింగ్‌పై 2023లో పులివెందుల కోర్టులో కృష్ణారెడ్డి ప్రైవేటు కంప్లయింటు దాఖలు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని కోర్టు పోలీసులకు ఆదేశాలిచ్చింది. దీంతో నాడు పులివెందులలో కేసు నమోదు చేసిన సీఐ రాజు.. ఆయన ప్రైవేటు కంప్లయింటు నిజమేనని, ఆ ముగ్గురూ కృష్ణారెడ్డిని బెదిరించారని కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఇంకోవైపు.. తమపై కేసు కొట్టివేయాలని సునీత, రాజశేఖర్‌రెడ్డి, రామ్‌సింగ్ హైకోర్టును ఆశ్రయించారు. కొట్టివేయడం సాధ్యం కాదని కోర్టు చెప్పడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ కేసు ప్రస్తుతం అక్కడ పెండింగ్‌లో ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం కేసు పునఃపరిశీలనకు ఆదేశించింది. దీంతో పులివెందుల డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు కృష్ణారెడ్డిని, 23 మంది సాక్షులను విచారించారు. వైసీపీ నాయకుల ఒత్తిడి వల్లే కృష్ణారెడ్డి ఆ ముగ్గురిపై ప్రైవేటు కంప్లయింటు వేసినట్లు నిర్ధారణకు వచ్చారు. గత నెల 20వ తేదీన పులివెందుల కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టు దానిని పరిశీలించి.. 27వ తేదీన కొన్ని సూచనలు చేసింది. వాటి ప్రకారం వారు తుది చార్జిషీటు రూపొందించారు. వివేకాను హత్య చేశారని తొలుత కేసు పెట్టింది కృష్ణారెడ్డే. రెండేళ్లపాటు సునీత, రాజశేఖర్‌రెడ్డిలకు అనుకూలంగానే ఉన్నారని.. కేవలం వైసీపీ నాయకుల బెదిరింపుల కారణంగానే సునీత, రాజశేఖర్‌రెడ్డితో పాటు రామ్‌సింగ్‌పై ప్రైవేటు కంప్లయింటు చేసినట్లు పేర్కొన్నారు. గురువారం పులివెందుల కోర్టు జడ్జి సెలవులో ఉండడంతో డీఎస్పీ స్వయంగా జమ్మలమడుగు వెళ్లి అక్కడి సివిల్ జడ్జి కోర్టులో తుది చార్జిషీటు దాఖలు చేశారు.

వంశీపై కేసులో అదనపు సెక్షన్లు చేరాయి

- అవి ఏడేళ్లకుపైగా శిక్షకు వీలున్నవే
- పూర్తి వివరాలు సమర్పించేందుకు సమయం ఇవ్వండి
- హైకోర్టును అభ్యర్థించిన హోంశాఖ జీపీ
- విచారణ సోమవారానికి వాయిదా




అమరావతి/గన్నవరం/విజయవాడ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): అక్రమ మైనింగ్‌కి సంబంధించి నమోదు చేసిన కేసుల్లో బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి వివరణ తీసుకొనేలా కృష్ణా జిల్లా, గన్నవరం పోలీసులను ఆదేశించాలని కోరుతూ వైసీపీనేత వల్లభనేని వంశీ హైకోర్టులో వేర్వేరుగా దాఖలు చేసిన రెండు పిటిషన్లపై గురువారం విచారణ జరిగింది. వంశీ తరఫున న్యాయవాది దుష్యంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. మైనింగ్ యాక్ట్ కింద పిటిషనర్‌పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అన్నీ ఏడేళ్లలోపు శిక్షకు వీలున్నవేనన్నారు. నోటీసులు ఇచ్చి వివరణ తీసుకొనేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. హోంశాఖ ప్రభుత్వ న్యాయవాది జయంతి స్పందిస్తూ.. వంశీపై నమోదు చేసిన కేసులలో పోలీసులు అదనపు సెక్షన్లు చేర్చారన్నారు. అవన్నీ ఏడేళ్ల పైబడి శిక్షకు వీలున్నవేనన్నారు. పూర్తి వివరాలు సమర్పించేందుకు విచారణను సోమవారానికి వాయిదా వేయాలని కోరారు. వంశీ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి అదనపు సెక్షన్లు చేర్చలేదన్నారు. ఇరువైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ విచారణను ఈనెల 17కి వాయిదా వేశారు. కాగా, వంశీపై గన్నవరం 8వ అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో రెండు పీటీ వారెంట్లను గురువారం పోలీసులు దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు. విజయవాడ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై గురువారం వాదనలు జరిగాయి. వంశీ న్యాయవాది సత్యశ్రీ తన వాదనలను వినిపించారు. వాదనల అనంతరం న్యాయాధికారి హిమబిందు తదుపరి వాదనలను ఈనెల 17వ తేదీకి వాయిదా వేశారు. కాగా, ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఉన్న వల్లభనేని వంశీ కేసు ప్రజాప్రతినిధుల కోర్టుకు బదిలీ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ కోర్టులో 400కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

రంగన్నపై విషప్రయోగం?

- స్లో పాయిజన్ ఇచ్చినట్టు అనుమానం.. దర్యాప్తులో వేగం పెంచిన సిట్

కడప/పులివెందుల, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి వాచ్‌మాన్ రంగన్న విషప్రయోగం వల్ల చనిపోయారనే ప్రచారం సాగుతోంది. ఆయన మరణానికి స్లోపాయిజన్ కారణం కావచ్చుననే చర్చ జరుగుతోంది. ఆయన మృతదేహం నుంచి 20 రకాల నమూనాలను రీ పోస్టుమార్టం సమయంలో ఫోరెన్సిక్ బృందం గత శనివారం సేకరించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఈ నమూనాలను నాలుగు ల్యాబ్‌లకు పంపారు. వాటి నుంచి రిపోర్టులు వస్తేగానీ రంగన్న మృతికి గల అసలు కారణం తెలీదు. మరోవైపు సిట్ బృందం తన దర్యాప్తు ముమ్మరం చేసింది. గురువారం ఈ బృందంలోని కొందరు అధికారులు పులివెందులలోని బాకరాపురంలోని రంగన్న ఇంటిని, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితిపై చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో రంగన్న ఆరోగ్య సమస్యలతో ఏమైనా బాధపడుతుండేవారా అని విచారించారు. రంగన్న మృతిచెందిన రోజు ఉదయం సెక్యూరిటీ ఎవరు ఉన్నారనే విషయాన్ని అక్కడ అడిగి తెలుసుకున్నారు. ఈ వివరాలన్నింటినీ క్షుణ్ణంగా రాతపూర్వకంగా నమోదు చేసినట్లు తెలిసింది. అలాగే రంగన్న ఎన్ని గంటలకు అస్వస్థతకు గురయ్యారు, ఎన్ని గంటలకు పులివెందుల ఆస్పత్రికి తీసుకెళ్లారు, అక్కడి నుంచి రిమ్స్‌కు ఎప్పుడు తరలించారనే వివరాలను విచారణలో భాగంగా మొదటి రోజు సేకరించినట్లు తెలిసింది. పులివెందుల ఆస్పత్రిలో ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇచ్చారు, ఏయే మందులు వాడారనే వివరాలను రెండోరోజు విచారణలో భాగంగా అక్కడి వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



ఐదుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏకగ్రీవం

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా నామినేషన్లు వేసిన ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ నెల 29న ఖాళీకానున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు టీడీపీ నుంచి బీటీ నాయుడు, బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, జనసేన నుంచి కొణిదెల నాగబాబు, బీజేపీ నుంచి సోము వీర్రాజు నామినేషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గురువారం నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడంతో ఈ ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి వనితారాణి ప్రకటించారు.

7 నెలలు... 3 లక్షల కోట్లు!

» పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం.. 3,12,326 ఉద్యోగాలు

» మండలిలో పరిశ్రమల మంత్రి భరత్



అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ద్వారా గత ఏడు నెలల కాలంలో 31 ప్రతిపాదనలు ఆమోదించామని రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ తెలిపారు. జనవరి 25లోపు రూ.3,10,848 కోట్ల విలువైన పెట్టుబడుల ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ప్రతిపాదనల ప్రకారం 3,12,326 ఉద్యోగాల కల్పన జరిగేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. గురువారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. గత 8 నెలల్లో రాష్ట్రంలో 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారన్నారు. భూములు తీసుకుని నిర్ణీత కాలంలో నిర్మాణం చేయని 200 కేటాయింపులను రద్దు చేశామన్నారు.

జగన్ ఆరోగ్య శ్రీ బకాయిలు 2,534 కోట్లు

» ఈహెచ్ఎస్ సేవలు పూర్తి స్థాయిలో అందిస్తాం: సత్యకుమార్



అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు తమకు వచ్చాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులతో సమావేశం పెట్టి, పూర్తి స్థాయిలో ఈహెచ్ఎస్ కింద సేవలు అందేలా చూస్తామన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద రూ.2,534 కోట్లు బకాయిలు పెట్టిపోగా, వాటిని చెల్లిస్తూ వస్తున్నామని గురువారం శాసనమండలిలో తెలిపారు. ఎయిడెడ్ స్కూళ్ల ఉద్యోగులకు యాజమాన్యం నిర్ణీత మొత్తం చెల్లిస్తే ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స అందించేందుకు తాము సిద్ధమన్నారు. ఈహెచ్ఎస్ సరిగ్గా అమలు జరగడం లేదని, నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఉద్యోగుల మెడికల్ బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడంతో మెడికల్ రీయింబర్స్‌మెంట్ పెట్టుకోమంటున్నారని పీడీఎఫ్ సభ్యులు ఇళ్లా వెంకటేశ్వరరావు, లక్ష్మణరావులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

జూన్‌కు టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తాం

» అవకతవకలపై కమిటీ విచారణ.. నివేదిక రాగానే చర్యలు

» త్వరలో బ్యాంకుల బకాయిలూ చెల్లిస్తాం: మంత్రి నారాయణ



అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న టిడ్కో ఇళ్ల(430, 365 చదరపు అడుగులవి)ను ఈ ఏడాది జూన్ 12 నాటికి పూర్తి చేస్తామని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల పేర్లను మార్చేయడంపై గురువారం శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), వేగుళ్ల జోగేశ్వరరావు, రెడ్డప్పగారి మాధవిరెడ్డి, పల్లె సింధూరరెడ్డి, విజయశ్రీ, గౌతు శిరీష, పల్లా శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. '2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేసిన టిడ్కో ఇళ్లలో 2,38,365 ఇళ్లను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. 22,640 మంది లబ్ధిదారులను తొలగించి వారేవారికి వాటిని కేటాయించింది. గత ఐదేళ్లలో 57,040 ఇళ్లను మాత్రమే వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసింది. లబ్ధిదారుల మార్పు, ఇతర అవకతవకలపై కమిటీ విచారణ చేస్తోంది. ఆ నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం. మరో 77,606 మందికి ఇళ్లు ఇవ్వకుండానే వారి పేరు మీద బ్యాంకు లోన్లు తీసుకున్నారు. దీంతో ఇళ్లు లేకుండానే వారిపై ఈఎంఐ భారంతోపాటు ఎన్‌పీఏకి బ్యాంకులు వెళ్తున్నాయి. లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారి బ్యాంకు లోన్లు చెల్లించేందుకు సీఎం చంద్రబాబు రూ.140 కోట్లకు అనుమతి ఇచ్చారు. త్వరలోనే బ్యాంకుల బకాయిలు చెల్లిస్తాం. టిడ్కో ఇళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు హడ్కో రూ.4,460 కోట్లు రుణం మంజూరు చేసింది' అని వివరించారు. విశాఖలో ట్రాఫిక్ డైవర్షన్ కోసం ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తున్నామని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు చెప్పారు. కృష్ణానదిపై వైకుంఠపురం వద్ద కొత్త బ్యారేజీ నిర్మాణం, కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు, కేసీ కెనాల్‌కు నీరందించేలా 20 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో గుండ్రేవుల ప్రాజెక్టు గురించి గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు.

స్కాములు జరిగితే ఎంక్వైరీ వేసుకోండి: బొత్స



అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రంలో 2019-24 మధ్య స్కాములు జరిగాయంటూ కూటమి ప్రభుత్వం పదేపదే విమర్శలు చేస్తోంది. రుజువులుంటే ఎంక్వైరీ చేసుకోమని చెప్పాం' అని శాసనమండలిలో వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం అసెంబ్లీ బయట ఆయన మీడియాతో మాట్లాడారు. 'మండలిలో మేం అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం లేదు. 2014-19 మధ్య జరిగిన వాటిపైనా చర్చించాలని అడిగాం. మంత్రులు అభ్యంతరకర భాష వాడుతున్నారు. విపక్ష సభ్యుల్ని కించపర్చడమే పనిగా పెట్టుకున్నారు. ముఖ్యంగా జగన్ పేరు ప్రస్తావించడాన్ని ఖండిస్తున్నాం. విశాఖ భూముల సిట్ రిపోర్టు బయట పెట్టమన్నాం. మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు మ్యాండేట్ కాదు. వీటిపై కూటమి ప్రభుత్వానికి స్పష్టత, నిర్దిష్ట ఆలోచన లేదు' అని మండిపడ్డారు.

వెలుగు బాట

(మొదటి పేజీ తరువాయి)



వేల కోట్ల రూపాయల భారం పడింది. ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టేలా తొమ్మిది సార్లు ధరలు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కింది. ఈ రంగంలో ముప్పై సంవత్సరాల క్రితమే సంస్కరణలు టీడీపీ తెచ్చింది. ఆ ఫలితాలను సొమ్ము చేసుకున్న కాంగ్రెస్ పార్టీ 2004లో ఉచిత విద్యుత్ పేరుతో తిరోగమనంలోకి ఆ రంగాన్ని తీసుకెళ్లింది. రాష్ట్ర విభజన తర్వాత లోటు విద్యుత్‌ను పూడ్చి 2018నాటికి మిగులు విద్యుత్ స్థాయికి టీడీపీ తీసుకొచ్చింది. అయితే, గత ఐదేళ్లలో అరాచక ప్రభుత్వం మళ్లీ విద్యుత్ రంగాన్ని తిరోగమనంలోని తీసుకెళ్లింది. కమీషన్ల కోసం పీపీఏలు రద్దు చేసుకుని. కేంద్రం చెప్పినా వినకుండా, హైకోర్టు మొట్టికాయలు వేసినా మొండిగా ముందుకెళ్లి అన్యాయంగా ప్రజల సొమ్ము 9వేల కోట్ల రూపాయలను ఒప్పందాల రద్దుకు చెల్లించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కీలకమైన విద్యుత్ రంగాన్ని సంస్కరిస్తున్నాం. వృథా తగ్గించి, ఉత్పత్తి పెంచి నాణ్యమైన విద్యుత్ రైతులకు పగటి పూట తొమ్మిది గంటలు ఇస్తున్నాం. ఇంధన రంగంలో పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించనున్నాం. రాబోయే నాలుగేళ్లలో విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలకు మాటిస్తున్నాను." అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

కరెంటు స్వాపింగ్‌కు శ్రీకారం

"ప్రజలనే విద్యుత్ ఉత్పత్తిదారులుగా తీర్చిదిద్ది కరెంటు స్వాపింగ్ విధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ పలకలు ఏర్పాటు చేసి సొంత అవసరాలకు ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం. మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వమే యూనిట్ రూ.2.09తో కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వాలకు ఇప్పటి వరకూ ఎక్సైజ్, మైనింగ్, పెట్రోల్, డీజిల్ లాంటి వాటితోనే ఆదాయం అధికంగా ఉంది. ఇప్పుడు విద్యుత్ కూడా ఆదాయం తెచ్చిపెట్టబోతోంది. రాష్ట్రంలో 160గిగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. విద్యుత్ రంగంలో ఇప్పటికే ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 3.70లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి."

కొనుగోలు వ్యయం తగ్గిస్తాం

"రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాం. యూనిట్ కొనుగోలు ధరను 5.16రూపాయల నుంచి 4.80రూపాయలకు తగ్గిస్తాం. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. కృష్ణపట్నం స్టేజ్ 2, వీటీపీఎస్ స్టేజ్ 5, పోలవరం హైడ్రో పవర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత ప్రభుత్వం చేసిన జాప్యం వల్ల అదనపు భారం పడుతోంది. ఒక అసమర్థుని వల్ల రూ.62,826కోట్ల అప్పు... రూ.1,12,422 కోట్లకు పెరిగింది. ఉత్పత్తి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో వ్యవహరిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా మనకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి 1.07 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటివరకు వెనుకబడి ఉన్నాం. దీనిని అధిగమించడం కోసం రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. ట్రాన్స్ మిషన్ కెపాసిటీ పెంపునకు రూ.16,500కోట్లు ఖర్చు చేయబోతున్నాం." అని సీఎం వెల్లడించారు.

కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా: మంత్రి గొట్టిపాటి

పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గడిచిన తొమ్మిది నెలల్లో 40వేల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, మరో పాతిక వేలు ఇవ్వబోతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన సభ్యులు కళా వెంకట్రావ్, ప్రత్తిపాటి పుల్లారావు, జయ నాగేశ్వరరెడ్డి, పులివర్తి రామాంజినేయులు, వసంత కృష్ణప్రసాద్, పార్థసారథి, బండారు సత్యానందం, కాల్వ శ్రీనివాసులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి గొట్టిపాటి బదులిచ్చారు.

ఆర్‌వోఆర్ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ భూ హక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాల సవరణ బిల్లు-2025కు శాసన సభ ఆమోదం తెలిపింది. అప్పిలేట్ అధికారాలను డీఆర్‌వోల నుంచి ఆర్డీవోలకు బదిలీ చేస్తూ ప్రతిపాదించిన ఈ ఆర్‌వోఆర్ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా.. దీనిపై ఎలాంటి చర్చ లేకుండానే సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

బీసీలకు సోలార్ సబ్సిడీ రూ.80వేలు

» ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు

» ఇతరులకు సబ్సిడీ 60వేలు: సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగించుకునేందుకు బీసీలకు అదనంగా రూ.20 వేల సబ్సిడీ అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ శాఖపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూర్యఘర్ పథకం ద్వారా రాష్ట్రంలో ప్రతి కుటుంబం విద్యుత్ తయారీలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లను అందిస్తామని, ఇతరులకు రూ.60వేలు సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. బీసీలకు దీనికి అదనంగా మరో రూ.20వేలు కలిపి రూ.80వేలు సబ్సిడీని తమ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సూర్యఘర్ పథకం కింద ప్రతి ఇంటిపై 2కిలోవాట్ల సామర్థ్యంతో సౌర పలకలను ఏర్పాటు చేయించి సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఏపీలో సరాసరి ప్రతి ఇంటికి 100యూనిట్ల విద్యుత్ అవసరం ఉందని, సూర్యఘర్ ద్వారా మిగిలే విద్యుత్ డిస్కమ్‌ల ద్వారా కొనుగోలు చేసి ప్రతి ఇంటికి డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది 20లక్షల ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేసి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి శ్రమించబోతున్నామని తెలిపారు. మరోవైపు రైతుల వ్యవసాయ పంపుసెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని, పీఎం కుసుమ్ కింద దీన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని ప్రజల్లో కనీసం పది వేల మందిని సోలార్‌కు ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే పొరుగు రాష్ట్రాల నుంచి విద్యుత్ స్వాపింగ్ ద్వారా రోజూ రూ.7కోట్ల మేర ఆదా అవుతోందని, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ చేంజర్ కాబోతోందని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సీఎం స్ఫూర్తితో తమ ఇంటికి, కార్యాలయానికి, పరిశ్రమలకు సోలార్ ప్యానళ్లు వాడటంతో విద్యుత్ ఖర్చు సగం తగ్గిందని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ సూర్య శక్తిని ఒడిసి పట్టినందుకు సీఎం నారా చంద్రబాబునాయుడు పేరు నారా సూర్యబాబునాయుడుగా మారుతుందేమో అన్నారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... 'మీరేదో కరెంట్ షాక్ ఇవ్వాలనుకుంటున్నారు నాకు..' అని వ్యాఖ్యానించడంతో సభ్యులంతా నవ్వేశారు.

2030 వరకూ మద్యం తాగేవారిని తాకట్టు పెట్టారు: కొల్లు

ఎక్సైజ్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి రూ.458కోట్లకు డిమాండ్‌ను ప్రతిపాదిస్తూ మంత్రి కొల్లు రవీంద్ర సభలో ప్రతిపాదించగా సభ ఆమోదించింది. కొల్లు మాట్లాడుతూ గతంలో మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చిన జగన్ మద్యం ఆదాయం కోసం అమ్మకాలు పెంచారని ఆరోపించారు. 2030 వరకు మద్యం తాగేవారిని తాకట్టు పెట్టారని, రూ.36వేల కోట్లు అప్పులు అధిక వడ్డీతో తెచ్చారని మండిపడ్డారు. కాగా, రెవెన్యూ మంత్రి తరఫున రెవెన్యూ పద్దును హోంమంత్రి అనిత సభలో ప్రవేశపెట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖకు రూ.3,840 కోట్లకు ప్రతిపాదించగా సభ ఆమోదం తెలిపింది. కాగా, గవర్నర్, మంత్రివర్గానికి సంబంధించిన గ్రాంట్ రూ.13కోట్లు, సాధారణ పరిపాలనశాఖ, ఎన్నికలకు రూ.793 కోట్లు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.2కోట్లు, రాష్ట్ర లెజిస్లేచర్‌కు రూ.140కోట్లకు సీఎం తరఫున ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ డిమాండ్‌ను ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది.

ఏయూ మాజీ వీసీపై విజిలెన్స్

» అక్రమాలపై విచారణ.. 60 రోజుల్లో నివేదిక

» బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

» వర్సిటీకి మళ్లీ పూర్వవైభవం తెస్తాం: లోకేశ్



అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రసాదరెడ్డి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై 60 రోజుల్లోగా విజిలెన్స్ విచారణను పూర్తిచేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గురువారం ఉదయం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, విష్ణుకుమార్‌రాజు, కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఏయూలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. 'మాకు అందిన సమాచారం ప్రకారం.. రూసా నిధుల దుర్వినియోగం, ఇస్రో నుంచి వచ్చిన రూ.25లక్షలను ఖర్చుచేసే విషయంలో నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదు అందింది. అవినీతి, అధికార దుర్వినియోగం, విద్యార్థులను రాజకీయ కార్యకలాపాలకు వినియోగించారని మా దృష్టికి వచ్చింది. మాజీ సీఎం జగన్ విశాఖపట్నం వెళితే ఆయనకు స్వాగతం పలికేందుకు తరగతులు నిలిపివేసి విద్యార్థులను రోడ్లపై నిలిపారు. ఏయూ రిజిస్ట్రార్ సహా అనేక అక్రమ నియామకాలు చేశారు. దూరవిద్య పరీక్షల నిర్వహణలో ప్రైవేటు కళాశాలల నుంచి లంచాలు తీసుకోవడం, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించివైసీపీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించడం వంటి తీవ్రమైన అభియోగాలు మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై వచ్చాయి. దీనిపై ఇన్‌చార్జి వీసీ ఒక కమిటీని నియమించి అవకతవకలపై నివేదిక కోరారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు 60 రోజుల్లోనే విచారణ పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదికను అందించాలని విజిలెన్స్‌ను ఆదేశిస్తాం. ఆ నివేదిక వచ్చిన వెంటనే వర్సిటీలో అక్రమాలకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు. మరోసారి ఇలాంటి పొరపాటు చేయాలంటే భయపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏయూలో విద్యనభ్యసించిన ఎందరో ప్రముఖులు పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులుగా రాణించారు. ఏయూలో చదివిన వ్యక్తి ఈరోజు బ్యాంక్ ఆఫ్ అమెరికాకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేల్లో చాలామంది ఏయూలో చదువుకుని ఈ స్థాయికి వచ్చారు. నన్ను విద్యాశాఖ మంత్రిగా నియమించేటప్పుడు ఈ ఐదేళ్లలో ఒక్క ప్రభుత్వ వర్సిటీ అయినా టాప్-100 ర్యాంకింగ్‌లో ఉండాలని సీఎం చెప్పారు. అందుకే ఖరగ్‌పూర్ ఐఐటీలో మ్యాథ్స్ ప్రొఫెసర్‌గా పనిచేసిన రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించాం. ఈ వర్సిటీలో విద్యా ప్రమాణాలు పెంచి మళ్లీ పూర్వవైభవం తీసుకువస్తాం' అని లోకేశ్ హామీ ఇచ్చారు.

సమగ్ర విచారణ జరిపించాలి: ఎమ్మెల్యేలు

అంతకుముందు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి హయాంలో ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అవినీతి, అక్రమాలను వివరించారు. 'ప్రసాదరెడ్డి నిబంధనలకు విరుద్ధంగా ప్రొఫెసర్ల నియామకాలు చేశారు. ఆయనకు నచ్చని ప్రొఫెసర్లు 10 నిమిషాలు ఆలస్యంగా వస్తే రూ.25వేలు ఫైన్ వేశారు. తాను వస్తున్నప్పుడు నిలబడలేదనే కారణంగా మరో ఇద్దరు ఎస్టీ ప్రొఫెసర్లపై లేనిపోని ఆరోపణలు మోపి సస్పెండ్ చేశారు. నిధులు దారి మళ్లించారు. ఏయూను ఒక పార్టీకి అడ్డాగా మార్చారు. వర్సిటీ సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఇలాంటి వ్యవహారాలు భవిష్యత్తులో జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి' అని పల్లా శ్రీనివాసరావు కోరారు. వెలగపూడి రామకృష్ణ మాట్లాడుతూ, 'ఎంతో ఘన చరిత్ర ఉన్న ఆంధ్రా యూనివర్సిటీని మాజీ వీసీ ప్రసాదరెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చేశారు. జగన్ హెలికాప్టర్ దిగడానికి హెలిప్యాడ్ కోసం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో సుమారు 71.05 ఎకరాల్లో 50 నుంచి 70 సంవత్సరాల నాటి భారీ వృక్షాలను నరికేశారు' అని ఆరోపించారు. జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల ఎంపిక, బి-ఫారాలు ఇవ్వడం, ప్రచారం కూడా వర్సిటీ కేంద్రంగానే నిర్వహించారని గణబాబు తెలిపారు. ఏయూలో భూములు కబ్జాలు, ఆక్రమణలకు గురయ్యాయని, దీనిపైనా విచారణ జరిపి వర్సిటీ భూములను కాపాడాలని, మద్యం, డ్రగ్స్ వర్సిటీలోకి వెళ్లకుండా అరికట్టాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కోరారు. ఏయూను రాజకీయ క్రీడలకు వేదికగా మార్చేయడం విచారకరమని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఆంధ్రా వర్సిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్సిటీలను ప్రక్షాళన చేయాలని కోరారు.

ఇస్తే రాజ్యసభ... లేకుంటే విశ్రాంతి

» ఎమ్మెల్సీ ఇస్తామంటే ఇష్టం లేదన్నాను: యనమల



అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): 'సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉన్నతమైన పదవులన్నీ అనుభవించా. రాజ్యసభ సభ్యుడిగా రెండు మూడు సార్లు అవకాశం వచ్చినా పార్టీ సర్దుబాట్లలో పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. అవకాశం ఇస్తే రాజ్యసభ సభ్యుడిగా వెళ్లాలని ఉంది' అని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. అసెంబ్లీ లాబీలోని తన చాంబర్‌లో గురువారం ఆయన విలేకరులతో చిట్‌చాట్ చేశారు. యనమల ఎమ్మెల్సీ పదవీ కాలం ఈ నెల 29తో ముగియనుంది. "రాజ్యసభ అవకాశం దక్కకపోతే విశ్రాంతి తీసుకోవాలన్న ఆలోచనలో ఉన్నా. ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన రోజు సీఎం చంద్రబాబు నాకు ఫోన్ చేసి.. 'ఫలానా వాళ్లకు ఎమ్మెల్సీలు ఇస్తున్నా. మీకు మరోసారి ప్రాతినిధ్యం వహించాలని ఉందా' అని అడిగారు. ఇష్టం లేదని చెప్పా' అని అన్నారు.

గత ప్రభుత్వ నిర్వాకంతోనే!

విద్యుత్ సంస్థలకు నష్టాలపై ఎమ్మెల్యే పార్థసారథి

అమరావతి, మార్చి13 (ఆంధ్రజ్యోతి): 'టీడీపీ ప్రభుత్వంలో 2014-19 మధ్య మిగులు విద్యుత్ ఉంది. వివిధ విద్యుత్ కొనుగోలు సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో విద్యుత్ తయారీ సంస్థలు నష్టాల్లో కూరుకుపోయాయి' అని ఆదోని బీజేపీ ఎమ్మెల్యే వీ పార్థసారథి చెప్పారు. గురువారం మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. 'గత ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది. కూటమి ప్రభుత్వం వినియోగదారులపై భారం మోపకుండా మెరుగైన విద్యుత్ అందిస్తోంది' అని ఎమ్మెల్యే వివరించారు.

ఐదేళ్లలో పంచభూతాలనూ మింగేశారు

» శాసన మండలిలో అధికార పార్టీ సభ్యుల మండిపాటు.. సభ నుంచి వైసీపీ వాకౌట్

అమరావతి, మార్చి 13(అమరావతి): గత ప్రభుత్వంలో సెంటు పట్టా భూముల కొనుగోలు పేరిట వైసీపీ నేతలు చేసిన స్కాం ముందు హర్షద్ మెహతా, నీరవ్ మోదీ ఎందుకూ పనికిరారని అధికార పార్టీ సభ్యులు మండిపడ్డారు. 2019-24 మధ్యకాలంలో జరిగిన స్కాంలపై గురువారం మండలిలో లఘు చర్చలో భాగంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ క్రిమినల్ కేసులు, మనీల్యాండరింగ్ కేసులు ఉన్న వ్యక్తి రాష్ట్రాన్ని ఎలా పాలిస్తాడో గత పాలన చూస్తే అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. సెంటు పట్టా పేరుతో రూ.వేల కోట్లు కొట్టేశారని ఆరోపించారు. వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి విశాఖలో బినామీల పేరుతో 600 ఎకరాలు కొనుగోలు చేశారని అన్నారు. అటవీ భూములు కొట్టేసిన సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముందస్తు బెయిల్ కోసం తిరుగుతున్నారని అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో జరిగిన అన్ని స్కాంలపైనా విచారణలు జరుగుతున్నాయని, నివేదికలు వచ్చాక సభలో పెట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి స్కాంపైనా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి అన్నారు. 2016లో విశాఖలో జరిగిన భూ స్కాంలో విచారణ జరిపేందుకు ఏం చర్యలు తీసుకున్నారని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. గత సీఎం భూ బకాసురుడిలా ఇష్టానుసారం దోచుకున్నారని, అన్ని అంశాలపైనా సిట్‌తో విచారణ జరుపుతామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. భూ బకాసురుడు అంటూ కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. పోర్టులపై వైసీపీ సభ్యుడు తూమాటి మాధవరావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి బీసీ జనార్దనరెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు. కాకినాడ సీపోర్టు సెజ్‌లో వాటాలు ఎవరు కొన్నారో, ఎవరు లబ్ధి పొందారో ప్రజలందరికీ తెలుసన్నారు. అరబిందో పేరు మీద వాటాలు ఎవరు రాయించుకున్నారో కూడా తెలియకుండా వైసీపీ సభ్యులు సభలో మాట్లాడితే ఎలాగని ప్రశ్నించారు. అధికారుల భార్యలు స్టార్ హోటళ్లలో వసూళ్లు చేస్తున్నారంటూ 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'మేడమ్ సార్..' కథనంపైనా విచారణ చేయాలని బొత్స కోరారు.

త్వరలో కొత్త పెన్షన్లు



» వైసీపీ హయాంలో 24 లక్షల పింఛన్లు తొలగించారు: మంత్రి

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అర్హులైన వారందరికీ త్వరలో కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సామాజిక పింఛన్ల తొలగింపు అంశంపై గురువారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నడిచింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2లక్షల పింఛన్లను తొలగించారని వైసీపీ సభ్యులు ఆరోపించారు. దీనికి మంత్రి దీటుగా సమాధానం ఇచ్చారు. మృతి చెందిన వారి పింఛన్లు మాత్రమే తొలగించామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అనర్హులకు భారీగా పింఛన్లు ఇచ్చిందని, శాస్త్రీయంగా విచారణ చేసి ఇప్పటివరకు వారిలో 14,967 మందిని మాత్రమే తొలగించామని చెప్పారు. కొత్త పింఛన్లు ఎప్పటినుంచి ఇస్తారో చెప్పాలని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. సామాజిక పింఛన్లు ఇవ్వడాన్ని ప్రారంభించింది ఎన్టీఆర్ అని, రూ.200 పింఛన్‌ను వెయ్యికి, తర్వాత రూ.2వేలకు పెంచింది టీడీపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. రూ.2వేల నుంచి రూ.3వేలు చేయడానికి వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఒకేసారి రూ.4వేలకు పెంచిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే సిక్స్ స్టెప్ వ్యాలిడేషన్ పేరిట 10లక్షల మంది అర్హుల పెన్షన్లు రాజకీయ కారణాలతో తొలగించారని, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల మంది పెన్షన్లు తొలగించారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి నెలకు రూ.1,300 కోట్లు ఖర్చుపెడితే కూటమి ప్రభుత్వం రూ.2,700 కోట్లు ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. దివ్యాంగులకు పింఛన్ పెంచి ఇస్తున్నామని తెలిపారు. వైసీపీ శ్రేణులకు పింఛన్లు ఇవ్వొద్దని సీఎం ఆదేశించారన్న ఆరోపణలను మంత్రులు అచ్చెన్నాయుడు, పార్థసారథి తిప్పికొట్టారు. అర్హత లేనివారికి ఇవ్వొద్దని మాత్రమే చెప్పారని, సభను తప్పుదోవ పట్టించేందుకు వైసీపీ సభ్యులు ప్రయత్నిస్తున్నారని మంత్రులు విమర్శించారు. ఆడబిడ్డ నిధి పథకం అమలు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి తెలిపారు.

జగనన్న కాలనీల్లో అవినీతి



» విజిలెన్స్ నివేదిక రాగానే చర్యలు: మంత్రి కొలుసు

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): జగనన్న కాలనీల్లో అవినీతిపై శాసనమండలిలో గురువారం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. టీడీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను వెల్లడించారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల్లో రాష్ట్రవ్యాప్తంగా అవినీతి, అక్రమాలు జరిగాయని తెలిపారు. భూసేకరణ మొదలు, లబ్ధిదారులకు కేటాయించే వరకు అన్ని అవకతవకలపైనా ఫిర్యాదులు అందాయని చెప్పారు. భూమి విలువ పెంపు, మౌలిక సదుపాయాల కల్పనలోనూ అక్రమాలపై ఫిర్యాదులొచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ.11,341 కోట్లు ఖర్చు చేసి గ్రామాలకు దూరంగా, నివాసయోగ్యం కాని భూములను కొనుగోలు చేసిందని మంత్రి విమర్శించారు. కొన్నిచోట్ల శ్మశాన స్థలాలు, ఆవ భూములను ఇళ్ల స్థలాలకు కేటాయించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అన్ని అక్రమాలపైనా విచారణ కొనసాగుతోందని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతప్రభుత్వంలో పేదలకు ఇళ్ల నిర్మాణం పేరిట అస్మదీయ కాంట్రాక్టర్లకు అప్పగించి నిధులు కాజేశారని ఆరోపించారు. దీనిపైనా విచారణ జరిపి రికవరీ చేయడం సహా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణం బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

ఫిర్యాదు చేసినా కలెక్టర్ పట్టించుకోలేదు: మండలి చైర్మన్

భీమవరంలో పేదల ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని మండలి చైర్మన్ మోషేన్ రాజు అన్నారు. కాంట్రాక్టర్లు పేదల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని కలెక్టర్‌కు రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. తన లేఖపై విచారణ జరపకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణంలో అవినీతిపై చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి తెలిపారు.

ప్రాజెక్టులకు నిధుల వినియోగం ఇలాగేనా?

- 21,640 కోట్లలో 58 శాతమే ఖర్చు
- పోలవరానికి కేటాయింపులు పెరిగాయ్

న్యూఢిల్లీ, మార్చి 13: వివిధ నీటి ప్రాజెక్టుల కోసం కేంద్ర జలశక్తి శాఖకు కేటాయించిన నిధుల వినియోగం తీరుపై జలవనరులపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీసంఘం అసంతృప్తి వ్యక్తంచేసింది. 2024-25లో సవరించిన కేటాయింపులు రూ.21,640 కోట్లు కాగా.. గత డిసెంబరు చివరకు అందులో 58% మాత్రమే ఖర్చుచేయడాన్ని తప్పుబట్టింది. నిధుల విడుదల, ప్రాజెక్టుల అమలులో ఆలస్యం వల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమైందని తెలిపింది. నిధులు సక్రమంగా వినియోగించేందుకు పర్యవేక్షక-అమలు వ్యవస్థలను తక్షణం బలోపేతం చేయాలని జలశక్తి శాఖకు సూచించింది. ఈ మేరకు తన నివేదికను బుధవారం పార్లమెంటుకు సమర్పించింది. పోలవరం జాతీయ ప్రాజెక్టు సహా పలు ప్రాజెక్టులకు కేటాయింపు లు పెంచడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. 2024-25లో జలశక్తి శాఖకు 21,323.10 కోట్లు మాత్రమే కేటాయించగా.. 2025-26లో 25,276.83 కోట్లకు పెంచారని తెలిపింది. పోలవరం ప్రాజెక్టుకు, భూగర్భ జలవనరుల నిర్వహణ, రివర్ బేసిన్ అభివృద్ధికి నిధులు పెంచడం వల్లే బడ్జెట్ పెరిగినట్లు తెలిపింది. పోలవరం పనుల పురోగతిని కమిటీ పరిశీలించింది. '2024-25లో ఈ ప్రాజెక్టుకు కేంద్రం 5,512.50 కోట్లు కేటాయించగా.. తాజా బడ్జెట్‌లో రూ.5,936 కోట్లకు పెంచింది. 2026 మార్చికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. గడువు మరో ఏడాది పొడిగించేలా నిబంధనలు చేర్చారు. 41.15 మీటర్ల ఎత్తులో ప్రా జెక్టు తొలిదశ అంచనా వ్యయం రూ.30,436.95 కోట్లకు కేంద్రం ఆమోదించింది' అని పేర్కొంది. అలాగే దేశంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలూ సమగ్ర, భవిష్యత్ దృక్పథంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం తప్పనిసరి చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీ సంఘం పేర్కొంది. ఈ కమిటీకి టీడీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి చైర్మన్‌గా ఉన్నారు.

60 ఏళ్లకే ఆయుష్మాన్ వయ వందన కార్డులు

ప్రజల సామాజిక-ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని వర్తింపజేయాలని పార్లమెంటరీ ప్యానెల్ సూచించింది. ముఖ్యంగా ఆయుష్మాన్ వయ వందన కార్డులను 70 ఏళ్లు నిండిన సీనియర్ సిటిజెన్లకు మాత్రమే పరిమితం చేశారని.. ఈ వయోపరిమితిని హేతుబద్ధం చేసి 60 ఏళ్లకు స్థిరీకరించాలని సిఫారసు చేసింది. తీవ్ర అనారోగ్యాలకు చికిత్సపై జనం భారీగా ఖర్చుచేయాల్సి వస్తోందని.. ఈ నేపథ్యంలో ఆరోగ్య బీమా కవరేజీని కుటుంబానికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని సిఫారసు చేసింది. ఆరోగ్యం-కుటుంబ సంక్షేమంపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీసంఘం ఈ మేరకు రాజ్యసభకు నివేదిక సమర్పించింది.

స్పేడెక్స్ అన్ డాకింగ్ విజయవంతం

కక్ష్యలో ఛేజర్, టార్గెట్‌లను వేరు చేసిన ఇస్రో

భవిష్యత్తులో భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే చంద్రయాన్-4, గగన్‌యాన్‌లకు లైన్ క్లియర్

బెంగళూరు, మార్చి 13: స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) మిషన్‌లో భాగంగా రెండు నెలల క్రితం ఎస్‌డీఎక్స్-01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్-02 (టార్గెట్) ఉపగ్రహాలను కక్ష్యలో అనుసంధానం (డాకింగ్) చేసిన ఇస్రో.. తాజాగా వాటిని వేరు చేసినట్టు (అన్‌డాకింగ్) తెలిపింది. ఈ ప్రక్రియ విజయవంతమైందని ప్రకటించింది. ఉపగ్రహాలను నింగిలోనే అనుసంధానం చేసే మిషన్‌లో భాగంగా గత ఏడాది డిసెంబరు 30న ఇస్రో ఛేజర్, టార్గెట్ అనే జంట ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి పంపింది. పలు ప్రయత్నాల అనంతరం జనవరి 16న వాటిని విజయవంతంగా డాకింగ్ చేసింది. దీంతో అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ రికార్డు నెలకొల్పింది. తాజాగా ఆ జంట ఉపగ్రహాలను విజయవంతంగా అన్‌డాకింగ్ చేసింది. ఈ ప్రయత్నాలు సక్సెస్ కావడంతో మరింత కచ్చితత్వం కోసం ఇస్రో భవిష్యత్తులో మరిన్ని డాకింగ్, అన్‌డాకింగ్ విన్యాసాలు చేపట్టే అవకాశం ఉంది.

అద్భుత వీడియోలు పంచుకున్న ఇస్రో

సొంతంగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, చంద్రయాన్-4, గగన్‌యాన్ వంటి ప్రతిష్ఠాత్మక భవిష్యత్ మిషన్లను సజావుగా నిర్వహించడానికి మార్గం సుగమం చేస్తూ ఇస్రో స్పేడెక్స్ ఉపగ్రహాలను విజయవంతంగా వేరు చేసింది. కక్ష్యలో విడిపోతున్న ఉపగ్రహాలకు సంబంధించిన అద్భుత దృశ్యాలకు సంబంధించి ఇస్రో ఎక్స్‌లో రెండు వీడియోలు పోస్టు చేసింది. అందులో ఛేజర్ నుంచి టార్గెట్ విడిపోతున్న దృశ్యం స్పష్టంగా కనిపించింది. కాగా, స్పేడెక్స్ మిషన్ అన్‌డాకింగ్ సక్సెస్ కావడంతో ఇస్రో బృందానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, జితేంద్ర సింగ్ అభినందనలు తెలిపారు. కాగా, ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి స్పేడెక్స్ మిషన్‌లో మరిన్ని ప్రయోగాలు చేపడతామని చెప్పారు.


అమెరికాకు.. ఇప్పుడొద్దులే!

(మొదటి పేజీ తరువాయి)

యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్‌కు వివిధ దేశాల నుంచి వచ్చిన దరఖాస్తులు 4,79,953. గత ఏడాదితో పోలిస్తే ఇది 38.6% తక్కువ. హెచ్1బీ దరఖాస్తుల్లో భారత్ నుంచి వచ్చినవి గణనీయమైన సంఖ్యలో ఉంటాయి. మొత్తంగా, వాటి సంఖ్య తగ్గిందంటే భారత్ నుంచీ తగ్గుదల భారీగా ఉన్నట్లేనని నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ 2.0 ప్రారంభం కావటానికి ముందు.. మన దేశం నుంచి ఎక్కువ వీసా అభ్యర్థనలు వచ్చే నగరాలలో హైదరాబాద్ టాప్ 3లో ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. హెచ్1బీ వీసాల కోసం పోటీ లేనే లేదంటున్నాయి ఏదోరకంగా అమెరికాకు వెళ్లి నష్టపోయే బదులు కొన్నాళ్లపాటు వేచి ఉండటమే ఉత్తమమని పలువురు భావిస్తున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. గ్లోబల్ ట్రీ అనే కన్సల్టెన్సీ వ్యవస్థాపకుడు శ్రీకర్ ఆలపాటి మాట్లాడుతూ.. ఇతర దేశాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తుండటం కూడా మన విద్యార్థులను ఆలోచింపజేస్తోందన్నారు. డ్రాప్ బాక్స్ నిబంధనల్లో తీసుకొచ్చిన మార్పులు కూడా వీసాలు రెన్యువల్ చేసుకోవాలనుకునే వారికి ఇబ్బందికరంగా మారాయని క్వాలిటీ థాట్ గ్రూపు చైర్మన్ రమణ భూపతి తెలిపారు. కొత్త నిబంధనల ప్రకారం.. గత 12 నెలల్లో గడువు ముగిసిన వీసాలను మాత్రమే పునరుద్ధరించుకునేందుకు అవకాశమిస్తారు. ఈ వ్యవధి గతంలో 48 నెలలు ఉండేది. ఒక పాస్‌పోర్టుతో ఒక దరఖాస్తు మాత్రమే చేయాలనే నిబంధన కూడా వీసా దరఖాస్తుల్లో తగ్గుదలకు కారణమని ఐడీఐ కన్సల్టెన్సీ ప్రతినిధి రూపేశ్ తెలిపారు. గతంలో కంపెనీలు కూడా తమ ఉద్యోగులను.. 2-3 ఏళ్ల అనుభవం ఉంటే హెచ్1బీ వీసా ఇచ్చి పంపేవారని, ఇప్పుడు పదేళ్ల అనుభవం ఉన్న వారి విషయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఉద్యోగం కోసం అమెరికాకు వెళ్లాలంటే హెచ్1 బీ వీసా మాత్రమే కాదు, ఇంకా పలు అవకాశాలు ఉన్నాయి. అందులో మొదటిది ఎల్ 1 వీసా. బహుళజాతి కంపెనీలు తమ ఉద్యోగులను అమెరికాలోని తమ శాఖలకు బదిలీ చేసుకునే అవకాశం ఇది కల్పిస్తుంది. సైన్స్, ఆర్ట్స్, ఎడ్యుకేషన్, బిజినెస్ తదితర రంగాల నిపుణులకు ఓ1 వీసాలు మంజూరవుతాయి. అమెరికాలో చదివే విదేశీ విద్యార్థులకు ఎఫ్ 1 వీసాలు, బిజినెస్ విజిటర్స్‌కు బీ1, పని ఆధారిత శిక్షణ, ఇంటర్న్‌షిప్స్ టీచింగ్ కోసం జే1, వ్యాపారవేత్తలకు ఈ-2 వీసాను మంజూరు చేస్తారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : N.Rahul Kumar, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
1
ఎన్.టి.ఆర్
జిల్లా వార్తలు
శుక్రవారం 14 మార్చి 2025




కల్యాణ వైభవం

వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి కల్యాణోత్సవానికి సర్వంసిద్ధమైంది. ఈనెల 15 శనివారం జరిగే ఈ వేడుకలకు టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆరోజు సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటలకు కల్యాణం జరుగుతుంది. ఇందుకోసం ఆలయం ముందు ఆవరణలో భారీ సెట్టింగ్ వేశారు. ఈ ఉత్సవానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు, గుంటూరు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, సీఆర్డీఏ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

- తుళ్లూరు, ఆంధ్రజ్యోతి

- రేపు వెంకటపాలెం శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం
- భారీ ఏర్పాట్లు.. హాజరుకానున్న సీఎం, ఇతర ప్రముఖులు
- ప్రత్యేక ఆకర్షణగా భారీ ఆలయ సెట్టింగ్





● ఇంటర్ నుంచి ఇంటికి..

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఇంటికి పయనమయ్యారు. గురువారం పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో బస్సుల కోసం పడిగాపులు పడ్డారు.

తిరువూరు వైసీపీలో తిరుగుబాటు

మునిసిపాలిటీలో వైసీపీ కౌన్సిలర్ల అవిశ్వాస అస్త్రం

చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి కలెక్టర్‌కు నోటీసు

అసమ్మతి కౌన్సిలర్ల రహస్య సమావేశం

అధిష్ఠాన ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్ణయాలు



కలెక్టర్ లక్ష్మీశకు అవిశ్వాస నోటీసు ఇస్తున్న వైసీపీ కౌన్సిలర్లు

తిరువూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : తిరువూరు మునిసిపాలిటీలో వైసీపీ కౌన్సిలర్ల యుద్ధం తారస్థాయికి చేరింది. చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయిపై అవిశ్వాసం ప్రకటించిన అసమ్మతి కౌన్సిలర్లు గురువారం విజయవాడలో కలెక్టర్ లక్ష్మీశకు నోటీసు అందించారు. వైసీపీ అసమ్మతి కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, మోడు దుర్గారావు, పసుపులేటి శేఖర్‌బాబు తదితరులు ఈ నోటీసును కలెక్టర్‌కు అందించారు. తిరువూరు మునిసిపాలిటీలో మొత్తం 20 మంది కౌన్సిలర్లలో అవిశ్వాసం నోటీసు ఇచ్చేందుకు సుమారు 11 మంది సంతకాలు అవసరం. దీంతో వైసీపీ అసమ్మతి కౌన్సిలర్లు గురువారం ఉదయం తిరువూరులో భేటీ అయ్యారు. అవిశ్వాసంపై సంతకాలు సేకరించారు.

అధిష్ఠానాన్ని బేఖాతరు చేస్తూ..

తొలి నుంచి తమకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకోని అధిష్ఠానం.. ఇప్పుడు తమ ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తుండటాన్ని కొందరు వైసీపీ కౌన్సిలర్లు తప్పుబడుతున్నారు. మునిసిపాలిటీలో 20 వార్డులకు 17 స్థానాలు వైసీపీ గెలుపొందింది. 2021, మార్చిలో బోర్డు ఏర్పాటుకు తొలుత చైర్‌పర్సన్‌గా 15వ వార్డు నుంచి గెలుపొందిన మోదుగు ప్రసాద్ పేరును అధిష్ఠానం ప్రకటించింది. ఆ తర్వాత కొన్ని సామాజిక సమీకరణల నేపథ్యంలో చైర్‌పర్సన్‌గా కస్తూరిబాయిని పార్టీ ఎంపిక చేసింది. ఆమె ప్రమాణ స్వీకారం సందర్భంలో.. రెండేళ్ల తర్వాత రాజీనామా చేయాలని, ఆ తర్వాత ప్రసాద్‌ను చైర్‌పర్సన్‌గా ఎంపిక చేయాలని పార్టీ పెద్దలు సూచించారు. రెండున్నరేళ్లయినా ప్రస్తుత చైర్‌పర్సన్ గద్దె దిగలేదు. పైగా అధిష్ఠానం ఆదేశిస్తే రాజీనామా చేస్తామని చెప్పడంతో వైసీపీ కౌన్సిలర్లలో అంతర్గత పోరు నెలకొంది.

అవిశ్వాసం పెట్టి తీరుతాం

మునిసిపల్ చైర్‌పర్సన్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ అవిశ్వాస తీర్మానం పెట్టి తీరుతామని వైసీపీ అసమ్మతి కౌన్సిలర్లు.. కలెక్టర్‌కు నోటీసు అందించారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశానికి ముందురోజు పార్టీ ఇన్‌చార్జి స్వామిదాసు అసమ్మతి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరు కావాలని, జగన్ అపాయింట్‌మెంట్ తీసుకుని ఆయన సమక్షంలో అవిశ్వాసంపై నిర్ణయం తీసుకుందామనే ప్రతిపాదన తీసుకొచ్చారు. కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరైన కొందరు అసమ్మతి కౌన్సిలర్లు తమ సంతకాలతో కూడిన అవిశ్వాస నోటీసును కలెక్టర్‌కు అందజేశారు. దీంతో మునిసిపాలిటీలో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనని పట్టణ ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

ఎంతో కోల్పోయినాం



ఇనాం భూములు అధికంగా ఉన్న నందిగామ ప్రాంతం

సమస్య పరిష్కరించండి

జిల్లాలోని ఈనాం భూ బాధితుల మొర

- రెండు జిల్లాల్లో 3,511 ఎకరాల్లో ఈనాం భూములు
- నిషేధిత భూములతో యజమానుల అష్టకష్టాలు
- రిజిస్ట్రేషన్ లేక, రుణాలు రాక ఇబ్బందులు

నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటూ ప్రభుత్వానికి వినతులు

బాధితులకు న్యాయం చేయండి



12 ఏళ్లుగా అష్టకష్టాలు పడుతున్నాం. ఇప్పటికే ఒకటికి పదిసార్లు రిజిస్ట్రేషన్లు జరిగిన భూములు, స్థలాలు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. వైసీపీ హయాంలో జగన్ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేశారు. ఆర్డినెన్స్‌కు కావాలనే చట్టబద్ధత కల్పించలేదు. కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. సీఎం చంద్రబాబు పెద్ద మనసుతో నిషేధ జాబితాను తొలగించి, బాధితులకు న్యాయం చేయాలి.

- రాటకొండ రామకోటేశ్వరరావు, రాష్ట్ర ఈనాం భూముల బాధితుల సంఘం నాయకుడు

● నందిగామలోని సీఎం రోడ్డులో నివాసముంటున్న వీరమాచినేని కృష్ణమోహన్ తండ్రి 1974లో ఏడు సెంట్ల స్థలం కొన్నాడు. తండ్రి నుంచి కృష్ణమోహన్‌కు 3.75 సెంట్ల స్థలం వచ్చింది. ప్రస్తుతం పిల్లలిద్దరూ బీటెక్ చదువుతున్నారు. ఆయన పిల్లల చదువుకు ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్నాడు. రిజిస్ట్రేషన్ లేనందున ఆ భూమిని అమ్ముదామనుకుంటే ఎవరూ రావట్లేదు. రుణం తీసుకుందామన్నా బ్యాంకులు ఇవ్వట్లేదు.

● మహమ్మద్ బడేమియా సర్వే నెంబర్ 646/1సీ1లో మూడు దశాబ్దాల కిందట 2.50 ఎకరాలు కొన్నాడు. జాతీయ రహదారి విస్తరణలో అర ఎకరం పోయింది. మిగతా రెండెకరాల భూమికి దస్తావేజులు, పాసుపుస్తకం ఉన్నాయి. కూతురుకు కట్నంగా ఇచ్చిన ఆ భూమిని వారి పేరిట మార్చేందుకు వీలు పడకపోవటంతో కుటుంబపరంగా సమస్యలు తలెత్తాయి. దీంతో బడేమియా మానసికంగా కుమిలిపోతున్నాడు.

(ఆంధ్రజ్యోతి, కంచికచర్ల) : స్వాతంత్ర్యానికి పూర్వం రాజులు, జమిందార్లు దేవాలయాలకు సేవలందించే వారి జీవనోపాధి నిమిత్తం సాగు భూములను ఈనాం (విరాళం)గా ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చాక రాచరిక, జమిందారీ వ్యవస్థలు రద్దు కావటంతో 1956లో ప్రభుత్వం ఈనాం చట్టాన్ని తీసుకొచ్చింది. అర్హులైన వారికి అధికారులు రైత్వారీ పట్టాలిచ్చారు. కాలక్రమేణా కొంతమంది కుటుంబ అవసరాలకు అమ్ముకున్నారు. భూములు చేతులు మారాయి. గ్రామాలు, పట్టణాలుగా విస్తరించటంతో ఎక్కువ శాతం భూములు, స్థలాలుగా మారాయి. ఎక్కడికక్కడ విలువైన భవనాలు, అపార్టుమెంట్లు పుట్టుకొచ్చాయి. కొత్తకొత్త కాలనీలు వెలిశాయి. పట్టణాల్లో అంతర్భాగమయ్యాయి. అయితే, 2013లో ఈనాం భూములపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో సర్వీస్ ఈనాం భూముల రిజిస్ట్రేషన్‌ను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాల్సి వచ్చింది. 2013లో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం ఈనాం ల్యాండ్ ఎబాలిషన్ చట్టానికి చేసిన సవరణలో చిన్న తప్పిదం వల్ల అంతా తారుమారైంది. సవరణలో విత్ ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అని ఉండాల్సి ఉండగా, విత్ రెట్రాస్పెక్టివ్ అని ఇవ్వటంతో 1956 ఈనాం ఎబాలిష్ యాక్టు దగ్గర నుంచి జరిగిన లావాదేవీలన్నీ నిషేధిత జాబితాలోకి వెళ్లాయి. వాస్తవానికి 2013 వరకు సర్వీసుదారులుగా ఉన్నవారికి ఈనాం భూములు చెందాలని, 2013 తర్వాత కొత్తగా ఇవ్వరాదని చట్ట సవరణ చేయగా, అక్షరం తప్పిదం వల్ల అప్పటికే రాష్ట్రంలో ఈనాం భూములు కొన్న వేలమంది చిన్న, మధ్యతరగతి కుటుంబాల వారు బాధితులయ్యారు.

ఆర్డినెన్స్‌ను తొక్కిపెట్టిన వైసీపీ

ఈనాం భూముల క్రయవిక్రయాలు నిలిచిపోవటం, రిజిస్ట్రేషన్లు లేకపోవటం వల్ల పడుతున్న ఇబ్బందులను పలువురు బాధితులు 2019లో అప్పటి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఈనాం (ఎబాలిషన్ అండ్ కన్వర్షన్ ఇన్ టూ రైత్వారీ) అమెండ్‌మెంట్ ఆర్డినెన్స్-2019 పేరుతో ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీని ప్రకారం 2013కు ముందు ఇచ్చిన పట్టాలు చెల్లుబాటు అవుతాయి. అయితే, ఈనాం సర్వీసు భూముల అంశం కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన ఉమ్మడి జాబితాలో ఉన్నందున అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారు. దీనికి చట్టబద్ధత కల్పించాల్సి ఉండగా,

మిగతా 2లో..

లీడ్ వర్కర్ల దారుణాలు

శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో వసూళ్ల వ్యవహారాలు


ఉద్యోగాలు వదిలేసి వడ్డీ వ్యాపారాలు

మహిళా కార్మికులకు లైంగిక వేధింపులు

పారిశుధ్య కార్మికుల నుంచి భారీ వసూళ్లు

తోపుడుబళ్ల నుంచి ఇష్టానుసారంగా..

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లోని పారిశుధ్య విభాగంలో లీడ్ మేస్త్రీల దారుణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆ పదవులను అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా, శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్న వీరి తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళా కార్మికులపై వేధింపులు, వడ్డీల పేరిట దోపిడీ వ్యవహారాలు కార్పొరేషన్‌ను కుదిపేస్తున్నాయి.



(ఆంధ్రజ్యోతి, కార్పొరేషన్) : విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 64 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్‌లో 40 నుంచి 100 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వీరిని పర్యవేక్షించడానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉంటారు. వారికి దిగువన శానిటరీ మేస్త్రీలు పనిచేస్తారు. వీరి ఆధీనంలో వర్కర్లు పనిచేయాల్సి ఉంటుంది. అయితే, మేస్త్రీలను వేరే పనులకు కేటాయించి, వారి స్థానంలో తమకు కావాల్సిన వారిని లీడ్ వర్కర్లుగా నియమించుకున్నారు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు. కార్పొరేషన్‌లో ఎక్కడా లీడ్ వర్కర్ పోస్టు లేకపోయినా వారి సౌలభ్యం కోసం శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నియామకాలు జరపడం గమనార్హం.

మహిళా కార్మికులపై కన్ను

తమకు పైన ఉండే శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అండదండలు

మిగతా 2లో..

కాటిన్యం

నగరంలోని శ్మశానాల్లో కాటి కాపరుల 'పైసా'చికం

- శవాన్ని పూడ్చే గొయ్యి తవ్వడానికి రూ.10 వేలు
- సమాధి నిర్మించాలంటే రూ.లక్ష వరకు వసూలు
- డబ్బు ముట్టందే శవం కదలదంతే..
- ఈఎస్ఐ వద్ద శ్మశాన వాటికలో పరిస్థితి దారుణం
- తూర్పు ఎమ్మెల్యేకు వందల సంఖ్యలో ఫిర్యాదులు
- ఓ ప్రైవేట్ వ్యక్తిపై బాధితుల పోరాటం



ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద శ్మశాన వాటిక

మృతదేహాన్ని ఖననం చేయడానికి గొయ్యి తియ్యాలా రూ.10 వేలు.. తీసిన గొయ్యి వద్ద సమాధి కట్టాలా.. అయితే, రూ.లక్ష. శవాల మీద కూడా చిల్లర ఏరుకునే ఈ పరిస్థితి మరెక్కడో లేదు.. నగరంలోని శ్మశాన వాటికల్లో అడుగడుగునా కనిపిస్తోంది. తమవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో కర్మ భూముల్లో అడుగు పెడుతున్న అయినవారికి అక్కడి కాటి కాపర్లు చెబుతున్న రేట్లు కలవరపెడుతున్నాయి. దహన సంస్కారాలకు, గోతులు తీయడానికి, సమాధుల నిర్మాణానికి వీఎంసీ నిర్దిష్ట ధరలను నిర్ణయించినప్పటికీ అనధికారికంగా శ్మశానాల్లో రాజ్యమేలుతున్న కొందరు ఇలా అందినకాడికి దండుకుంటున్నారు. అడిగినంత చేతిలో పెడితేనే శవాన్ని కదుపుతున్నారు. ఈ దారుణమైన పరిస్థితి గుణదలలోని ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద ఉన్న శ్మశాన వాటికలో ఎక్కువగా జరుగుతుండగా, కొందరు ప్రైవేట్ వ్యక్తుల పెత్తనంపై స్థానిక ఎమ్మెల్యేకు వందల సంఖ్యలు ఫిర్యాదులు అందడం కాటి కష్టాలను తెలియజేస్తోంది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : నగరంలో మొత్తం 18 శ్మశానాలు ఉన్నాయి. ఇందులో క్రైస్తవులకు సంబంధించినవి 3. అలాగే, క్రైస్తవులు, హిందువులకు కలిపి 4 శ్మశాన వాటికలున్నాయి. ఇక హిందువులకు ఐదు శ్మశానాలు, ముస్లింలకు ఐదు కబర్‌స్థాన్‌లు ఉన్నాయి. ఎక్కువగా ఎవరైనా చనిపోయినప్పుడు ముస్లింలు, క్రిస్టియన్లు మాత్రమే సమాధులు నిర్మించుకుంటారు. ఈ సంస్కృతి హిందువుల్లో తక్కువగా ఉంటుంది. కాగా, క్రిస్టియన్ శ్మశాన వాటికలో పరిస్థితి దారుణంగా ఉంటుందని పలువురు కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా గుణదలలోని ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద ఉన్న శ్మశాన వాటికలో శవాలను తీసుకొచ్చిన వారి నుంచి దారుణంగా వసూళ్లు చేస్తున్నారని అక్కడున్న వ్యక్తులపై 600 మంది ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

గొయ్యి తీస్తే రూ.10వేలు.. సమాధి అయితే రూ.లక్ష

క్రిస్టియన్, ముస్లింలు గోతులు తీసి ఖననం చేస్తారు. కొంతమంది ఈ ఖననం చేసిన ప్రదేశాల్లో సమాధులు నిర్మించుకుంటారు. ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద ఉన్న శ్మశాన వాటికలో గొయ్యి తవ్వినందుకు రూ.10 వేలు, సమాధి నిర్మించడానికి రూ.లక్ష వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై పలువురు బాధితులు వీఎంసీకి ఫిర్యాదు చేశారు. ప్రయోజనం లేకపోవడంతో ప్రజాప్రతినిధులను ఆశ్రయించారు.

మిగతా 2లో..


బిట్ కాయిన్ పేరుతో ఘరానా మోసం

వృద్ధుడి నుంచి పలు దఫాలుగా రూ.కోటి వసూలు

2

శాస్త్ర, సాంకేతికతలో అగ్రస్థానం దిశగా..

యువభారతం



నాస్తిక కేంద్రంలోని గోరా 'టెక్నోహబ్' ప్రారంభోత్సవంలో డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి

2

నేటి నుంచి తిరుపతమ్మ చిన్న తిరునాళ్లు

4

కబ్జాకోరల్లో బీసెంట్ రోడ్డు

రాజకీయ పార్టీల పేరుతో ఆక్రమణలు



నూతిపాడు వద్ద ఎన్ఎస్పీ కాలువను పరిశీలిస్తున్న నీటి సంఘాల నేతలు

ఆరుతడి పంటలను రక్షించండి

» ఆళ్ల గోపాలకృష్ణ

విస్సన్నపేట/తిరువూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : సాగర్ మూడో జోన్‌కు 1500 క్యూసెక్కుల సాగునీటిని వెంటనే విడుదల చేసి 2.36 లక్షల ఆరుతడి పంటలను రక్షించాలని సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నూతిపాడు గ్రామం వద్ద ఎన్ఎస్పీ ఎడమ కాలువను డీసీ చైర్మన్లు, అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎడమ కాలువకు 32 టీఎంసీల వాటా రాష్ట్రానికి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 18 టీఎంసీలు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మానవతా దృక్పథంతో ఏప్రిల్ 15వరకు 2వేల క్యూసెక్కులను విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కవులూరి రాజ, నగ్గుర్తి సుభాష్ చంద్రబోస్, తాళ్లూరి కిరణ్, ఏఈలు కె.మహేష్, సునీత తదితరులు పాల్గొన్నారు.

గానుగపాడు ఎన్ఎస్పీ మేజర్‌కు నీరు విడుదల

మల్లేల వద్ద 101 కిలోమీటర్ రెగ్యులేటర్ వద్ద గానుగపాడు మేజర్ కాలువకు 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గురువారం ఆళ్లా వెంకట గోపాలకృష్ణారావు స్థానిక నీటి సంఘాల అధ్యక్షులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి ఈ ప్రాంత సాగునీటి ఇబ్బందిని తెలపడంతో 234 క్యూసెక్కుల నీరు దిగువకు వస్తోందని జలాలను ఆయకట్టు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పారిశ్రామికాభివృద్ధికి విద్యుత్ అంతరాయం రానీయకండి

» ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



హనుమాన్‌జంక్షన్‌రూరల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం అసెంబ్లీ సమావేశాల్లో కోరారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్‌కు నూతనంగా 220/33/11కెవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కేటాయించాలన్నారు. జగన్ కాలనీల్లో నిరుపయోగంగా ఉన్న విద్యుత్ లైన్ల అపహరణపై చర్యలు తీసుకోవాలన్నారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్‌లో ఇప్పటికే 53 కంపెనీలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని, రాబోయే కాలంలో 450 కంపెనీలు రానున్నాయని తెలిపారు. పారిశ్రామిక కారిడార్‌లో 33/11కెవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మాత్రమే ఉందని, దీనివల్ల తరచూ విద్యుత్ అంతరాయం కలిగి పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నాయని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అందుబాటులో ఉన్న ఎసైన్డ్ భూములను సేకరిస్తే రాబోయే కాలంలో 600 పైగా పరిశ్రమలు వస్తాయని తెలిపారు.

అసెంబ్లీ వేదికగా

వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణం చేపట్టాలి

» ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట : గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన కృష్ణానదిపై వైకుంఠపురం బ్యారేజీ/రిజర్వాయర్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అసెంబ్లీలో కోరారు. బ్యారేజి కమ్ రిజర్వాయర్ ప్రతిపాదనలను గత ప్రభుత్వం పక్కన పడేసిందని, బ్యారేజి నిర్మాణంతో నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం ప్రాంతాలలో భూగర్భ జలాలు పెరగటంతో పాటు తాగునీటి సమస్య నివారించవచ్చని, పోలవరం పూర్తయితే బ్యాక్ వాటర్ వల్ల నాగార్జున సాగర్ ఎడమకాల్వకు సాగునీటిని అందించే అవకాశం ఉంటుందని చెప్పారు.



ఉత్సవాలకు సిద్ధమవుతున్న తిరుపతమ్మ ఆలయం

నేటి నుంచి తిరుపతమ్మ చిన్న తిరునాళ్లు

పెనుగంచిప్రోలు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఐదు రోజుల పాటు జరగనున్న తిరుపతమ్మ చిన్న తిరునాళ్ల మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 6 గంటలకు అఖండ జ్యోతి స్థాపనతో తిరునాళ్ల మహోత్సవాలు లాంచనంగా ప్రారంభమవుతాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ కిషోర్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. మునేటిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు జల్లు స్నానాలు ఏర్పాటు చేశారు. తాగునీటి ఇబ్బంది లేకుండా ఆలయం చుట్టూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బస్టాండ్, ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈఈ ఎల్.రమా, తహసీల్దార్ శాంతిలక్ష్మి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. విజయవాడ రూరల్ డీసీపీ మహేశ్వరరాజు బందోబస్తు ఏర్పాట్లపై పోలీసులకు పలుసూచనలు చేశారు.



మొల్లమాంబ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

మొల్ల సాహిత్యం చిరస్మరణీయం

» కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగు భాషలోకి అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) సాహిత్య సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, మొల్ల జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మొల్ల జయంతి సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధ్వర్యంలో మొల్ల జయంతి వేడుకలకు కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొల్ల చిరుప్రాయంలోనే శ్రీరామ చరిత్రను వచన కావ్యంగా రచించారన్నారు. తెలుగు సాహిత్య రంగానికి మొల్లమాంబ చేసిన సేవలు, తేట తెలుగు పద్యకావ్యం మొల్ల రామాయణం, ఆమె వర్ణనా మాధుర్యం తదితరాలను స్మరించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీనరసింహం, ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి జి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతికతలో అగ్రస్థానం దిశగా..

యువభారతం



గోరా టెక్నోహబ్‌ను తిలకిస్తున్న విద్యార్థినులు

» ఉన్నత విద్యలో 4.38 కోట్ల మంది, లక్షా 62వేల రిజిస్టర్ స్టార్టప్‌లు

» డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి వెల్లడి

బెంజిసర్కిల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు, యువత శాస్త్ర, సాంకేతిక విషయాల్లో ఆసక్తి కనబరిస్తే భారత్ ప్రపంచంలోనే అగ్రగామి అవుతుందని డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీవో) మాజీ చైర్మన్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు జి.సతీష్‌రెడ్డి అన్నారు. స్థానిక నాస్తిక కేంద్రంలో ఏర్పాటుచేసిన గోరా 'టెక్నోహబ్'ను గురువారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ సమరంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల భారత్‌లో వినూత్న మార్పులు వచ్చాయని, దేశంలో నేడు ఉన్నతవిద్యను అభ్యసించేవారి సంఖ్య 4.38 కోట్లకు చేరిందన్నారు. ఈ సంఖ్య ప్రపంచలోని చాలా దేశాల్లో జనాభా సంఖ్య కంటే ఎక్కువగా ఉందని తెలిపారు. మన దేశం సంవత్సరానికి 14 లక్షల మంది ఇంజనీర్లను తయారుచేస్తుందని, రీసెర్చ్ పబ్లికేషన్స్, పీహెచ్‌డీ చేసేవారి సంఖ్యలో భారత్ ప్రపంచంలో మూడోదిగా ఉందన్నారు. నేడు ప్రభుత్వం వద్ద రిజిస్టర్ అయిన సార్టప్‌లు లక్షా 62వేలు ఉన్నాయని ఆయన చెప్పారు. వీటిలో 95 శాతం యువత చేసినవేనన్నారు. ప్రపంచమంతా భారత్ సార్టప్‌ల వైపు చూస్తున్నదన్నారు. త్వరలో ఇస్రో సొంతంగా స్పేస్‌స్టేషన్ పెట్టనున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు గోరా టెక్నోహబ్‌ను సందర్శించి శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. గోరా టెక్నోహబ్ చైర్మన్ డాక్టర్ సమరం మాట్లాడుతూ, టెక్నోహబ్‌లో యూమనైడ్ రోబోను గైడ్‌గా ఏర్పాటు చేయడమే కాకుండా రోబోటిక్ సైన్స్ అండ్ టెక్నాలజీతో కష్టతరమైనవి ఎంత సులభంగా చేయవచ్చో కళ్లకు కట్టినట్టు ఆవిష్కరణలను ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. అంతరిక్ష శాల, అందులో చంద్రయాన్-3 శాటిలైట్, చంద్రుడిపై రోవర్ ప్రయాణం, స్పేస్‌షిప్స్, అంతరిక్షం నుంచి సంకేతాలు ఇలాంటి ఎన్నో ఆసక్తికర అంశాలను ఏర్పాటుచేశామని ఆయన వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు, గోరా సైన్స్ సెంటర్ డైరెక్టర్ నియంత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి



గోరా టెక్నోహబ్ ప్రదర్శనను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ సమరం ఉన్నారు

ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

» రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ : కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తియిందని, ఇదేవిధంగా రబీ (2024-25) సీజన్ ధాన్యం కొనుగోలుకు పటిష్ఠ ప్రణాళికతో సన్నద్ధంగా వుండాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం పౌరసరఫరాల కమిషనర్ సౌరబ్‌గౌర్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ, ఎండీ మంజీర్ జిలానీ, రబీ ధాన్యం సేకరణ సన్నద్ధతపై వర్క్‌షాపుతో పాటు ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌స్పెక్షన్ మాడ్యూల్, బఫర్ గోదాముల వినియోగం, కాగిత రహిత డిజిటల్ లావాదేవీలు తదితరాలపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. రబీ ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చేపట్టాల్సిన చర్యలపై వీసీ, ఎండీ మంజీర్ జిలానీలు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రజాపంపిణీ వ్యవస్థలో ఈ-కేవైసీ తదితర అంశాలను సౌరబ్ గౌర్ వివరించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ఖరీఫ్‌కు సంబంధించి 149 రైతు సేవాకేంద్రాల ద్వారా 16,353 మంది రైతుల నుంచి సుమారు రూ.257 కోట్ల 1,10,738 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, ఇదేవిధంగా రబీకి కూడా సిద్ధంగా వుండాలన్నారు. జిల్లాలో ఈ-పంట నమోదు ఆధారంగా చూస్తే రబీలో 20,422 హెక్టార్లలో వరివేయడం జరిగిందని, 1,60413 మెట్రిక్ టన్నుల మేర ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశముందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణకు జిల్లాస్థాయిలో జేసీ చైర్మన్‌గా ఆర్డీవోలు, పౌరసరఫరాల డీఎం, డీఎస్‌వో, డీఏవో తదితర అధికారులు సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, పౌరసరఫరాల డీఎం ఎం.శ్రీనివాసు, డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, ఆర్టీవో ఆర్.ప్రవీణ్, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

పని భారం తగ్గించండి : కలెక్టర్‌కు వీఆర్వోల వినతి

కలెక్టరేట్ : సచివాలయాల రేషన్‌లైజేషన్ ప్రక్రియలో భాగంగా వీఆర్వోలకు జరుగుతున్న నష్టంపై ఆ సంఘం అధ్యక్షుడు రాటకొండ శ్రీనివాసరావు గురువారం కలెక్టర్ లక్ష్మీశ దృష్టికి తీసుకెళ్లారు. పనిఒత్తిడి భారాన్ని తగ్గించి, వేరే డిపార్ట్‌మెంట్ల వర్క్‌ని వీఆర్‌వోలకు ఇవ్వడం వలన గ్రామాల్లో రీ సర్వే, రెవెన్యూ పనులు ఆగిపోతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వీటన్నిటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

అన్నా క్యాంటీన్‌లో మెనూ తప్పనిసరి

» నిర్వహణలో ఇబ్బంది లేకుండా నిరంతర పర్యవేక్షణ

» వన్‌టౌన్‌లో కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మిక తనిఖీ

